నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
బుధవారం 21 జూన్ 2023

కేటీపీపీలో దొంగతనంపై పోలీసుల విచారణ

స్టోర్ రూమ్‌లో పనిచేస్తున్న వారిని విచారిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-గణపురం

కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో 80 లక్షల రూపాయల విలువచేసే పరికరాలు దొంగతనం జరగడంపై మంగళవారం పోలీసులు విచారణ చేపట్టారు. కాకతీయ థరల్ విద్యుత్ కేంద్రంలో నీ స్టోర్ రూమ్ లో పనిచేస్తున్న దాదాపు 20 మంది కార్మికులు, ఉద్యోగులను, పోలీస్ స్టేషన్ కు పిలిపించి విచారణ చేపట్టారు. ఇందులో సగానికి పైగా మహిళలు కూడా ఉన్నారు. 80 లక్షల రూపాయల విలువగల మెటీరియల్ పోవడంపై పోలీ సులు సీరియస్‌గా తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.

పల్లె ప్రకృతి దహనం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని అప్పయ్య పల్లె ప్రకృతి వనం మంగళవారం ప్రమాద వశాత్తు ఖాళీ బూడిదైంది. ఊరు చివర పంట పొలాలు ఆనుకొని పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు. అందులో జామ, పలు రకాల మొక్కలను పెట్టారు. అవి నాటుకొని అందంగా కనబడేవి. ఈ క్రమంలో రైతులు వారి పంట పొలాల్లో ఉన్న గడ్డికి నిప్పు పెట్టారు. దీంతో పొలాలు అంటుకొని కాలుకుంటూ పల్లె ప్రకతి వనానికి అంటుకుంది. చెట్లు భారీగా ఉండడం మూలంగా చెట్లు అంటుకొని మంటలు లేచాయి. దీంతో పచ్చని చెట్లు కాలి బూడిద అయ్యాయి.

అర్హులందరికి 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి



రాష్ట్రంలో ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు కేటాయించి, అర్హులైన పేదలందరికీ తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య అన్నారు. మంగళవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వీరయ్య పాల్గొని మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు అవుతునాన పేదవాడికి సొంత ఇల్లు లేకపోవడం పేద ప్రజల పట్ల పాలకుల చిత్తశుద్ధి ఏమిటో స్పష్టమవుతుందన్నారు. ఉండడానికి ఇల్లు లేక, చేసుకోవడానికి చేతినిండా పనులు దొరక్క అద్దె ఇళ్లలో ఉంటూ అనేక అవమానాలు భరిస్తున్నారన్నారు. ప్రతి పౌరుడికి తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు కల్పించాలనే భారత రాజ్యాంగ స్ఫూర్తిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం శోచనీయ మన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయాలేదన్నారు. ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సొంత ఇంటి స్థలం ఉన్నవాళ్ళకు ఇండ్లు కట్టుకోవడానికి రూ. 3లక్షలు ఆర్థిక సాయం చేస్తామని గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించారు. రూ.5లక్షలకు పెంచి అర్హులైన పేదలందరికీ వర్తింప చేయాలి. ఇంటి స్థలం లేని పేదలకు స్థలం కేటాయించి నిర్మాణం వ్యయం ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో 61 కేంద్రాల్లో, 48 వేల మంది పేదలు ఇండ్లు వేసుకొని నివాసముంటున్న వారినందరినీ అర్హులుగా గుర్తించాలని కోరారు. జీవో నెంబర్ 58 ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు క్రమబద్ధీకరణ చేసి వెంటనే అమలు చేయాలని కోరారు. 2020 కంటే ముందే ఇల్లు కట్టుకొని ఉండాలనే నిబంధనలతో పాటు లబ్ధిదారుల పేరు మీద ఏదైనా ఒక ఆధారం ఉండాలనే తిరకాసు పెట్టింది. ఫలితంగా ప్రస్తుతం ఇండ్లు నిర్మించుకున్న పేదలకు ఈ జీవో ప్రకారం పట్టాలు పొందే అవకాశం లేకుండా పోతుందన్నారు. రాజకీయ పలుకుబడి కలిగిన పెద్దలు, ఇతర కార్పొరేటు, రియల్ ఎస్టేట్ సంస్థలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం కోరుకుంటున్నారు. ప్రభుత్వ జీవోల్లో ఉన్న అస్పష్ట నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. గుడిసెలు వేసుకున్న పేదలను తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి, 9. అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో పక్కా ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారందరికీ ఇంటి పట్టాతోపాటు ఇంటి నెంబరు, కరెంటు మీటరు, వాటర్ కనెక్షన్లు, రోడ్లు, నిర్మాణంతో పాటు, గృహ లక్ష్మీ పథకం కింద ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇండ్ల సాధనకై 2023 జూన్ 18 నుండి 27వరకు నిర్వహిస్తున్న బస్సు యాత్రను ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కార్యదర్శి బి వెంకట్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెప్పట్ల స్కైలాబ్ బాబు, వత్తిదారుల సమస్యల కమిటీ రాష్ట్ర కన్వీనర్ పి ఆశయ ,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి జగదీష్ ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఆనంద్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, సిఐటియు జిల్లా కార్యదర్శి చెన్నూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక
బస్ జాతా దృశ్యమాలిక



భూపాలపల్లి బహిరంగ సభలో అభివాదం చేస్తున్న నేతలు



భూపాలపల్లి బహిరంగ సభకు హాజరైన మహిళలు



గోవిందరావుపేట మండలం పస్రాలో బైక్ ర్యాలీ



గోవిందరావుపేట మండలం పస్రాలో బహిరంగ సభకు హాజరైన మహిళలు



గోవిందరావుపేట మండలం పస్రాలో బహిరంగ సభలో మాట్లాడుతున్న వెంకట్



గోవిందరావుపేట మండలం పస్రాలో బహిరంగ సభలో మాట్లాడుతున్న వీరయ్య



విద్యా పండుగ ర్యాలీలో
అపశృతి

ట్రాక్టర్ కింద పడి విద్యార్థి మృతి

నవతెలంగాణ-కమలాపూర్

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో విద్యార్థి బలైన సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం మండలంలోని మర్రిపల్లిగూడెం గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరం 6వ తరగతిలో ప్రవేశం కోసం హైస్కూల్‌కు వెళ్లినట్లు ధనుష్ తల్లి దండ్రులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య పండుగా ర్యాలీ తీస్తుండగా కిరాణం దుకాణంలోకి వెళ్లి బిస్కెట్ ప్యాకెట్ తెచ్చుకుంటుండగా కుక్కలు వెంట పడడంతో తప్పించుకునే ప్రయత్నంలో ట్రాక్టర్ కింద పడ్డాడు. విద్యార్థికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు తెలిపారు. ధనుష్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఉండడంతో పలువురు కండతడి పెట్టారు. ఈ సంఘటన తెలుసుకుని ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. విద్యార్థి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

దళిత మహిళా సర్పంచుకు అవమానం

ప్రోటోకాల్ పాటించని వైనం

దళిత మహిళననే మొదటి నుంచి ఇదేవివక్ష : అనూష

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



కేసీఆర్ పాలనంటేనే మహిళా పక్షపాతిగా చెబుతూ అధికార పార్టీలోని చిన్నపాటి మహిళ నాయకురాలను ఏ ప్రోటోకాల్ లేకుండానే అధికారిక సమా వేశాల్లో ప్రాధాన్యత ఇచ్చే ఎమ్మెల్యే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, దళిత మహిళా సర్పంచనో, కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచనో తనను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తూ ప్రతీసారి తనను పిలిచినట్లు చేసి కొందరూ స్థానిక నాయకులు లెక్కలేకుండా చేస్తున్నారని ఓ దళిత మహిళా కాంగ్రెస్ పార్టీ చెందిన సర్పంచి ఆవేదన చెందింది. అధికారుల నిర్లక్ష్యమా.... ప్రజాప్రతినిధులకు పట్టింపు లేకపోవడమో గానీ సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్న మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలంలోని రంగరాయి గూడెం గ్రామంలో అంగన్‌వాడీ భవనం ప్రారంభోత్సవ సమావేశంలో స్థానిక సర్పంచ్ దళిత మహిళ మోదుంపల్లి అనూషకు అవమానం జరిగింది. సమావేశం మొదట నుంచి తనను స్టేజీపైకి పిలువకపోవడంతో వారి ప్రసంగం అయిపోయేంత వరకూ స్టేజీ పక్కనే నిలబడి ఉంది. కనీసం మహిళ అనే గౌరవం కూడా లేకుండా వ్యవహరించడంపై తీవ్ర అసంతప్తి వ్యక్తం చేస్తున్నట్లు అనూష వివరించింది. తాను కాంగ్రెస్ పార్టీ సర్పంచిననే స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కూడా పట్టనట్లుగా వ్యవహరించడం గమనార్హం. మహిళా అధికారులు కూడా తనను లెక్క చేయలేదంటూ గుర్తించక పోవడం బాధాకరం అన్నారు. దాతల సాయంతో తాము ముందుండి అంగన్ వాడీ నిర్మాణాన్ని ఏర్పాటు చేయ డంతో, అధికార పార్టీ స్థానిక నాయకులకు నచ్చకపోవడం వల్లనే ఇలాంటి అవ మానం జరిగిందని, గతంలో కూడా రైతు వేదిక నిర్మాణంలో ఇలాంటి చేదు అనుభవం ఎదురైందని వాపోయారు. 10 యేండ్ల స్వరాష్ట్ర పాలనలో మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ అసహనం వ్యక్తం చేసింది. దళిత మహిళ సర్పంచినైన తనపై వివక్ష తగదని అన్నారు.

60 ఏండ్ల కాంగ్రెస్ అభివృద్ధి చేయంగ వద్దన్నమా ?

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

విద్యారంగానికి పెద్దపీట : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్





దేశంలో వాళ్లే, రాష్ట్రంలో వాళ్లే 60 యేండ్లుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభివద్ధి చేయంగా వద్దన్నమా... అని రాష్ట్ర పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలం లోని రంగరాయిగూడెంలో సుప్రీం కోర్టు న్యాయవాది పాల్వాయి వెంకటరెడ్డి తండ్రి పాల్వాయి వాసుదేవ రెడ్డి జ్ఞాపకార్థం రూ.30లక్షలతో నిర్మించిన అంగన్ వాడీ భవనాన్ని ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మేమంటే పడనోల్లు మాట్లాడుతున్నారని గతంలో ప్రభుత్వ బడుల్లో చదవాలంటే వసతులు సరిగ్గా లేవని, అప్పులు చేసి ప్రయివేట్ బడుల్లో చదివిస్తున్నారని భావించి సీఎం కేసీఆర్ రూ. 10వేల కోట్లు వెచ్చించి, మన ఊరు - మన బడితో ప్రభుత్వ బడులను బాగు చేస్తున్నరని అన్నారు. మధ్య తరగతికి చెందిన వారైనా సుప్రీం కోర్టు న్యాయవాదిగా ఎదిగి తన తండ్రి గురువు కావడంతో చదువపై మక్కువతో పాల్వాయి వెంకట్ రెడ్డి వారి సతీమణి లక్ష్మి చిన్న గ్రామమైన ప్రజల రుణం తీర్చుకోవాలని స్వంతగా అంగన్‌వాడీ కేంద్రం నెలకొల్పడం అభినందనీయ మని అన్నారు. సేవా, భక్తి భావం ప్రతీ ఒక్కరికీ అవసరమని, దానం చేయడం ముఖ్యమని హితవు పలికారు. తెలంగాణ ఏర్పడి 9ఏండ్లు ఏంచేసిండు కేసీఆర్ అని కొందరూ మూరు?లు మాట్లాడుతు న్నారని అన్నారు. నాకున్న రాజకీయ అనుభవంలో చాలా రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు చూశానని, గతంలో నియోజక వర్గంలో తాగేందుకు నీళ్ళు లేక, పంటలకు సరైన కరెంట్ అందక, మోటార్లు కాలి, చెర్లల్లో కూడా నీళ్ళు లేకపోయేవని అన్నారు. ఇప్పుడైతే 24గంటల కరెంటు, చెర్లల్లో, బోరు బావు ల్లో విపరీతంగా నీళ్ళు ఉన్నవని.. ఇదీ కేసీఆర్ దయవల్ల కాదాని అన్నారు. రానున్న రోజుల్లో ప్రయివేట్ పాఠశాలలకు పోకుండా ఒక్కో విద్యార్థికి రూ. ఒక లక్షా20 వేలు ఖర్చు చేస్తున్నామని, రెసిడెన్సీ పాఠశాలలు, నియోజక వర్గంలో మహిళా డిగ్రీ కళాశాల, మంజూరీ అయిందన్నారు. స్థానికంగా ఏ సమస్యలైనా పరిష్కరిస్తామనని కాశీంనగర్‌కు త్వర లోనే బీటీ రోడ్డు వస్తుందని అన్నారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కేసీఆర్ విద్య రంగానికి పెద్ద పీట వేస్తూ, ప్రయివేటుకి ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. కలెక్టర్ శివలింగయ్య, మహబూబాద్ మున్సిపల్ ఛైర్మన్ రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ క్రిష్ణవేణి, తహశీల్దార్ పూల్ సింగ్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, సర్పంచ్ అనూష, ఎంపిటిసి శైలజ, నాయకులు తోట వెంకన్న, మాచర్ల గణేష్, అజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పల్లె గ్రామాల అభివద్ధి ప్రభుత్వ సంకల్పం

కొడకండ్ల : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ సంకల్పమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం తెలంగాణ వారోత్స వాల్లో భాగంగా మన ఊరు మనబడి కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని లక్ష్మక్క పెల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాల భవ నాన్ని ఆయన ప్రారంభించారు. పెదబాయి తండా గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించాడు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ సారధ్యంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత పటిష్ట పరిచాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించే బాధ్యత అందరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను తప్పుదోవ పరిచే ప్రయత్నం చేయొచ్చని, దానికి అనుగుణంగా ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, మార్కెట్ చైర్మన్ రాము మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మధుసూదన్ జెడ్పీటీసీ సత్యమ్మ, ఎంపీపీ జ్యోతి, సర్పంచులు శోభారాణి సంపత్‌రావు, సునీత రమేష్, ఎంపీటీసీ రామకోటి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి

రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని, రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ వ్యవసాయం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, బీమా లాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. జిల్లాలో అకాల వర్షం వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ.10వేలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. జూన్ 26తేదీ నుంచి రైతు ఖాతాలోకి రైతు బంధు జమ అవుతుందన్నారు. 1001 రకం ఔటన్ రాకపోవడంతో వడ్ల కొనుగోలు జాప్యం జరిగిందని తెలి పారు. రైతుల ఇబ్బందులు గమనించిన ప్రభుత్వం రైతులు వేయిఒక్కటి ధాన్యాన్ని సాగుచేయద్దు న్నారు. ఫెర్టిలైజర్ వారు 1001 రకం అమ్మొదన్నారు. 1001 వరి పంటకు ప్రత్యేమ్నాయా పంటలను వేయాలని సూచించారు. 1051,ఎంటీయూ 1061,1064,1224,1262,1271,1318,7029,24424,ఆర్ఎన్ఆర్, కేఎంటీ సోనా, బిపిటి లాంటి పంటలను వేసుకోవాలని కోరారు. ఇప్పటికే చాలా జిల్లాల్లో 1001రకం బ్యాన్ చేసినట్టు జారీ విడుదల చేశారని, వెయ్యి ఒక్కటి ధాన్యం సాగుచేయడం వల్ల మిల్లర్లు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సకాలంలో వరి కొనుగోలు జరగడం లేదని తెలిపారు. డ్రం సీడర్, వేదజల్లుడు పద్ధతి ద్వారా వరి సాగు చేయాలన్నారు. వర్షం పడ్డ తరవాత మాత్రమే పత్తి గింజలు నాటాలని, ఎండ తీవ్రతకు పత్తి గింజలు పాడయిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున, వర్షాలు ఇంకా పది రోజులు ఆలస్యంగా వస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది అన్నారు. రైతులు పత్తి గింజలను ఇప్పుడే పెట్టొద్దని సూచించారు. పంట విషయంలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. రైతు బంధు సమితి అధ్యక్షుడు హింగే మహేందర్, వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్,రైస్ మిల్లర్ల అసోషియేషన్ ప్రెసిడెంట్ రవి, ఫెర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.



గ్రంథాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి..

ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అధ్యక్షతన కోటి రూపాయల నిధులతో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణా పనులకు అదనపు కలెక్టర్ టిఎస్ దివాకరతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యకు ధనిక పేద అనే బేధం లేదన్నారు. కేజీ టు పిజి వరకు ఉచిత విద్యను అందిస్తున్నామని, బీసీ,మైనారిటీ,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేసి మెరుగైన విద్యను అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. ఇంకా అవసరం అయితే ఇంకో కోటి రూపాయల నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రంథాలయ భవన ఆవరణలో మంచి ఆక్సిజన్, నీడను ఇచ్చే చెట్లను పెంచాలని ఆదేశించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణం చేపట్టాలని లిఫ్ట్ ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర మాట్లాడుతూ... జిల్లాలో నిరుద్యోగ యువత విద్యార్థుల కోసం చేపట్టిన జిల్లా గ్రంథాలయ సంస్థ భవనాన్ని త్వరగావినియోగంలోకి తేవాలని ఆదేశించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ రఘుపతి రావు, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దోషులను శిక్షించే వరకు పోరాడుతాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

కిరాయి గుండాలచే దారుణ హత్యకు గురైన విశ్రాంత ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్య కుటుంబాన్ని ఓదార్చడం కోసం జనగామ నుండి బచ్చన్నపేట చౌరస్తా మీదుగా రామకృష్ణయ్య ఇంటి వరకు సీపీఐ(ఎం) శ్రేణులు బైక్ ర్యాలీ చేపట్టారు. మృతుడి భార్య పద్మను కుమారులు నల్ల అశోక్, శ్రావణ్, రాజు ,కూతురు నిర్మలను, ప్రియాంకను పోచన్నపేటలోని స్వగ్రామంలో పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఇంటికి వెళ్లి వారిని ఓదార్చారు. రామకృష్ణయ్య హత్య జరిగిన ఉదాంతాన్ని కుమారుడు అశోక్ వివరించగా అక్కడి వారందరూ కంటతడి పెట్టారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. రామకష్ణయ్య ఆశయాలు సాధించడం కోసం 174 సర్వేనెంబర్ భూమి పేదలకు దక్కేంత వరకు పార్టీ పోరాడుతుందని అన్నారు. రామకష్ణయ్య హత్యకు పాత్రధారులు అందరు వెలుగులోకి రావాలంటే సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈకేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టి హత్య రాజకీయాలకు పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకుడు గిరబోయిన అంజయ్యను,జడ్పీ వైస్ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మిని వారికి సహకరించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని బచ్చ న్నపేట పోలీసు ఎస్సై నవీన్ కుమార్‌ను, నర్మేట సిఐ నాగబాబును కఠినంగా శిక్షించాలని కోరారు. రామకష్ణయ్య కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అతని భార్యకు కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి,రాపర్తి రాజు ,సింగారపు రమేష్ ,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ప్రకాష్ ,జోగు ప్రకాష్ ,సుంచు విజేందర్, బోడ నరేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దూసరి నాగరాజ్ను, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సందీప్ జిల్లా అధ్యక్షులు తుటి దేవదానం, సీపీఐ(ఎం) నాయకులు కళ్యాణం లింగం, మహిళా సంఘం నాయకురాలు బూడిద అంజమ్మ,, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



ప్రమాద రహిత గీత వృత్తే ప్రధాన లక్ష్యం

తాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్

నవతెలంగాణ- హనుమకొండ

రాష్ట్రంలోని గౌడ కులస్తులు ప్రమాద రహిత గీతావత్తి కొనసాగించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తాడి కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన ఆయన గౌడ వత్తి ప్రమాద బాధిత కుటుంబాలను చూసి చలించి పోయారు 11 మంది గౌడ గీత వత్తి ప్రమాద కార్మికులకు గౌడ సంఘాల నాయకులతో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. ఇకపై వత్తి ప్రమాదాలు ఉండవని అతి త్వరలో దశలవారీగా సేఫ్టీ మోకులు గీత కార్మికులకు అందించే ప్రణాళిక రూపొందిస్తున్నామని అన్నారు. గ్రామీణ గౌడ గీతా వత్తి జీవనాధారంపై నిపునలతో అనేక రకాల అంశాలపై చర్చిస్తున్నామని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తాటి చెట్టు పై నుండి పడి మరణించిన గీత కుటుంబాలకు దహన సంస్కారాల నిమిత్తం అలాగే గాయ పడిన వారికి హాస్పటల్ ఖర్చుల నిమిత్తం హన్మకొండ హరిత హెూటల్ లో స్వయంగా తక్షణ ఆర్థిక సహాయం చెక్కులు కుటుంబ సభ్యులకు బాధితులకు అందజేశారు. గీత కార్మికుల కుటుంబాల పరిస్థితులను స్వయంగా తెలుసు కున్నారు. అనంతరం గౌడ సంఘాల ఆధ్వర్యంలో తాటి కార్పొరేషన్ చైర్మన్ తొలిసారిగా వరంగల్ ఉమ్మడి జిల్లాకు వచ్చిన సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో పల్లె రవికుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, గౌడ సంఘాల నాయకులు మోటపోతుల రమణ గౌడ్, జక్కే వీరస్వామి గౌడ్, తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, గోడిశాల.సూరజ్ గౌడ్, పంజాల మధు గౌడ్, శ్రీపతి ప్రశాంత్ గౌడ్, ఏరుకొండ రమేష్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, పంజాల జ్ఞానేష్ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం, ప్రత్యేక పూజకార్యక్రమాలు



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కమిషనర్ దేవాదాయ ధర్మాదాయశాఖ ఆదేశాల మేర కు మంగళవారం విద్యాదినోత్సవం సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీ మహా సరస్వతీ ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం, ప్రత్యేక పూజకార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు నోటు బుక్స్ పెన్నులు, పలకలు వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం సర్పంచ్ వెన్నపు రెడ్డి వసంత, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లీ మమత, ఆలయ ధర్మకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు భక్తులు అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జాకు గురైన చెరువును కాపాడాలి

తహసీల్దార్‌కు రైతుల వినతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

కబ్జాకు శిఖం భూములను రక్షించాలని మండలంలోని పెద్దతూండ్ల రైతులు తహసీల్దార్ శ్రీనివాస్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పెద్దతూండ్ల ఊర చెరువు, శిఖం భూములను రక్షించాలని కోరారు. చెరువు మొత్తం 210 ఎకరాలు రగ్బా ఉంటే ఇప్పటికే సుమారు 50 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు వాపోయారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇప్పటికైనా పట్టించుకోకుంటే భవిష్యత్తులో చెరువులు కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి కబ్జాకు గురైన చెరువులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రాధాకష్ణ, బి. కుమార్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా 'అంగన్‌వాడీ బడిబాట'

నవతెలంగాణ-చిట్యాల

పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగాలంటే అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సిడిపిఓ అవంతి అన్నారు. మంగళవారం మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి బడి బాట ప్రోగ్రాం నిర్వహించారు. సిడిపిఓ అవంతి హాజరై మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలనుండి ఆరు సంవత్సరాల పిల్లల వరకు అంగ న్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో ఎల్కేజీ యూకేజీ బుక్స్, ఆట వస్తువులు, సమతల ఆహారం అందించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా ముగ్గురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి అనంతరం అంగన్వాడీ బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఉపసర్పంచ్ సూపర్వైజర్స్ సరోజ జయప్రద టీచర్స్ రజిత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండలంలోని దామరకుంట గ్రామపంచాయతీలో మన ఊరు మనబడి మన అంగన్వాడి బడిబాట కార్యక్రమం మంగళవారం అంగన్వాడి 1, 2 సెంటర్‌లో అక్షరాభ్యాసం, బడిబాట ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ వీణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్ లో నమోదు చేయించాలని తెలిపారు. విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అంగన్వాడీలలో మాత్రమే అందుతుందని తెలిపారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. దామరకుంట ఎంపిటిసి బాసాని రవి, ఉపసర్పంచ్ చంద్రశేఖర్, సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ వీణ, అంగన్వాడి టీచర్లు వెంకటలక్ష్మి, ఈశ్వరి, సుజాత, వసుమతి ,జయలక్ష్మి త్రివేణి, రాజ్యలక్ష్మి, కౌసల్య, స్వప్న, రజిత, ఆయాలు సునీత, మంజుల, తల్లులు పిల్లలు ఉన్నారు



మహాదేవపూర్ : మండలంలోనిఅంబటిపల్లి సూరారం బొమ్మపూర్ ఎలికేశ్వరం, ఎనకపల్లి, కష్టారావు పేట, బెగులూరు అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులకు ప్రీస్కూల్ పై అవగాహన కల్పించారు. స్కూల్ టైం టేబుల్,వర్క్ బుక్,కిట్ మెటీరియల్ వినియోగం పై వివరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు, ఉపసర్పంచులు విలాస్‌రావు, నాగుల లక్ష్మారెడ్డి, పద్మా రవీందర్ రెడ్డి, మల్లక్క కిష్టయ్య, ఆకుల సమ్మక్క, అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ టీచర్ జయ విజయలక్ష్మి శ్రీకాళ పద్మశోభ, శాంత సంతోషి శ్రీలత ,సునీత, రవళి సమ్మక్క, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

అన్నారం గ్రామంలో

మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో మంగళవారం 3 అంగన్వాడి కేంద్రాల ద్వారా బడిబాట కార్యక్రమం భాగంగా బడిబాట ర్యాలీ నిర్వహించారు. సర్పంచి వేమునూరు రమాదేవి చంద్రశేఖర్, ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, అంగన్వాడి టీచర్లు స్వరూప, సుశీల, శ్రీలత, ఆయాలు కిషోర బాలికలు. విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం, అన్నప్రసన

మల్హర్‌రావు : మహాదేవ్‌పూర్ సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో సర్పంచ్ సుంకరి సత్యనారాయణ అధ్యక్షతన మండల కేంద్రమైన తాడిచెర్లలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు హాజరైయారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం,అన్నప్రసాన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్లు, ఆయాలు, చిన్నారులతో వాడవాడకు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, సూపర్‌వైజర్ మాట్లాడారు. మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పిస్తే ఎల్ కేజీ,యూకేజీ పిల్లలకు నేర్పించే చదువుతోపాటు శారీరక అభివద్ధికి ప్రతిరోజు పాలు, గుడ్లు,ఆకు కూరలతో భోజనం పెట్టి పిల్లల బరువులు చూసి వారి పోషణ స్థాయిని తల్లులకు తెలియజేస్తారని చెప్పారు. అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్ట్ రాఘవులు సేవలు మరువలేనివి : సర్పంచ్, వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-గణపురం

నాలుగు దశాబ్దాలుగా పత్రికల్లో జర్నలిస్టుగా, కవిగా, రాజకీయ నాయకుడిగా వివిధ రంగాలలో సేవలందించిన సీనియర్ జర్నలిస్ట్ ముక్కెర రాఘవులు గౌడ్ సేవలు చిరస్మరణీయమని సర్పంచ్ గండ్ర ఆగంరావు ,వైస్ ఎంపీపీ అశోక్ అన్నారు. మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన విద్య దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామ కార్యదర్శి ముక్కెర హేమంత్ గతంలో జరిగిన ఒక కార్యక్రమంలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి తన తండ్రి ముక్కెర రాఘవులు పేరు మీద 3116 నగదు పురస్కారాన్ని అంది స్తానని ప్రకటించడం జరిగిందని, దాని ప్రకారం నేడు పైల సాత్విక్‌ను సన్మానించడం అభినందనీయమన్నారు. ఐదవ తరగతిలో గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను సన్మానించారని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, ఉపాధ్యాయులు రవి రాంప్రసాద్ భవాని, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన ఈర్ల దశరథం (35) పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దశరథం సుతారి పని చేసి కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలో కుటుంబ కలహాలు. అప్పుల బాధతో బాధపడేవాడు. మంగళవారం ఉదయం మనస్థాపానికి గురై పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు ఆయనను ములుగు సామాజిక ఆసుపత్రికి తరలించారు. దీంతో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు.

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-టేకుమట్ల

రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండలంలోని రాఘవపూర్ గ్రామంలో అంతర్గత సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన, మండలంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన తాత్కాలిక గ్రంథాలయాన్ని ప్రారంభించి, నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో రూ. 2కోట్ల30 లక్షలతో నిర్మించే అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యాశాఖ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యా దినోత్సవ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ దివాకర, జిల్లా చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమంలో 12 రకాల మౌలిక వసతులను ప్రభుత్వ పాఠశాలలో కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ అందిస్తుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... దేశంలో విద్యా, వైద్య వ్యవసాయ, సాగునీటి రంగాలలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని అన్నారు. నూతనంగా ఏర్పడిన జయ శంకర్ భూపాలపల్లి జిల్లాకు మెడికల్ కాలేజీ రావడంతో జిల్లా చుట్టుపక్కల మండల విద్యార్థులు మెడిసిన్ చదవడానికి ఎంతో సులభతరం అయిందన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రజా సంక్షేమాన్ని అభివద్ధి చేయడమే కేసీఆర్ లక్ష్యం అన్నారు. ఎవరు అడగకముందే వికలాంగులకు అందించే పెన్షన్ 3వేల నుండి రూ.4 వేలకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడం లేదని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, డీఈఓ రామ్ కుమార్, తాసిల్దార్ రామారావు, ఎంపీడీవో అనిత, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఎంఈఓ రఘుపతి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.











ఉన్నత శిఖరాలు అధిరోహించొచ్చు

వాజేడు: చదువు, ఆటలలో రాణించడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు అని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో వాజేడు నాగారం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా దినోత్సవ కార్యక్రమానికి హాజరై మన ఊరు మన బడిలో నూతనంగా నిర్మించిన అదనపు గదులు, ప్రహరీ గోడ పనుల శిలా పలకం ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, రాగిమాల్ట ప్యాకెట్ లను పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యా స్థాయి లో ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో మెరుగైన విద్యను అందించేందుకు, మౌలిక వసతులు కల్పిస్తూ, విద్యా ప్రమాణాలు పెంచేందుకు కషి చేస్తుందని, అందుకు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని తల్లిదండ్రులు కోరారు. ఎంపీడీఓ విజయ, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ తల్లడి ఆది నారాయణ, ఉపసర్పంచ్ సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థిని దశ కీలకం : ఎస్సై పవన్‌కుమార్

ములుగు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవ వేడుకలు జెడ్పిహెచ్ఎస్ బండారుపల్లి పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ మూర్తి అధ్యక్షత వహించగా ఎస్ఐ పవన్ కుమార్ హాజరయ్యారు. బండారు పల్లి పాఠశాల మన ఊరు మన బడికి ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థి దశ చాలా కీలకమని విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. డిజిటల్ తరగతులు, వంటగది, డైనింగ్ హాల్, సైన్స్ ల్యాబ్, హ్యాండ్ వాషింగ్ ప్లాట్ఫామ్, లైబ్రరి ప్రారంభించారు. సర్పంచ్ అక్కల రఘోత్తమ్, మహేందర్, దొంగరి శ్రీనివాస్, కిరన్, పాఠశాల ఉపాధ్యాయులు పరమేశ్వర్, రవీందర్, నిర్మల, సునీత, రవి, శ్రీలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య కిషోర్, ప్రశాంత్, అంగన్వాడి టీచర్లు కవిత, రాజ్యలక్ష్మి, వినోద పాల్గొన్నారు.

నర్సాపూర్ ఉన్నత పాఠశాలలో

వెంకటాపూర్ మండలం నర్సాపూర్‌లోని ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా పాఠశాల విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించి అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఠాకూర్ మంజుల చే జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. జెడ్పీటీసీ గై రుద్రమ దేవి హాజరై డిజిటల్ తరగతుల బోధన కోసం ఏర్పాటు చేసిన ఐఎఫ్పి(ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్) ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు, యూనిఫామ్‌లు అందించారు. బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పిఏసిఎస్ మాజీ చైర్మన్ గై అశోక్ ఉపాధ్యాయులు ఏళ్ల మధుసూదన్, విమల,కవిత,శ్రీనివాస చార్యులు, సులోచన ,యాకయ్య, జగదీశ్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

బరిగలపల్లిలో విద్యార్థుల ర్యాలీ

ప్రాథమిక పాఠశాల బరిగలపల్లి లో తెలంగాణ దశాబ్ది వేడుకల లో భాగంగా విద్యా దినోత్సవం కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా దినోత్సవం ర్యాలీలో ఎస్ఎంసి చైర్మన్ కాయిత రమేష్, సర్పంచ్ గరిగ లత నర్సింగరావు, తల్లిదండ్రులు, యూత్ సభ్యుల్ను, విద్యార్థులు పాల్గొని గ్రామ వీధుల్లో ర్యాలీ చేప ట్టి పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా సర్పంచ్ మాట్లాడారు. ఆర్మీ రిటైర్డ్ సోల్జర్ వీరబోయిన రాజేందర్ కూడా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్య నైపుణ్యం తో కూడిన విద్య అని, ప్రభుత్వ పాఠశాలల్లో నే సంస్కారవంతమైన విద్య అందుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సర్పంచ్ చేతుల మీదుగా గ్రంథాలయ పుస్తకాలను ఆవిష్కరించి ప్రారంభించారు. సెలవులలో ఇచ్చిన హోం వర్క్ పై నిర్వహించిన పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మొదటి,రెండవ స్థానం పొందిన విద్యార్థుల కు బహుమతులు, చివరగా సర్పంచ్, తల్లిదండ్రులు, యువత చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు అందించారు. అంగన్వాడీ టీచర్ ప్రమీల, శిరీష, తల్లిదండ్రులు, హరికిషన్ రాజయ్య,కొమురమ్మ, భద్రయ్య విజయలక్ష్మి,,సుధ, జయ, గ్రామ పంచాయతీ సిబ్బంది రాజెందర్, శ్రీధర్, యూత్ సభ్యులు సురెందర్, శ్రీకాంత్, అఖిల్, పవన్, రాజు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి వైపు ప్రభుత్వ విద్య : ఎంపీపీ

తాడ్వాయి : ప్రభుత్వ విద్య ప్రగతి వైపు పరిగెడుతుందని ఎంపీపీ గొంది వాణిశ్రీ అన్నారు. మంగళవారం మండలంలోని ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 20వ రోజున విద్యోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు బుక్స్, నోట్స్, పెన్నులు, పెన్సిళ్లు, దుస్తులు అందజేశారు. మన ఊరు మనబడిని స్థానిక తహసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి అప్పయ్య, విద్యాశాఖ అధికారి సాంబయ్య, మండల అభివృద్ధి అధికారి సత్యాంజనేయ ప్రసాద్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వాణిశ్రీ మాట్లాడుతూ 2022- 23 విద్య సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితా లు సాధించిన విద్యార్థులను సన్మానించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినికి మండల ప్రత్యేక అధికారి అల్లెం అప్పయ్య సన్మానించి రూ.1000 బహుకరించారు. మండల విద్యాశాఖ అధికారి సాంబయ్య, హెచ్ఎంలు బాబురావు, సుతారి పాపారావు, ఉపాధ్యాయులు గ్రామస్తులు, ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో మెరుగైన విద్య : సర్పంచ్

చిట్యాల : ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే మంచి విద్యాబోధన బోధిస్తారని సర్కారు బడులను ఆదరించాలని నవాబుపేట సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నవాబ్ పేట(H/W) ప్రాథమిక పాఠశాలలో విద్యా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. నవాబ్ పేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ కుసునపు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులందరూ బడిబాట విద్యా దినోత్సవం ఫ్లెక్సీ ఫ్లకార్డతో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ సాయి సుధా రత్నాకర్‌రెడ్డి పాల్గని ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్పొరేట్ స్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతుల సదుపాయాలతో పాటు విద్యార్థుల అభ్యసన స్థాయిలను పెంచే విధంగా బోధన అభ్యసన పద్ధతులు రూపొందించి, క్షేత్రస్థాయిలో అమలయ్యే విధంగా తెలంగాణ విద్యాశాఖ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లను ఎస్ఎంసి చైర్మన్ నేరెళ్ల రవితో కలిసి సర్పంచ్ అందజేశారు.ఉపాధ్యాయులు దొడ్డ ఆదర్శ్, వైస్ చైర్మన్ అందాస్ రాజు రమాలతోపాటు అంగన్వాడీ టీచర్ నేరెళ్ల రాజేశ్వరి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యా దినోత్సవ వేడుకలు

గణపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలు వివిధ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్. నడిపెల్లి మధుసూదన్ రావు, పొట్ల నగేష్, ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి, కాలియా రజిత బాబు, ఎంపీటీసీలు శివ శంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, చెన్నూరి రమాదేవి మధుకర్. సుధర్మ మలహలరావు హాజరై పదవ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే 2022-23 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోస్ బహుకరించారు. ప్రిన్సిపాల్, సుమన్. రాచకొండ భాస్కర్. జమ్మూ నాయక్. శ్రీదేవి పాల్గొన్నారు

చిట్యాల : తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్య బలోపేతం చేస్తున్నదని జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు మండలం లోని నైన్ పాక గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాల్లో మంగళవారం విద్యా దినోత్సవంలో భాగంగా విద్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పిటిసి గొర్రె సాగర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకుగానూ మన ఊరు-మన బడి పథకంలో భాగంగా ఆధునీకరించిన పాఠశాలలను ప్రారంభించుకుంటున్నామన్నారు. దీంతో గ్రంథాలయాలు, ఆధునికరించిన డిజిటల్ క్లాసులు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందుబాటులో తీసుకురావడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులు అందజేశారు. సర్పంచ్ తోట్ల లక్ష్మి ఎంపీటీసీ కట్టెకొళ్ళ రమేష్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, శ్యాంసుందర్ ఎస్ఎంసి చైర్మన్ దేవేందర్‌రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్కారు బడులే నెంబర్ వన్ : ప్రజాప్రతినిధులు

మహాదేవపూర్ : మండల కేంద్రంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా దినోత్సవం వైభవంగా జరిగింది. మంగళవారం విద్యార్థులతో విద్యా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. మన ఊరు మన బడి నినాదాలతో విద్యార్థుల ప్లా కార్డు ప్రదర్శనలు ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆయా పాఠశాలల ఆవరణలో జాతీయ పతాకం ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్‌లను పాఠశాల యాజమాన్య కమిటీలతో కలిసి ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. విద్యార్థులతో ఐ కోడింగ్ ప్రదర్శనలు ఇప్పించి,ప్రభుత్వ పెద్దలతో ప్రశంసలు పొందిన పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మడక మధును సన్మానించారు. దశాబ్ది ఉత్సవాలు-విద్యా దినోత్సవం జ్ఞాపికను అందజేశారు. రాష్ట్ర స్థాయిలో విద్యా ప్రగతి ప్రమాణాలతో,ఫలితాల సాధనలలో ప్రభుత్వ పాఠశాలలు నెంబర్ వన్ స్థానంలో ఉన్నాయని ప్రజా ప్రతినిధులు అన్నారు . సాధారణ విద్యార్థులతో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రయివేట్ పాఠశాలలు,కార్పోరేట్ విద్య కు ధీటుగా తెలంగాణ సర్కారు ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి చేపట్టిన మన ఊరు మన బడి పథకం సత్ఫలితాలు ఇచ్చిందని అన్నారు. ఎంపీపీ బి రాణిబాయి, జెడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచ్ శ్రీపతి బాపు, మార్కెట్ కమిటీ చైర్మన్ మమత మనోహర్, ప్రధానోపాధ్యాయులు బొల్లం సతీష్, అశోక్, తిరుపతిరెడ్డి (ప్రైమరీ స్కూల్), తిరుపతిరెడ్డి(హరిజన వాడ), విద్యా కమిటీ చైర్మెన్లు నలభూగ ధర్మయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

మహదేవ్ పూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. చరిత్ర అధ్యాపకులు డాక్టర్ డి. శ్రీనివాస్ ఆహ్వాన పలుకులు తెలుపగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ అధ్యక్షత వహించగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రహత్ ఖానం పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలవాలని, విద్యార్థినిలు క్షణికావేశానికి లోను కారాదని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని, సవాళ్లు ఎదుర్కొని జీవితంలో విలువలతో కూడిన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అధ్యాపక బృందం వి.రమేష్, జి. రమేష్,సిహెచ్.రాజేందర్, టి.రజిత, వి పరుశురాములు, కే మున్నయ్య, ఎం. మహేష్ అస్రా సుల్తానా తదితరులు ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

మోడల్ స్కూల్లో విద్య దినోత్సవం

మహాముత్తారం : తెలంగాణ దశాబ్దా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యదినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది . కార్యక్రమంలో భాగంగా ఈ విద్యాసంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎస్ ఎం సి చైర్మన్ రమేష్ షీల్డ్ అందజేసి సన్మాన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. స్కూల్ కాలేజ్‌లో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు శ్రీధర్, వినీల, రాము, పావని, విజయ, రాజేంద్రప్రసాద్, బలరాం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : విద్యా దినోత్సవ సందర్భంగా మహదేవపూర్ మండలంలోని మహదేవపూర్ (బాలుర, బాలికల), బొమ్మాపూర్ గ్రామాలలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లలో మంగళవారం పుస్తకాలు, ఏకరూప దుస్తులు జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్ పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ బండం పుష్పలత లక్ష్మారెడ్డి, సర్పంచ్ శ్రీపతి బాపు, బొమ్మాపూర్ సర్పంచ్ పద్మ రవీందర్ రెడ్డి, హెచ్ఎంలు అశోక్ శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు తాడిచర్ల, మల్లారం, వల్లెంకుంట, రుద్రారం,పెద్దతూండ్ల గ్రామాల్లోని జెడ్పీహెచ్ఎస్ ప్రైమరీ పాఠశాలల్లో విద్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సాధించిన ప్రగతిని గురించి వివరించారు. అనంతరం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజ్, అధ్యాపకులు ప్రవీణ్,రవిందర్, నరేందర్, కర్ణాకర్ తోపాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనార్టీ విద్యాసంస్థలు విజయవంతంగా ముందుకు

ములుగు : దేవగిరిపట్నం మైనారిటీ పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ పి శైలజ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మైనారిటీ విద్యాసంస్థలు విజయవంతంగా ముందుకు వెళు తున్నాయని అన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థినుల తల్లిదండ్రులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

గుడుంబా నల్లబెల్లం పట్టివేత

ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-వాజేడు

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్ర సరిహద్దు వాజేడు మండలం లోకి అక్రమంగా గుడుంబా, నల్ల బెల్లం తరలిస్తున్న వారిని పేరూరు పోలీసులు పట్టుకున్నారు. పేరూరు ఎస్సై రుద్ర హరీష్ తెలిపిన వివరాల ప్రకారం ఏటూరునాగారం మండలం శివాపురం గ్రామనికి చెందిన కోరం శంకర్, వాజేడు మండలని చెందిన ఇండ్ల సమ్మక్క, బండారి శ్రీనివాస్ అను ముగ్గురు అక్రమంగా 50 లీటర్ల గుడుంబా 2 క్వింటాళ్ల నల్లబెల్లం తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రమాద బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ఆర్ని దశరథం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే. దశరతంకు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున ఆయన కుటుంబానికి రాజీవ్ గాంధీ ప్రమాద బీమా కింద రూ.2 లక్షలు మంజూరైయ్యాయి.చెక్కును మృతుని కుటుంబానికి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర సీనియర్ నాయకుడు దుద్దిళ్ల శ్రీను బాబు మంగళవారం ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు తో కలిసి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మయూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, సర్పంచ్ రమేష్, నాయకులు చెంద్రయ్య మదు, ఐలయ్య, రాజు, రాజా సమ్మయ్య, ఉదయ్ పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉపాధ్యాయుడు భాస్కర్‌కు ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని నైన్పాక గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు గోపగాని భాస్కర్‌కు ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా సన్మానించి ఉత్తమ పురస్కార అవార్డు అందజేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం అందజేశారు. తన సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం అందించినందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు గోపగాని భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమం లో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



సెక్షన్ అధికారికి ఉత్తమ అవార్డు ప్రదానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కొయ్యూరు రేంజ్ పరిధి తాడిచెర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి పరిశుభ్రత, పచ్చదనం, హరితహర మొక్కల పెంపకానికి అవార్డును మంగళవారం రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా, డిఎఫ్ఓ లావణ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణా రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకు అవార్డు రావడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. హరితహారం, అవెన్యూ ప్లాంటేషన్, నర్సరీల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతూ మొక్కల పెంపకానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

పది పరీక్షల్లో టాపర్‌కు ప్రోత్సాహం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని కాళేశ్వరం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి పరీక్షలలో స్కూల్ టాపర్‌గా నిలిచిన కటుకు అమూల్య విద్యార్థికి సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత - మోహన్ రెడ్డి ప్రోత్సహకంగా రూ.5116 మంగళారం అందజేసారు. ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి పిడిసిల్ల జీపీ ఎంపీక

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని పిడిసిల్ల గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైనట్లు సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. జిల్లా నుండి పిడిసిల్ల గ్రామ పంచాయతీ ఒక్కటే రాష్ట్రస్థాయికి ఎంపికైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో అటవీశాఖ వారు నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ కార్యక్రమం లో అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, హోం మంత్రి మహమ్మద్ అలీ, అటవీ అభివద్ధి సంస్థ చైర్మన్ ప్రతాపరెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్‌కు ఉత్తమ సేవా పత్రంతోపాటు అవార్డు ప్రదానం చేసి సన్మానించారని తెలిపారు.



ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే చర్యలు తప్పవని తహశీల్దార్ కోమి అజ్మీరా అన్నారు. మండలంలోని తూర్పుతండాలోని ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జా చేసినట్లు ఆరోపణలు తనదృష్టికి రావడంతో వెంటనే స్పందించి భూమిని పరిశీలించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యతీసుకుంటామన్నారు. కాగా అక్కడి స్థానికులు కొంత మంది కొంతకాలంగా ప్రభుత్వ భూమి తమ ఆధీనంలో ఉన్నదని తెలిసినప్పటికీ ప్రభుత్వ భూమి బీడు భూములుగా వున్నాయని తమ పరి శీలనలో తేలగా తహసీల్దార్ తక్షణమే స్పందించి ఎవరు కూడా భూమి వద్దకు వెళ్లవద్దని ఒకవేళ ఆదేశాలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హరిత పురస్కారం స్వీకరణ పట్ల మేయర్ హర్షం

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గా సోమవారం హరితోత్సవం కార్యక్రమం లో భాగం గా నగరానికి హరిత పురస్కారం దక్కడం సంతోషదాయకం అని నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ షేక్ రిజ్వాన్ భాష తో పాటు అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భం గా స్వీకరించిన ఉత్తమ సేవా పత్రాన్ని మంగళవారం మేయర్ ఛాంబర్ లో మేయర్ చేతుల మీదుగా కమీషనర్ స్వీకరించారు.అనంతరం కమీషనర్ తో కలిసి ఇంజనీరింగ్, స్మార్ట్ సిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రస్తుతం కొనసాగు తున్న స్మార్ట్ సిటీ పనుల పురోగతి పై సమీక్షించి వేగవంతం గా పూర్తి చేయుటకు మేయర్ తగు సూచనలు చేస్తూ స్మార్ట్ సిటీ పథకం లో భాగం గా బల్దియా పరిధి లో కొనసాగుతున్న పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని లక్షాన్ని చేరుకోవా లని ఈ సందర్భం గా మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఇంఛార్జి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్,ఎస్. ఈ.ప్రవీణ్ చంద్ర, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాగ్దానాల అమలుపై పాలకులను నిలదీయాలి

ఎంసీపీఐ (యు) జిల్లా కార్యదర్శి రమేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

గతఎన్నికల వాగ్దానాలను అమలుచేయని పాలకు లను ప్రజలు నిలదీయాలని ఎంసీపీఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం ఎంసీపీఐ(యు) కాశిబుగ్గ జోన్ ముఖ్య కార్యకర్తల సమావేశం పరిమళ గోవర్ధన్‌రాజ్ అధ్యక్షతన కాశిబుగ్గలో నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలు చేశారో తెలుపాలని డిమాండ్ చేశారు. వరంగల్ నగర అభివద్ధి అంటే పేద, మధ్య తరగతి, పట్టణ ప్రజల కనీస అవసరాలు తీర్చడమేనని కానీ తెలంగాణ ప్రభుత్వం దాన్ని విస్మరించి ప్రభుత్వ భూములను అమ్మటం, కబ్జాలు చేయడం జరుగుతుందన్నారు. ఎర్రజెండా ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కుమ్మరి అజయ్ కుమార్, పోకల సుధీర్, అన్నెబోయిన ప్రేమలత, అంగిడి అనుష, ఓని రేణుక, నాగమణి, అనిల్, కళ్యాణి, పరిమళ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి భక్తుల మోటర్‌సైకిల్ ర్యాలీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడలో భైరవ సమేత ఆంజనేయ స్వామి భక్తులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కల్లెడ, పర్వతగిరి, బూర్గుమడ్ల, దౌలత్ నగర్, చింతనెక్కొండ, ఏనుగల్లు, వడ్లకొండ, నారాయణపురం, రోల్లకల్లు, చౌటపెల్లి, అన్నారం షరీఫ్, రావూరు, మేచరాజపల్లి తదితర గ్రామా ల్లో ఈ ర్యాలీ నిర్వహించారు. కాగా కల్లెడ, బూర్గుమళ్ళ శివారు ఊరచెరువు కట్ట దగ్గర బుధవారం భైరవ సమేత ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్యే అరూరి రమేష్, ఆర్డీఎఫ్ వ్యవస్థాపకుడు ఎర్రబెల్లి రాంమ్మోహన్‌రావు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీపై డీఈవో తనిఖీలు చేయాలి

యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మలోత్ రాజేష్



నవతెలంగాణ-హనుమకొండ

మంగళవారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయంలోఎగ్జామినేషన్ ఇంచార్జ్ చలపతి కి వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలపై తనిఖీలు నిర్వహించాలని నిర్లక్ష్యంగా వహిస్తున్న ఎంఈఓల చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాలలో దోపిడీ విచ్చలవిడిగా పెరిగిపోతుందని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యా దోపిడి చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఈ టెక్నో ఇంటర్నేషనల్ స్కూల్ డిజి స్కూల్ అంటూ తోక పేర్లు పెట్టుకొని విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అలాగే స్కూల్ బుక్స్ స్కూల్ యూనిఫామ్స్ పేరా అడ్మిషన్ రిజిస్ట్రేషన్ పేరుతో ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. లిఅలాగే శ్రీ చైతన్య, గ్రీన్ వుడ్, తేజస్వి, ఏకశీల విద్యాసంస్థలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ధనార్జనమే ధ్యేయంగా వసూళ్లకు పాల్పడుతున్న కార్పొరేట్ స్కూల్ లపై జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించి ఆయా స్కూళ్ల అనుమతులు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొన్ని మండలాల్లో ఎంఈవోలు యజమాన్యాలకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ధర్మసాగర్,ఐనవోలు,కమలాపూర్ విద్యాఅధికారులపై విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరీష్ సహాయ కార్యదర్శి శ్రీనాథ్ నాయకులు ప్రశాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమట్టి తరలింపుపై అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని చెరువులు, కుంటల్లో జెసిబిలతో నల్ల మట్టిని తోడుతూ ఇటుకబట్టీలకు ఉపయోగిస్తున్నారని, నిబంధనల కు విరుద్ధంగా నడుపుతున్న ఇటుక బట్టి యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బిఎస్ఎస్ అధ్యక్షులు సుమన్, అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య జిల్లా కన్వీనర్ పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి అందజేశారు. ఇటుక బట్టి యజమాన్యం మైనింగ్ శాఖ నుండి అన్ని అనుమతులు ఉన్నాయని చెబుతూ, చెరువులో మట్టిని తరలిస్తూ ఇటుక వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. మట్టి తరలింపుపై తహసిల్దార్ కు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి గ్రామాల్లోని చెరువులను, కుంటలను కాపాడాలని వారు కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గజ్జి తరుణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు పసుల ప్రవీణ్, గజ్జి శ్యాంబాబు, పెండ్యాల కిరణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-కాశిబుగ్గ

19వ డివిజన్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన గనిశెట్టి రాజభద్రయ్య (50) అనే వ్యక్తి మంగళవారం వడదెబ్బతో మృతి చెందారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన రాజభద్రయ్య కుటుంబం దహన దహన సంస్కారాలు చేయుటకు ఇబ్బంది పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు భూక్య మోతిలాల్ నాయక్ మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5వేలఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో రాజభద్ర కుటుంబానికి అండగా ఉంటానని మోతిలాల్ హామీ ఇచ్చారు.

భూపాలపల్లి బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరుప తలపెట్టిన భారీ బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి మండల అధ్యక్షు లు గడ్డం రమేష్ పిలుపునిచ్చారు.

మండల పరిధిలోని జిల్లా, మండల నాయకులు, బూతు నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జీలు, బూతు అధ్యక్షులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ, నాయకులు విజయ్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అవగాహన కలిగిఉండాలి : మేయర్



నవతెలంగాణ-వరంగల్

మహిళా సిబ్బందికి వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. మహా నగరపాలక సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ సహకారంతో మహిళ ఆరోగ్యం, ఇంటికి సౌభాగ్యం పేరుతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా మహిళా పారిశుధ్య సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఇండోర్ స్టేడియంలో మంగళవారం మేయర్ ముఖ్యఅతిథిగా హాజరై కమీషనర్ షేక్‌రిజ్వాన్‌బాషాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సిబ్బందికి అందిస్తున్న వైద్యసేవలను గురించి వైద్యులను అడిగితెలుసుకున్నారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంప్‌లో సుమారు 174 మంది సిబ్బందికి బీపీ, షుగర్‌లతో పాటు వివిధ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని 59 మంది రక్త నమూనాలను తదుపరి పరీక్షల నిమిత్తం తెలంగాణ డయాగ్నొస్టిక్ కు పంపడం జరుగుతుందని, 74 మందికి గర్భాశయ ముఖద్వారా పరీక్షలు, ఓరల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించామని ఇందులో 5కేసులు గర్భాశయ క్యాన్సర్ లక్షణాలు, నాలుగు కేసులు బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నమూనాలు తదుపరి నిర్ధారణకు పంపిస్తామని తెలిపారు. మేయర్ పారిశుధ్య సిబ్బందికి వ్యాధుల పట్ల అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఆదిలోనే గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ రిజ్వానా శమీం మసూద్, ఇంఛార్జి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డాక్టర్ ఉమా రాణి,డాక్టర్ వాణి శ్రీ, డాక్టర్లు అనూహ్య,వర్ష,వైద్య సిబ్బంది తో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

క్వారీ లీజుపై గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ

అభిప్రాయాలను రాష్ట మంత్రిత్వ శాఖ పంపిస్తాం : అదనపు కలెక్టర్

క్వారీ మెటీరియల్‌తోనే అభివృద్ధి పనులు : జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని సర్వేనెంబర్ 633/1 లో 7.81 హెక్టార్ల క్వారీని 20ఏళ్లకు లీజు తీసుకోవడానికి శ్రీ వెంకటేశ్వర స్టోన్‌క్రషర్స్ యాజమాన్యం గతంలో దరఖాస్తు చేసుకుంది. వారి దరఖాస్తుమేరకు మంగళవారం క్వారీసమీపంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం వరంగల్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. గోవిందాపూర్, పెద్దకోడపాక గ్రామాల నుండి రైతులు, నాయకులు, ఎన్జీవో సంఘాల బాధ్యులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తంచేశారు.

ఇద్దరు ముగ్గురు రైతులు మినహా, మిగిలిన వారంతా స్టోన్‌క్రషర్ యజమాన్యానికి క్వారీ అప్పగించినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వ్యక్తం చేశారు. సంస్థ నడపడం వల్ల చుట్టుపక్కల గ్రామాల యువకులకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో 20 వినతులు, 25 మంది అభిప్రాయాలను వ్యక్తం చేయగా మినట్స్ రాయడమే కాక, ఆడియో, వీడియో విజువల్స్ రికార్డుచేశామని, దీనిని రాష్ట మంత్రిత్వ శాఖకు పంపిస్తామని ఈఈ సునీత తెలిపారు.

కంట్రోల్డ్ బ్లాస్టింగ్, దుమ్ము ధూళి లేవకుండా హరితవనం ఏర్పాటు, గ్రామస్తుల అవసరాల కోసం నిధులు కేటాయింపు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని పలువురు తమ అభిప్రాయాలు తెలియజేశారని అడిషనల్‌కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. గతం క్రషర్ వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలియజేశారని, దీనిపై మైనింగ్ ఏడి పరిశీలన చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

క్వారీ మెటీరియల్‌తోనే అభివృద్ధి పనులు : జెడ్పీ చైర్ పర్సన్ జ్యోతి

గుట్టలలోని క్వారీ మెటీరియల్ను క్రషర్ల ద్వారా కంకర, డస్ట్, రోబోసాండ్ తయారు చేయడం వల్ల, ఆ మెటీరియల్‌తోనే రాష్ట్రంలో అభివద్ధి పనులు జరుగుతున్నాయని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ యజమాన్యం వ్యాపారం చేస్తున్నారని, క్వారీ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. మైనింగ్, పొల్యూషన్ బోర్డు అధికారులు క్లియరెన్స్ ఇస్తేనే సంస్థ నడుస్తుందన్నారు. వ్యాపారాలు జరగకపోతే అభివద్ధి పనులు నిలిచిపోతాయన్నారు. గోదావరి ఇసుక దొరికే పరిస్థితి లో లేదని, రోబోసాండ్ అతితక్కువ ధరలో లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సర్పంచులు అబ్బు ప్రకాశ్ రెడ్డి, బైరి శ్రీనివాస్, ఎంపిటిసిలు మాచర్ల మంగమ్మ రవి, వావిలాల వేణుగోపాల ప్రసాద్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఉపేందర్



నవతెలంగాణ-వరంగల్

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి ఉపేందర్అన్నారు.సంస్థ కార్యాచరణలో భాగంగా వరంగల్ కార్యదర్శి నగరంలోని రంగశాయిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖిలా వరంగల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించారు.

ఈ సందర్శనలో భాగంగా కళాశాలలలో విద్యార్థులు కనీస సౌకర్యాలు లేకుండా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి టాయిలెట్స్, తరగతి గదులు, ఫ్యాన్స్ కళాశాల ఆవరణాన్ని పరిశీలించి విద్యార్థులకు సరైన సౌకర్యాలు, వసతులు శుభ్రంగా లేక ఇబ్బంది పడుతున్నారు అని తెలుసుకుని, కళాశాల ప్రిన్సిపాల్‌ని ప్రశ్నించారు. కళాశాలలో విద్యార్థి, విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయ సేవాధికార సంస్థల దృష్టికి తీసుకురావాలని, అప్పుడు న్యాయ సేవాధికార సంస్థలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని సూచించారు.విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలి



నవతెలంగాణ-దామెర

నిరుపేదలకు ఇళ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, డబుల్ డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి, దొగ్గేల తిరుపతిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చక్రపాణి, బివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి పాల్గొని మాట్లాడారు ముత్యాలపెల్లి, అక్కంపేట గ్రామాల మధ్యఉన్న ఎస్సారెస్పీ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు కేటాయించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు పేద ప్రజలకు నిరుపేదలకు 125 గజాల స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తామని దరఖాస్తు చేసుకున్న ప్రతీ కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని కొత్తగాపెళ్లయిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్కటి పరిష్కరించలేదని అన్నారు. తక్షణమే పేదలకు ఇంటి స్థలాలు డబుల్ బెడ్ రూములు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 58 ,59 జీవో ప్రకారం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని కోరారు ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కిందబిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలు ఇండ్ల కిరాయికి కట్టలేక, చేయడానికి పనులులేక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బీసీ కుల వత్తుదారులకు లక్ష రూపాయల లోన్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించారని జూన్ 21 వరకే చివరి తేదీ ప్రకటించడంతో ఆదాయము ,నివాసం సర్టిఫికెట్లు సమయానికి రాక బీసీ కులస్తులు అయోమయంలో ఇబ్బంది పడుతున్నారని జూలై 21 వరకు గడువు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనట్లయితే జిల్లా కలెక్టరేట్ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నెల 21న జరిగే బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైగాని సంపత్, సున్నం రాజు, దామెర రమేష్, దండు గణేష్, చిలువేరు మధు, జన్ను వంశీ, కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అందర్నీ రెగ్యులరైజ్ చేయాలని మంగళవారం కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో యూనివర్సిటీ రెండవ గేటు ముందు ధర్నా చేయడం జరిగింది దీనికి తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1356 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015 వ సంవత్సరంలో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ కు సంబంధించిన పూర్తి వివరాలను సర్కుల రూపంలో తీసుకోవటం అనేది జరిగింది కానీ నేటికీ కూడా రెగ్యులరేషన్ కాకపోవటం బాధాకరమని ఆయనే ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులనులందర్నీ రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జేఏసీ ఉమెన్స్ కన్వీనర్ డాక్టర్ మధుశ్రీ, కో-కన్వీనర్ ఆర్. మంజుల, డాక్టర్ ఎస్.సతీష్‌కుమార్,డాక్టర్ ఆశీర్వాదం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్య, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ శ్రీధర్‌రావు, డాక్టర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కల్పన, డాక్టర్ చీకటి శ్రీనివాస్, కిషన్, డాక్టర్ కవిత, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్‌రమేష్, రేఖశ్రీ, రుమేనాఅభిదిన్,సుస్మిత, బి.ప్రియాంకలు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ డీఈవో ఎండి.అబ్దుల్ హై



నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలోని విద్యార్థులలో సృజనాత్మకత, వినూత్న ఆలోచన లకు వేదిక ఇన్‌స్పైర్ అవార్డులకు 2023-24 సంవత్సరానికి గాను ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లు తప్పక పంపించాలని హనుమకొండ డీఈవో ఎండి.అబ్దుల్ హై తెలిపారు. మంగళవారం హనుమకొండ డిఇఓఆఫీసులో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖ అధికారులు అన్ని యాజమాన్య అప్పర్‌ప్రైమర్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపల్‌న, ప్రత్యేక అధికారులు ఇన్స్పైర్ అవార్డుల కోసం విద్యార్థులని సిద్ధం చేయాలని కోరారు. ఇన్స్పైర్ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్కీమ్ 10 నుండి 15 ఏళ్ల మధ్య 6 నుండి 10వతరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులలో సజనాత్మకత/వినూత్న ఆలోచనలు పెంపొందించే ప్రాథమిక లక్ష్యంతో సైన్స్, టెక్నాలజీ మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ ద్వారా అమలవుతున్న ఈ కార్యక్రమానికి నామినేషన్లు ఆగస్టు 31 లోపు నమోదు చేయాలని కోరారు. ఇన్స్పైర్ అవార్డులలో ఎంపికైన విద్యార్థులకు రూ.10వేలు నేరుగా విద్యార్థి ఖాతాలో జమ చేసి విద్యార్థి అభివృద్ధి కోసం దుహదపడతామని చెప్పారు. ఇన్స్పైర్‌అవార్డు కిందనమోదు చేసుకున్న ప్రతి పాఠశాల **www.inspireawards-dst.gov.in** లింక్‌ని ఉపయోగించి ఈ మేనేజ్మెంట్ ఆఫ్ ఇన్స్పైర్ అవార్డ్ స్కీమ్‌పోర్టులో ఆన్లైన్ ద్వారా స్కూల్ అథారిటీ ద్వారా ప్రతి పాఠశాల నుండి 5 ఉత్తమ ఆలోచనలకు నామినేట్ చేయాలని కోరారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామిని సంప్రదించాలని కోరారు.

నారాయణ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ

ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్డీఎస్, ఏబిఎస్ఎఫ్, బిఎస్ఎఫ్ స్వేరో విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. నారాయణవిద్యా సంస్థలపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మంగళవారం హనుమకొండ ఏసిపి కిరణ్ కుమార్‌ని కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఏఐఎఫ్‌డిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్(ఏబీఎస్ఎఫ్) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల నరేష్, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్(బి ఎస్ ఫ్) ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కడపాపక రాజేందర్, స్వేరో విద్యార్థిసంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ హన్మకొండ,నక్కలగుట్ట ప్రాంతం లో నారాయణ కో-హైస్కూల్ (వైట్‌హౌస్) పేరుతో ప్రభుత్వం నుండిఎలాంటి అనుమతి లేకుండా స్కూల్ నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్లు చేసుకుంటూ విచ్చలవిడిగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. హనుమకొండ నడిబొడ్డున ఏలాంటి ప్రభుత్వఅనుమతి లేకుండా నారాయణ విద్యాసంస్థలు నిర్వహించడం ఎంత మేరకు సమంజసమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు నియమ నిబంధనలకు లోబడి ఉండాలని చెప్పినప్పటికీ నారాయణ విద్యాసంస్థలు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు సైతం లెక్కచేయకుండా పాఠశాలను నిర్వహిస్తున్నారని విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్న నారాయణ పాఠశాల యాజమాన్యంపై చట్ట రిత్యా క్రిమినల్ కేసులు నమోదు చేసి, మోసపోతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు తగు న్యాయం చేయాలని ఐక్యవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హనుమకొండ ఏసీపిని కోరడం జరిగింది లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, సాయి, ప్రణయ్, గాయి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ల్యాదల శరత్



నవతెలంగాణ-మట్టెవాడ

ఈ నెల 26,27,28 వ తేదీల్లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బోడుప్పల్ లో జరగనున్న ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను విద్యార్థి లోకం విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు ల్యాదల శరత్ పిలుపునిచ్చారు.మంగళవారం నాడు శివ నగర్ లోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం తమ్మెరభవన్‌లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్య కాషాయీకరణ, విద్య ప్రైవేటీకరణ చేస్తూ నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, బిజెపి ప్రభుత్వం తెలంగాణ విద్యార్థుల పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై 26,27,28 తేదీల్లో బొమ్మక్ ఆర్ కన్వెషన్‌హాల్‌లో జరిగే శిక్షణ తరగతుల్లో చర్చించి భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు రాష్ట్ర నలుమూల నుండి ఎంపిక చేయబడిన విద్యార్థి ప్రతినిదులు హాజరవబోతున్నారని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల జయప్రదానికి విద్యావంతులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు కషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇసంపెల్లి సాగర్, రచ్చ రమేష్, జానీ, శ్రావణ్, వంశీ, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కోసం బిందెలతో మహిళల ఆందోళన

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామపంచాయతీ పరిధిలోని 8,9 వార్డులలో గత 15 రోజులుగా తాగునీరు రావడంలేదని, తాగునీరు అందించి ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. త్రాగునీరు రాకపోవడంతో ఆగ్రహించిన మహిళలు మంగళవారం కాలి బిందెలతో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల సరోజన మాట్లాడుతూ మండు వేసవిలో 15 రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఓట్ల కోసం ఇంటింటికి వచ్చి దండం పెట్టారని, నీళ్లకోసం జీపికి వెళ్తే కనీసం తమ వైపు చూడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కూడా పట్టించుకోవడంలేదని అన్నారు. రోడ్డుసరిగా లేకపోవడంతో అడ్డం పడగా చేతికి ఫ్రాక్చర్ అయినట్లు మహిళలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ వార్డులో త్రాగునీటి సమస్య పరిష్కరించి ఆదుకోవాలని, లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు నీల ఇంద్ర, దుబాసి స్వరూప, దిండిగాల మానస, గొట్టిముక్కల సునీత, త్రివేణి పాల్గొన్నారు.



బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో హుస్నాబాద్ - జనగామ ప్రధాన రహదారి గల అక్కరాజుపల్లి స్టేజ్ వద్ద నూతన బస్ షెల్టర్ నిర్మాణానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,ఎంపీపీ జొన్న గొని హరిత సుదర్శన్ గౌడ్, సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్‌లతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయాణీకుల అవస్థలు చూసి ఎంపీపీ తమ దృష్టికి తీసుకు రావడంతో వెంటనే బస్ స్టాండ్ కోసం నాలుగు లక్షల 45 వేల రూపాయల వ్యయంతో బస్ స్టాండ్ నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ అరుణ, భారాస కో ఆర్డినేటర్ కిష్టయ్య గౌడ్, జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి, సంజీవ, రామరాజు, బీమయ్య వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే మంత్రి, ఎమ్మెల్యేలను అడ్డుకుంటాం : ఎస్ఎఫ్ఐ




నవతెలంగాణ-మహబూబాబాద్

కురవి మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల, హాస్టల్లో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఎమ్మెల్యే రెడ్యా నాయక్, మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటనలను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు తెలిపారు. ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వీరేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పట్ల మధు మాట్లాడుతూ మండలంలో గిరిజన ఆశ్రమ పాఠశాల భవనం సరిగ్గా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువైందన్నారు. మండలంలో ఉన్న విద్యా రంగ సమస్యలు పరిష్కారించకుండా, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మండలంలో మంత్రి, ఎమ్మెల్యే పర్యటించే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, మండల కార్యదర్శి మురళి, నాయకులు వాసు, జస్వంత్, మహేష్, గణేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

హైకోర్టు స్టే ఇచ్చిన ఆగని నిర్మాణ పనులు

కస్తూర్బా పాఠశాలకు తమ భూమిని అక్రమంగా లాక్కున్నారు
న్యాయం చేయాలని కోరుతున్న దళిత మాజీ సర్పంచ్



నవతెలంగాణ-చిన్నగూడూరు

హైకోర్టు స్టే ఇచ్చిన కస్తూర్బా గాంధీ పాఠశాల భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని తమకు న్యాయం జరిగే దాకా పోరాటం ఆపమని మండల కేంద్రానికి చెందిన దళిత మాజీ సర్పంచ్ వీరమ్మ వెంకన్న మంగళవారం విలేకరుల ముందు తమ ఆవేదనను వెళ్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో 30 సంవత్సరాల క్రితం నుండి 97/1, 97/2 గల సర్వే నెంబర్‌లో 3.20 గుంటలో భూమి సాగు చేసుకుంటూ అక్కడే నివసిస్తూ ఉంటున్నామని, కస్తూర్బా గాంధీ పాఠశాల నిర్మాణం కొరకు మాకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ భూమి 2.15 గుంటల భూమిని లాక్కొని నిర్మాణ పనులు చేపట్టారు. అన్యాయంగా తమభూమిని లాక్కొని నిర్మాణం చేస్తున్నారని 2021 ఏప్రిల్‌లో హైకోర్టులో పిటిషన్ వేశామని తెలిపారు. వాదనాలు విన్న తర్వాత కేసు పూర్తి అయ్యేంత వరకు భూమిలో ఎటువంటి పనులు చేపట్టొద్దని హైకోర్టు స్టే ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి గత నెల రోజులుగా నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించారు. కోర్టు ధిక్కరణ కింద పిటిషన్ వేయగా వచ్చే నెల 7న కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో కోర్టుకు హాజరు కావాలని నోటీసులు కూడా వచ్చాయని ఆర్డర్ కాపీని చూపించారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు


ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-తరిగొప్పుల

తెలంగాణలో గల ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ మన ఊరు - మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారనీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల పెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో గల పేద మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యని ప్రభుత్వ పాఠశాల ద్వారా చేరువ చేయాలనే సంకల్పంతో మనఊరు-మనబడి కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు.మంగళవారం విద్య దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు,ఉచిత పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్న గొని హరిత సుదర్శన్ గౌడ్, ఎంపీటీసీలు మధుసూదన్ రెడ్డి, జూమ్ లాల్ నాయక్, తహసిల్దార్ హరిప్రసాద్, బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, లింగం, రామరాజు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో గ్రంథాలయం ప్రారంభం



నవతెలంగాణ-నరసింహులపేట

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాతనే ఈ ప్రాంతాల అభివృద్ధి వేగవంతమైందని స్థానిక ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి స్పష్టం చేశారు. మండలకేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం పక్కన మంగళవారం గ్రంథాలయం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, మౌలిక వసతుల కల్పనతో చేపట్టిన పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆధ్వర్యంలో వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం స్థానిక తహసిల్దార్ వివేక్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో గ్రామాలలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉండేదని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాలు అభివృద్ధిలో పట్టు సాధించాయన్నారు. ప్రభుత్వ పాఠశాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత విద్య అభ్యసించాలన్నారు. విద్యార్థుల పౌష్టిక ఆహారం కొరకు రాగి జావ ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల రజిత రామ్ రెడ్డి, ఎంపిఓ సోమలాల్, ఆశా కార్యకర్తలు, అంగడి వాడి కార్యకర్తలు, వెలుగు సిపిలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : ఏఐటీయూసీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ సూర్య ట్రాన్స్‌పోర్ట్ హమాలీ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే విధంగా, కార్మికులకు హక్కులు లేకుండా చేసేందుకే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంక్, రైల్వే, బీమా, రక్షణ తదితర రంగాలను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. దేశ ప్రజల సహజ సంపదలను కార్పొరేట్, పెట్టుబడిదారుల, బహుళజాతి సంస్థలకుకారు చౌకగా, అంగడి సరుకులాగా అప్పగించడం సిగ్గుచేటన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం వలన రవాణా ఛార్జీలు పెరగడంతో నిత్యావసర సరుకుల ధరలు ఆ కాశాన్నంటుతున్నాయని, కానీ నిత్యం శ్రమించే కార్మికుని రెట్టు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులకు అమలవుతున్న సంక్షేమ బోర్డు మాదిరిగానే హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. రైతు వ్యతిరేక చట్టాల రద్దు కోసం రైతాంగం చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని కార్మిక చట్టాల పరిరక్షణకై ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుటకై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నల్లగొండ వెంకన్నమౌలానా, యాకన్న, వెంకన్న, రవి, రమేష్, హుస్సేన్, వీరన్న, ఉప్పలయ్య,పాషా, వెంకన్న, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవం



నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పాఠశాలల్లో తెలంగాణ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ తీశారు. ఆ తర్వాత తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాలతో అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఎంపీపీ టేకుల సుశీలయాదగిరిరెడ్డి, పెద్ద నాగారం సర్పంచ్ పులిచింత కలమ్మ వారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వివేక్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఎంపిఓ సోములాల్, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, మోడల్ స్కూల్ హెచ్ఎం ఆనంద్ బాబు, జెడ్పి హై స్కూల్ హెచ్ఎం శ్రీలత, పలు పాఠశాలలో ఉపాధ్యాయులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఉపేందర్, వంగపల్లి ప్రసాద్, పాఠశాలచైర్మన్ నరేష్, పాఠశాల హెచ్ఎం సికిందర్‌తో కలిసి ప్రారంభించారు. ఉపాధ్యాయులు ఎం.రవి, బి.లచ్చు ఓ.ఝాన్సీ, ఆర్. భాగ్యలక్ష్మి, బి.రాజు, ఈ. మల్లయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మురళీ, ఉపాధ్యాయులు నరసింహారావు, బాలాజీ, రవి, సర్వర్ పాషా, అంగన్వాడీ టీచర్లు వార్డు సభ్యులు కొండపత్తిని ఉమా, అనసూర్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత

కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ విద్య - పాలకుర్తిలో డిగ్రీ గురుకుల కళాశాల ప్రారంభం - మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణలోనే ప్రాధాన్యత ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో డిగ్రీ గురుకుల కళాశాలను ప్రారంభించడంతోపాటు ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులను జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణ విద్యా శాఖ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలు మారాయని, నాడు భూత్ బంగ్లాలా బడులు, నేడు కార్పోరేట్ స్థాయి విద్య అందించే భవనాలుగా తీర్చిదిద్దామని తెలిపారు.నాడు నెర్రెలిచ్చిన గోడలు, నేడు కలర్ ఫుల్ చిత్రాలుగా దర్శనమిస్తున్నాయన్నారు. విరిగిన బెంచీలతో విద్యార్థులు సతమతమవుతున్నారని సదుద్దేశంతో అధినాతన డెస్కులను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో పాఠశాలలకు స్క్రీన్ బోర్డులు అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కార్పొరేట్ విద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోప్రతి విద్యార్థికి రూ. 600 చొప్పున వెచ్చించి 2 జతల యూనిఫాంలు ఉచితంగా అందజేస్తున్నామని వివరించారు. డిజిటల్ క్లాస్‌ల కోసం పెద్ద ఎత్తున నిధులను ఖర్చు చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వమేనని తెలిపారు.గతంలో ఉన్న అరకొర స్కూల్స్, కాలేజీలకు అదనంగా స్కూల్స్ కాలేజీలను ఏర్పాటు చేశామని, 2022-23 విద్యాసంవత్సరం నుండి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టామని, ఈ సంవత్సరం 9వ తరగతికి విస్తరింప చేశామన్నారు. వంట మనుషులకు, కార్మికులకు ఇచ్చే రూ. 1 వెయ్యి గౌరవ వేతనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3 వేలకు పెంచడం ద్వారా వారికి కూడా చేయూతనిస్తున్నామని మంత్రి ఎర్రబెల్లి అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో పాలకుర్తి ఉన్నత పాఠశాలలో డిగ్రీ గురుకుల కళాశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హై లెవల్ వంతెన నిర్మాణం పై... ధర్నాలో ఎన్‌డీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి



నవతెలంగాణ-గార్ల

ఇదిగో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని, సర్వేలు చేస్తున్నామని, త్వరలోనే బ్రిడ్జి నిర్మాణంకు శంకుస్థాపన చేస్తున్నామని ప్రజలను నమ్మిస్తున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం పై మొద్దు నిద్ర విడనాడి యుద్ధ ప్రాతిపదికన చెక్ డ్యాం పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని న్యూ డెమొక్రసీ జిల్లాకార్యదర్శి గౌని ఐలయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణలు డిమాండ్ చేశారు. రాంపురం సమీపంలో ఉన్న పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చెక్ డ్యాం నుండి పట్టణ పురవీధుల గుండా తహశీల్దారు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో వారు ప్రసంగిస్తూ గత ప్రభుత్వాల హయాంలో తెలంగాణ వెనుకబడి ఉందని చెప్పిన టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి చేశామని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్న ప్రభుత్వం శుష్కవాగ్దానాలు శూన్యాసాలు చూపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. 20 సంవత్సరాల క్రితం మద్దివంచ గ్రామానికి చెందిన శంకరమ్మ వరద ఉధతితో పాకాల ఏరు దాటలేక రైల్వే బ్రిడ్జి ప్రక్కన నడుస్తుండగా రైలు ప్రమాదంలో చనిపోయారని నాటినుండి నేటి వరకు రెండు దశాబ్దాలుగా బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఎన్‌డి అధ్వర్యంలో ఉద్యమాలు చేస్తున్నామని చెప్పారు. 24 గ్రామాల ప్రజలకు రాకపోకలకు సౌకర్యంగా ఉన్న ఏటి పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించడంలో పాలకులు మీనమేషాలు లెక్కబెడుతున్నారని మండిపడ్డారు. మండల కేంద్రానికి రావడానికి బయ్యారం, డోర్నకల్ గ్రామాల మీదుగా 25 కిలోమీటర్ల దూరం వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని ఆవేదన వెలిబుచ్చారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు త్వరలో బ్రిడ్జి నిర్మాణం చేయకపోతే మిలిటెంట్ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దారు వీరన్నకు అందించారు. ఈ ధర్నాకు బిఎస్పి పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, బ్రిడ్జి సాధన కమిటి సభ్యులు జగదీష్, వెంకటరమణ, ఉమా తదితరులు సంఘీబావం తెలిపారు. ఈ ప్రదర్శనలో సర్పంచ్ కుసిని బాబు రావు, నాయకులు గౌని భద్రయ్య, జడ ఐలమ్మ, మల్లేష్,బి.చైతన్య, మధు, రఫీ, మహేష్ మైబెల్లి, రవి, బావ్ సింగ్, భీముడు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో రైతులు దివాలా

కేసీఆర్ పాలనలో సుభిక్షంగా తెలంగాణ - మంత్రి దయాకర్ రావు - విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు - కలెక్టర్ శశాంక





నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ హయాంలో రైతులు దివాలా తీసారని, రైతంగానికి అండగా నిలిచిన కేసీఆర్ దేశ చరిత్రలో నిలిచాడని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు అన్నారు. మండలంలోని గంట్లకుంట, రామచంద్రు తండా, పోచారం, బొమ్మకల్లు, చిట్యాల, బావోజీ తండా, చిన్నవంగర గ్రామాల్లో మంగళవారం మంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఆయా గ్రామాల్లో కోట్లాది రూపాయలతో చేపట్టిన గ్రామపంచాయతీ నూతన భవనాలు, ఆరోగ్య ఉప కేంద్రం, హైలెవల్ బ్రిడ్జి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ శశాంకతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్‌తో కలిసి మాట్లాడారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి తెలిసేలా రోజుకో ప్రత్యేక కార్యక్రమంతో ఘనంగా నిర్వహిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. గత పాలకులు 70 ఏళ్లలో చేసిన అభివృద్ధి ఎక్కడని ప్రశ్నించారు..? కేసీఆర్ నాయకత్వంలో 9 ఏళ్లలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో నాయకులు దోచుకున్నారే తప్ప, ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.ప్రజలుసాగు,తాగునీరు కోసం తండ్లాడేవారని, కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, దేశానికే మార్గదర్శకుడయ్యడని కొనియాడారు. రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంట్, రైతుబంధు, రైతు బీమా, ఇంటింటికి తాగునీరు, రెండు పంటలకు సాగునీరు అందిస్తున్న ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మోటర్లు బిగించాలని ఎంతో ప్రయత్నించిందని, దీన్ని కేసీఆర్ సవాల్‌గా తీసుకుని,రైతాంగానికి ఇబ్బంది పెట్టవద్దని అడ్డుకున్నాడని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర చెల్లించడమే కాకుండా, చివరి గింజ వరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ దే అన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం 'మన ఊరు- మనబడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని పేర్కొన్నారు.ఉచిత విద్య, దుస్తుల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం, నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు రాగి జావా అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలుకేసీఆర్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు : కలెక్టర్ శశాంక

సమాజంలో కేవలం చదువుతూనే మార్పు సాధ్యమని, విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడి ఇష్టంతో చదువుకోవాలని, పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, విద్యార్థులను ఉన్నత చదువులను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్, పాలకుర్తి యాదగిరిరావు, కేతిరెడ్డి సోమనసింహారెడ్డి జాటోత్ నెహ్రూ నాయక్, దుంపల సమ్మయ్య, సోమారెడ్డి, సర్పంచులు చింతల భాస్కర్ రావు, జాటోత్ చిలుకమ్మ హేమాని, నునావత్ లక్ష్మీ బాలు, కేతిరెడ్డి దీపిక, బానోత్ జమున గోపాల్,జలగంలక్ష్మి, ఎంపీటీసీలు అనురాధ శ్రీనివాస్, ఏదునూరి శ్రీనివాస్ బానోతు రవీందర్ నాయక్, మెట్టు సౌజన్య, నగేష్ పాల్గొన్నారు.

విద్యా రంగానికి పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య



నవతెలంగాణ-తొర్రూరు

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవం పురస్కరించుకొని ఎంపీపీ ఎస్ స్కూల్, కేజీబీవీ స్కూల్, జడ్‌పి హెచ్ఎస్ స్కూల్, అన్నారం రోడ్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే స్కూల్‌లలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డితో కలిసి చైర్మన్ మాట్లాడారు. గత ప్రభుత్వాలు విద్యకు సరైన ప్రాధాన్యత కల్పించ లేకపోయారని ఆరోపించారు. గతంలో సరైన పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఉన్న ఇబ్బందులను ఎదుర్కొనేవారని, నేడు సీఎం కేసీఆర్ నేతృతంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం బోధన ప్రారంభించడంతో విద్యార్థుల నమోదు సంఖ్య పెరుగుతుందన్నారు. గురుకులాల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు.

మన ఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మొదటి విడతలో కొన్ని గ్రామాలలోని పాఠశాలలో ఎంపిక చేసి పాఠశాలలోని మౌలిక వసతులను అన్ని సౌకర్యాలతో రూపు రేఖలు మార్చి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ప్రైవేటు కార్పొరేటర్ పాఠశాలలకు ధీటుగా మౌళిక వసతులు ఉండాలని ప్లే గ్రౌండ్, అన్ని సౌకర్యాలతో ఆధునికరమైన పాఠశాలగా మార్చడం జరిగింది తెలిపారు. గ్రామాలలోని తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా, కొలుపుల శంకర్, నాయకులు జై సింగ్ నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బొంపల్లి వెంకటేశ్వర్లు, రాజ సుకన్య,శైలజ, గుంటుక యాకయ్య, రవీందర్ రెడ్డి, ఆయా పాఠశాల టీచర్లు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలకు కొత్త రూపు

ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, జెడ్పీ చైర్మన్ బిందు నాయక్



నవతెలంగాణ-బయ్యారం

మనఊరు-మనబడి ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థలకు కొత్త రూపు వచ్చిందని ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్ అన్నారు. మంగళవారం మండల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ జిల్లా చైర్ పర్సన్ కుమారి ఆంగోత్ బిందు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును వీక్షించి, విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్మన్ బిందు మాట్లాడుతూ నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించడంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమం విద్యా రంగంలో విప్లవత్మక మార్పులకు శ్రీకారం చుడుతోందన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో లక్షల రూపాయలు ఫీజులు చెల్లించే బదులు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి తాత గణేష్, సొసైటి వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, సర్పంచ్‌లు జగన్, రాజు, తాటి వెంకన్న, గౌరారం ఎంపిటిసి వజ్జ భద్రయ్య, ఉప సర్పంచ్ తంగెళ్ల పల్లి వీరభద్రం, రైతు సమన్వయ సమితి నాయకులు కొండ్రెడ్డి సోమిరెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తిగౌడ్, నాయకులు అడిదెల వీరభద్రం, బానోత్ మంత్రియ, ఎంపిడివో బి.వి చలపతిరావు, తహసీల్దార్ రమేష్, ఎంఈఓ పూల్ చంద్, ఎస్ఐ రమాదేవి, ఎంపిఓ వెంకట రమణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంపీడీవోది ప్రభుత్వ హత్యే

ఏ-1గా ఎమ్మెల్యేను ఎఫ్ఐఆర్‌లో చేర్చాలి - మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-బచ్చన్నపేట

రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్యది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేననీ ఏవన్గా ఎమ్మెల్యేను ఎఫ్ఐఆర్‌లో చేర్చి కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల చేతిలో హత్యకు గురైన రిటైర్డ్ ఎంపీడీవో రామకృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బచ్చన్నపేట చౌరస్తాలో రాస్తారోకో చేసి మాట్లాడుతూ ఎంపీడీవో హత్యతో సంబంధం ఉన్న నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని మొదటి ముద్దాయిగా ఎఫ్ఐఆర్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి భూదాహం వల్ల నియోజకవర్గంలో ల్యాండ్ మాఫియా భూ దందాలు చేస్తూ ఎవరైనా వీరి అరాచకాలను ప్రశ్నిస్తే హత్యయత్నాలు చేస్తున్నారు.వారి కుట్రలో భాగంగానే రామకృష్ణయ్య హత్య జరిగింది. దీనిపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జ్‌తో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా నిలిచి పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల సిద్దారెడ్డి, నల్లగొని బాల కిషన్ గౌడ్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, చారబుడ్ల దయాకర్ రెడ్డి,వంగాల మల్లారెడ్డి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, బనుక శివరాజ్, గంగం నర్సింహారెడ్డి, మోటే శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు, ఆలింపురం ఎంపీటీసీ మసూద్,మండల ఉపాధ్యక్షుడు జ్యోతి భాస్కర్, జంగిటి విద్యానాథ్, కంఠం కరుణాకర్,బొట్ల నర్సింగరావు, ముస్త్యల చందర్, పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, కడారు ప్రవీణ్, దాసరి శేఖర్, పారుపెల్లి ప్రభాకర్ రెడ్డి, దాసరి క్రాంతి,బిర్రు సత్యనారాయణ, మోటే మల్లేష్, గందమల్ల కమలకర్, బక్క ప్రవర్ధన్, గాజుల రాజు, లింగాల రాజిరెడ్డి కరుణాకర్,మహిపాల్ రెడ్డి, దాసరి శ్రీకాంత్, నానిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గార్ల

ఇల్లందు పట్టణంలో జూలై 4, 5 తేదీలలో జరిగే పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పివైఎల్ మండల అధ్యక్షుడు వాంకుడోత్ జగన్ కోరారు. స్థానిక ఎన్‌డి కార్యాలయంలో మంగళవారం జరిగిన పివైఎల్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగం రోజుకు రోజు పెరుగుతున్న రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాల అవుతున్నప్పటికీ ఇంతవరకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం విచారకరమన్నారు. అనేకమంది వయసు పై బడుతూ నిరుద్యోగులుగా మిగిలి పోతున్న పరిస్థితి ఉందని ఇకనైనా నిరుద్యోగ యువత మేల్కోని కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు.5న జరిగే బహిరంగ సభకు యువత వేలాదిగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మండల నాయకులు నభి, ఉపేందర్, లాల, వీరన్న నరేష్, రత్నం, రాములు, ఎ.సురేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు



నవతెలంగాణ-మహబూబాబాద్

పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా సమావేశం ఆకుల రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వంగూరి రాములు పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో మూడు సెంటర్లలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో గల ప్రభుత్వ స్థలంలో కార్మికులు కష్టజీవులు పేదలు మధ్య తరగతి కార్మికులు గుడిసెలు వేసుకొని నివాసంఉంటుంటే పోలీసులు రెవిన్యూ మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ వీరితోపాటు ఇంకా కొన్ని డిపార్ట్మెంట్ పాల్గొని పేద ప్రజలు వేసుకున్న గుడిసెలను పూర్తిగా నేలమట్టం చేయడం జరిగింది. ఈ తెలంగాణ ప్రభుత్వం గుడిసె వేసుకున్న ప్రతి పేదవాడికి ప్రభుత్వ పట్టాలిచ్చి ఆదుకోవాల్సిన ప్రభుత్వం వారిపై దాడులు దౌర్జనలు చేస్తూ గుడిసెలను కూల్చడం జరిగింది. 80 గజాల కోసం పేదలు వేసుకుంటే వారిపైన ఈ ప్రభుత్వం ఉసిగొలిపి వారిపై దాడులు చేయించడం సరికాదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేదలేసుకున్న ప్రతీ గుడిసెకు పట్టాలివ్వాలని, ఇంటి నెంబర్లు ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేద కార్మికులకి ఇల్లు, స్థలాలు, ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే కాలంలో ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, సరోజ, వెంకన్న, జయరాజు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వంలోనే పేద ప్రజలకు రక్షణ

ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-రఘునాథపల్లి

సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధిని సాధించాయని. తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శవంతంగా మారాయని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే కెసిఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం రఘునాథపల్లి, కుసుంబాయి తండా, వెల్ది, అశ్వరావుపల్లి గ్రామాలలో దశాబ్ది ఉత్సవాల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ స్టేషన్ఘనపూర్‌నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతుందని, వందలాది కోట్ల రూపాయలతో కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. మరోసారి స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే మంత్రి పదవి చేపడతానని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బిజెపి ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కోరారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ బిజెపి నాయకులను రాబోయే ఎన్నికల్లో తరిమి కొడతారని వారికి డిపాజిట్లు రావని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి స్టేషన్ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వారాల రమేష్ యాదవ్, అశోక్, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముస్సిపట్ల విజయ్, డైరెక్టర్ నూనె ముందల యక స్వామి గౌడ్, సర్పంచులు కొయ్యడ మల్లేష్, రమేష్ నాయక్,సురేందర్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మట్లపల్లి సునీత రాజు, తిప్పారపు రమ్య బాబురావు, మమత భాస్కర్, పిఎస్ఎస్‌సి చైర్మన్ సిహెచ్ రవీందర్ జి, అధికారులు, యూత్ ఐకాన్ కుర్ర రాజేందర్ గౌడ్, నామాల బుచ్చయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమగ్రంగా చేపట్టాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్ల జాబితా రూపకల్పనలో ఇటువంటి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారుల ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సెనగపురం రోడ్డులోని బీసీ కాలనీలో చేపడుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ శశాంక పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. త్వరితగతిన నివేదిక అందించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ కొమురయ్య తాసిల్దార్ ఇమ్మానియేల్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

టీడీపీ వరంగల్ పశ్చిమ ఇంచార్జీగా రహీం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



టీడీపీ జాతీయ అధ్యక్షుడునారా చంద్రబాబునాయుడు సూచన మేరకు వరంగల్ పార్లమెంట్‌పరిధిలోని పశ్చిమ నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో పార్టీ ఇంచార్జీలను, నియమిస్తూ మంగళవారం హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ చేతులమీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ.రహీం మాట్లాడుతూ నాపై నమ్మకంతో పార్టీ ఇన్చార్జి బాధ్యతలను అప్పగించిన చంద్రబాబు నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

అనుమతులు లేకుండా మట్టి తరలింపు

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కల్లెడ ఊరచెరువు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నారు. హిటాచీ, ట్రాక్టర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తున్నా అధికారుల పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పనులకు ఉపయోగిస్తున్నామని చెబుతూ మట్టిని ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలంలో గోతులలోకి నీరు రావడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలుపోతున్నాయని విచారం వ్యక్తం చేశారు. రెవెన్యూ, మైనింగ్ ఆఫీసర్ల పర్మిషన్ లేకుండానే ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపట్టిసొమ్ము చేసుకుంటున్నారని అధికారులు వెంటనే మట్టి దందాను నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సకల సౌకర్యాలతో సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య









నవతెలంగాణ-శాయంపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, వందలాదిగా గురుకుల పాఠశాలలతో నిరుపేదలకు ఉచితవిద్యనందిస్తూ విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని వరంగల్ జిల్లా జెడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని గట్ల కానిపర్తి, హుస్సేన్‌పల్లి, తహరాపూర్ గ్రామాల్లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని విద్యాదినోత్సవం కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్‌పర్సన్ పాల్గొన్నారు. గట్ల కానిపర్తిలో జెడ్పీనిధులు రూ.12.60 లక్షల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను, డిజిటల్ క్లాస్ రూమ్స్‌ని, ఐఎఫ్పి ప్యానెల్స్ ను, హుస్సేన్ పల్లి లో మనఊరు-మనబడి కార్యక్రమంలో చేసిన అభివృద్ధి పనులను, కేజీబీవీలో ఇంటర్మీడియట్ తరగతి గదులను ఆమె ప్రారంభించారు.అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్, నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లతాలక్ష్మారెడ్డి, పార్టీమండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు మొహిబొద్దిన్, సర్పంచులు బొమ్మకంటి సాంబయ్య, రజిత శ్రీనివాస్, బైరి శ్రీనివాస్, ఎంపిటిసి బత్తిని రజనిసత్యం, జిసిఈఓ సునీత, స్పెషలాఫీసర్ మాధవి, హెచ్ఎం బండారి మధు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : ప్రభుత్వ పాఠశాలల్లోనే పలు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మండల నోడల్ అధికారి లింగారెడ్డి తెలిపారు.విద్యా దినోత్సవం సందర్భంగా జెడ్పీఎస్ఎస్ చౌటపల్లి పాఠశాలలో జాతీయ జెండాను ఎగుర వేసి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, నోట్‌బుక్స్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శెట్టి సోమయ్య, హరీష్, ఫ్లోరెన్స్, శ్రీలత, బిక్షపతి, శ్రీనివాస్,ఎండీ.మజార్,లింగమూర్తి పాల్గొన్నారు. మండలంలోని దౌలత్‌నగర్ యూపీఎస్‌లో సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు,జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు అన్నారు. మంగళవారం పర్వతగిరి జెడ్పీహెచ్ఎస్, పీఎస్, కస్తూర్బా గాంధీ విద్యాలయం. మోడల్ స్కూల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్య దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ యూనిఫాం మరియు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర,ఉపసర్పంచ్ రంగు జనార్థన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షలు రంగు కుమార్, వార్డు సభ్యులు చీదురు రజిత, కంటేం ఏకాంతం, ఎస్ఎమ్ సి చైర్మన్ రాజేందర్, తీగల వీర స్వామి, హెచ్ఎంలు జలీల్, చంద్రమౌళి,నాజియా సల్మా, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

కష్టపడి చదివేతే ఉజ్వల భవిష్యత్తు : చెన్నం మధు కార్పొరేటర్

హనుమకొండ చౌరస్తా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల వేడుకల్లో భాగంగా విద్యా దినోత్సవం ప్రభుత్వ మర్కాజి పాఠశాలలో హెచ్ఎం ఉమ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు స్కూల్ యూనిఫామ్‌లు అందించారు. అనంతరం మధు మాట్లాడుతూ ఈ పాఠశాలను ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ దత్తత తీసుకున్న నుండి నేటి వరకు అనేక రకాల మార్పులు చోటుచేసుకుని ముందుకు సాగుతోంది. ఈరోజు నుంచి పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని రాగి జావా కార్యక్రమాన్ని ప్రారంభించి మధ్యాహ్న భోజనం దగ్గరికి వెళ్లి తనిఖీ నిర్వహించి ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని పలుసూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ధర్మయ్య, అన్వర్, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా విద్యా దినోత్సవం

సుబేదారి : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఎంబీఏ విభాగంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్నఐలయ్య మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో భాషా సంస్కృతి నిర్లక్ష్యానికి గురైందన్నారు, నూతన విద్యా విధానం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడంలో ముందుందని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. ప్రధానంగా విద్యా బోధన విధానంలో ఈ తరగతి బోధన విధానం అమల్లోకి వచ్చిందని దీని ద్వారా విద్యార్థికి తరగతి గదిలో ప్రాక్టికల్ బోధన విధానం ఉంటుందన్నారు. కేవలం తరగతి గది బోధనే కాకుండా విద్యార్థికి సామాజిక సేవా కార్యక్రమాలు,మానవవిలువలు పెంపొందించే దిశగా కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, స్టాఫ్ క్లబ్ చైర్మన్ డాక్టర్ కర్ణాకర్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శేషు, డాక్టర్ సదాశివ్, డాక్టర్ చిర్ర రాజు, విద్యార్థులు ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించడమే సీఎం లక్ష్యం

దామెర : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో డిజిటల్ తరగతులను ఎంపీపీ కాగితాల శంకర్ మంళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యా దినోత్సవాన డిజిటల్ తరగతులు ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కషి చేస్తున్నారని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఎస్.యాదగిరి, సర్పంచ్ సరోజన, జెడ్పీటీసీ కల్పనా కృష్ణమూర్తి, వైస్ఎంపీపీ జాకీఆలీ, ఎంపీడీవో రవీందర్,ఎంపీటీసీ రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల సంస్కరణలు : అరూరి

ఐనవోలు : దేశంలోకెల్లా అత్యధిక గురుకుల విద్యాలయాలు కలిగిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఐనవోలు మండలంలో రూ.2.76 కోట్లతో నిర్మించిన కస్తూరిబా గాంధీ పాఠశాల భవనాన్ని ప్రారంభించి రూ.2.36 కోట్లతో నిర్మించనున్న కస్తూరిబా గాంధీ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల ఫలితంగా రాష్ట్రంలో విద్యవ్యవస్థలో మంచి ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, మండల ప్రజా ప్రతినిధులు, విద్యా శాఖ అధికారులు, నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎంపీఎస్ ఉడుతగూడెంలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఉదయం ర్యాలీ తీసి, పతాకావిష్కరణ అనంతరం గ్రామ కార్యదర్శి దీపికను, ఉపాధ్యాయురాలు ప్రతికంఠం ఉమాదేవిని సన్మానించడం జరిగింది. తర్వాత తెలంగాణ వచ్చిననాటినుండి నేటివరకు జరిగిన అంశాలను హెచ్ఎం సిహెచ్. లింగారావు వివరించారు. తరువాత ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యా ర్థులకు బహుమతులు ప్రధానంచేశారు. ఆదేవిధంగా ఉచిత పాఠ్యపుస్తకములు, ఏకరూప దుస్తులను సర్పంచ్ బరిగెలఆరోగ్యం, పంచాయతీ కార్యదర్శి దీపిక లచే పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కొండేటి ప్రణీ త, ఆయా బరిగెలరాధిక, వార్డు మెంబర్లు లలిత, చిదురాల మమత, తల్లిదండ్రు లు ఇల్లందులరాజు, యాకర ప్రియాంక, దాట్ల రాధిక, ఆకుల పెళ్లి రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలోని పురవిధులగుండా ప్లకార్డ్స్‌తో విద్య ఆవశ్యకత ను తెలిపే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ఎం మనోహర్ నాయక్, రాజేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్‌లు బాడీసీ సంపత్, మేకల రవిందర్, వార్డుసభ్యులు కొమురయ్య యాదవ్ తదితరులు హాజరయ్యారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య : మామిండ్ల రాజు, కార్పొరేటర్

హనుమకొండ : ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని గ్రేటర్ వరంగల్ 31 కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. మంగళవారం ప్రభుత్వం ఉన్నత పాఠశాల శాయంపేట (జాగిర్)లో జరిగిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల విద్య దినోత్సవం సందర్భంగా మన ఊరు మనబడి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మామిండ్ల రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా సర్కారు పాఠశాలల రూపుదిద్దుకున్నాయని ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియంలో బోధన బోధించడంతో చాలా మంది తల్లిదండ్రులు సర్కారు బడుల వైపు ముగ్గు చూపుతున్నారన్నారు. న్యూ శాయంపేట పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా విద్యను అందిస్తున్న పాఠశాల అధ్యాపకులను అభినందించారు.అనంతరం విద్యార్థులకు స్టడీమెటీరియల్ యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్ఎం.స్వామి, ఎస్ఎంసీ చైర్మన్ జూపాక రమేష్, ఎస్‌డీసీ చైర్మన్ గుండు సదానందం,ఉపాధ్యాయులు రవీందర్ రాజు, పుష్పలత, భాస్కర్, మల్లేశ్వరి చంద్రమోహన్, ఉపేందర్,కిరణ్ చిన్న పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే పెద్ది

ఖానాపురం : తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సీఎం కేసీఆర్ కషితో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఏర్పాటు చేసుకున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యా దినోత్సవాన్ని మండలంలోని కొత్తూరు పాఠశాలలో ఏర్పాటు చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 43 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన నూతన పాఠశాలను ఎమ్మెల్యే చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ ప్రత్యేక కృషితో పేదలు అందరూ గొప్ప చదువులు అవలంబించాలని ఆకాంక్షతో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం లో 103 పాఠశాలలను మొదటి దశగా ఎంచుకొని పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. పనులు పూర్తి చేసుకున్న పాఠశాలలు ప్రైవేటు దీటుగా ఉండి విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉన్నాయని అన్నారు. 103 పాఠశాలల అభివద్ధి కొరకై ముఖ్యమంత్రి రూ.25 కోట్లు గత సంవత్సరానికి మంజూరు చేశారన్నారు. అన్ని కులాల వారికి ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.అనంతరం రాగి జావను విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, జడ్పీటిసి బత్తిని సప్న శ్రీనివాస్, సర్పంచ్ భూసరమా అశోక్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నర్సయ్య, ఎంపీడీవో సుమన వాణి, పంచాయతి కార్యదర్శి పులి స్రవంతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ ప్రారంభం

వేలేరు : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాలలో బాగంగా మంగళవారం విద్యాదినోత్సవాన్ని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్ఎంలు జాతీయజండాను ఎగురవేశారు. కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచులఫోరం మండల అధ్యక్షులు వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, నోటు పుస్తకాల శాశ్వత దాత మాడిశెట్టి సంపత్ కుమార్, హెచ్ఎం నాగకుమారితో కలిసి విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.అటెండర్ అంకుశావలి కషితో ఏర్పాటు చేసిన విరాళాల పెట్టెను తెరవడంతో దాదాపు రూ.10 వేలు వచ్చాయని ఆ నిధులను తల్లి లేక తండ్రి లేని పిల్లల అవసరాలకు ఉపయోగిస్తామన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ చేసారు. అనంతరం ఉపాధ్యాయులు అతిథులను, దాతలను సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్ ఎర్రబెల్లిలో....

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రబెల్లిలో హెచ్ ఎం ఏ మాదవి అధ్యక్షతన విద్యా దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జరిపిన సమావేశంలో 2022 -23 విద్యా సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులు మాలోతు తిరుపతి, ఎల పూజలకు ఎర్రబెల్లి గ్రామానికి చెందిన తెలుగు పండిట్ అల్లం నర్సయ్య తమ తండ్రిగారైన కీర్తిశేషులు అల్లం యాదగిరి స్మారకార్థం రూ.3 వేలు, రూ.2వేల చొప్పున అందించారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ గూడ కవితా రాజకుమార్, ఉప సర్పంచ్ అల్లం సతీష్, వార్డ్ మెంబర్లు విద్యా కమిటీ చైర్మన్ మాచర్ల రమాదేవి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెక్కొండ : తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జూన్ 20 నాడు తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి విద్యా వ్యవస్థలో వచ్చిన గుణాత్మక, పరిమాణాత్మక మార్పులను, అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ ప్రతి విద్యా సంస్థలో పతాక వందనం కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ సహకారంతో సుమారు రూ.10 లక్షల వ్యయంతో కూడిన డిజిటల్ విద్యాబోధనకు అవసరమైన పరికరాలు 3 డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేశారు అలాగే స్కూల్ పిల్లలకి యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీపీ, పిఎసిఎస్ చైర్మన్,జెడ్పీటిసి, సర్పంచ్, మాజీ సొసైటీ చైర్మన్, ఎస్ఎంసి స్కూల్ చైర్మన్, మాజీ స్కూల్ చైర్మన్, హెచ్ఎంలు, మనఊరు మనబడి ఏఈ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన వీధుల్లో విద్యార్థుల ర్యాలీ

శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత బాలుర, బాలికల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మనవహారం చేపట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం లు వెంకటేశ్వరరావు, సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. జిల్లాస్థాయి ఉత్తమ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అవార్డు వలపదాసు వెంకటరమణ కు రావడంతో ఆయనను శాలువాతో ఉపాధ్యాయ బందం సత్కరించారు. అనంతరం విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ విద్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని మౌలిక వసతులతో ముస్తాబైన పాఠశాలలను ప్రారంభించారు. మండలంలోని రేలకుంట గ్రామంలో నూతన హంగులతో మౌలిక వసతులతో ముస్తాబైన ఎంపీపీఎస్ పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటుపాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పడ్డాయని, సకలసౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన మన రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందని, డిజిటల్ క్లాస్ రూమ్స్ నూతన ఫర్నిచర్ తో ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ కల ఏర్పడిందని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, మధ్యాహ్న భోజనము, రాగిజావ, పౌష్టికరమైన ఆహారం అందిస్తుందని కొనియాడారు. ఉన్నతమైన విద్య అందరికీ ఉచితంగా అందాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, ఎంఈఓ చదువుల సత్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ చట్టపల్లి మురళీధర్ రావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సర్పంచులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల డైరెక్టర్లు, ఎంపీటీసీలు, మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం విద్య దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్దిస్వప్న పాల్గొని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన విద్య దినోత్సవంలో జెడ్పీఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ ఉడుగుల సునీత ప్రవీణ్ గౌడ్ పాల్గొని గ్రామంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించారు.అనంతరంఉన్నత పాఠశాలలోడిజిటల్ తరగతు లను ప్రారంభించి ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్య క్రమంలో స్థానిక సర్పంచ్ నానెబోయిన రాజారం, ఎంపీటీసీ జన్ను జయరావు, హెచ్ఎం రామస్వామి, కేజీబీవి స్పెషల్‌ఆఫీసర్ సునీత, ఎమ్మార్వో దూలం మం జుల, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంఈఓ చదువుల సత్యనారాయణ, పంచా యతీ కార్యదర్శి ధర్మేందర్, విద్యాకమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులు,గందె శ్రీనివాస్, మోహన్ రెడ్డి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పరకాల : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విద్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ కళాశాల ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 9 ఏళ్ల తెలంగాణపాలనలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. నిరుపేద విద్యాభివద్ధి ప్రభుత్వం అందిస్తున్న ఘనత దేశంలో ఏ రాష్ట్రంలో లేదని అన్నారు. అనంతరం విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకు బందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.















పరకాలలో టీడీపీ జెండా ఎగురవేస్తాం : గన్నోజు

నవతెలంగాణ-ఆత్మకూర్

పరకాలలో రాబోయే ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పరకాల నియోజకవర్గ ఇంచార్జి గన్నోజు శ్రీనివాసాచారి అన్నారు. మంగళవారం మండలంలోని అక్కంపేటకు చెందిన పిల్లి రమణ ఆధ్వర్యంలో 30 మంది కార్యకర్తలు టీడీపీలో చేరగా వారందరికీ శ్రీనివాసాచారి పార్టీ కండువా కప్పి స్వాగతించి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి ,ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియచేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న అక్రమాలను వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గ ప్రజలు టీడీపీకి పట్టంకడతారని అయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.



టిడిపి నియోజకవర్గ ఇన్చార్జిగా పుట్ట రజనీకాంత్

నవతెలంగాణ-ధర్మసాగర్



తెలుగు దేశం పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ (కో-ఆర్డినేటర్‌గా)పుట్ట రజినీకాంత్ నియమించినట్లు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పుట్ట రజనీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, గట్టు ప్రసాద్ బాబు, ముంజ వెంకటరమణ గారికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన పార్టీ బాధ్యులందరికీ హదయపూర్వక కృ తజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నియంతృత్వ పాలనకు ప్రజలు విసిగి వేశారుతున్నారని అన్నారు. ఈ తరుణంలో నియోజకవర్గ ప్రజలందరినీ మమేకం చేసి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి నా వంతు కషి చేస్తానని హామీ ఈ సందర్భంగా ఇచ్చారు.

ఆరోపణలు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా

పర్వతగిరి జెడ్పీటీసీ బానోతు సింగులాల్

నవతెలంగాణ-పర్వతగిరి



భూమిని కబ్జా చేసినట్లు నిరూపిస్తే జెడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి,రాజకీయ సన్యాసం తీసుకుంటానని పర్వత గిరి జడ్పీటిసి బానోతు సింగులాల్ అన్నారు.మండలంలోని తూర్పు తండాలో మంగళవా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నా పై వస్తున్న ఆరోపణలు కేవలం కుట్ర పూరితమని, నా అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొంతమంది తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నాకు తూర్పు తండా లో గుంట భూమి కూడా లేదని,ఒక సొంత ఇల్లు మాత్రమే వుందన్నారు.తన తమ్ముడు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తూ హైదరాబాద్ లోని ప్లాట్ అమ్మి ఇక్కడ వ్యవసాయ భూమిని కొన్నప్పటికి తిరిగి ఆభూమిని కావాలని తిరుగబడుతున్నారని చెప్పారు. తండాలో మా కుటుంబం పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసిన వారే భూమి కబ్జాలకు పాల్పడుతున్నట్లు తన దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వేలేరు

బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్, శ్రీ పోతన గోశాల అధ్యక్షుడు లావుడియా దేవేందర్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సంబంధిత శాఖలను ఆదేశించడం ద్వారా చిత్తశుద్ధితో సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం, జిల్లా పరిపాలకులను అభ్యర్థిస్తున్నామన్నారు. బక్రీద్ పండుగకు కనీసం ముప్పై రోజుల ముందుగానే ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కమలేష్ దాస్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

యోగతో ఆరోగ్యంగా జీవిద్దాం

నవతెలంగాణ-మట్టెవాడ

అంతర్జాతీయ యోగా దినోత్సవన్నీ పురస్కరించుకొని వికాస తరంగిణి ఆధ్వర్యంలో హనుమకొండ నగరంలోని ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల మైదానంలో ఈనెల 21న బుధవారం ఉదయం 7గంటల నుండి 9 గంటల వరకు యోగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని యోగనిర్వహకులు అధ్యక్షులు డాక్టర్ బొచ్చు రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు చాడ సుభాష్‌రెడ్డి, సెక్రటరీ పాకాల దయాకర్‌రెడ్డి, పాకాల తనుజ,ఉమాదేవి, తిరుమలరావు, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు. ఐఎంఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరపత్రాలను ఆవిష్కరించారు.

అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం



నవతెలంగాణ-బయ్యారం

పెద్ద చెరువులోకి సీతారామ ప్రాజెక్టు నీటిని అనుసంధానం చేయాలని, బయ్యారం చెరువు కాలువలు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని, బీఎస్ గుప్తా (తులారం) ప్రాజెక్టు కాలువలు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరుతూ ఈ నెల 21వ తారీఖున మండల కేంద్రంలోని కమ్మ ఫంక్షన్ హాల్‌లో పై అంశాల మీద చర్చించటానికి అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధులు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి రైతు సోదరులందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

తహసీల్దార్‌ను కలిసిన ఎంపీటీసీ మసూద్



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలో మండల రెవెన్యూ అధికారిగా వచ్చినటువంటి అధికారి గంగాభవానిని మండల పరిషత్ ప్రతిపక్ష నాయకులు ఆలింపూర్ ఎంపిటిసి మహమ్మద్ మసూద్ మర్యాదపూర్వకంగా కలిశారు. కుల వృత్తుల వారి రుణాల కోసం అప్లై చేసుకున్నటువంటి వారి ఆదాయ, కుల, ధృవీకరణ సర్టిఫికెట్లను తొందరగా అందించాలని, అదేవిధంగా కులవృత్తుల వారికి లోన్లు అప్లై చేసుకోవడానికి ఈ రోజే చివరి తేదీగా ప్రకటించినప్పటికీ గడువు పెంచాలని కోరారు. వీరితోపాటు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, మండల్ మైనార్టీ నాయకులు నజీర్, షరీఫ్, మండల్ ఎస్సీ సెల్ నాయకులు పాకాల కనకయ్యలు తదితరులు పాల్గొన్నారు.

కనుమరుగైన కవిత్వాలను గ్రంథాలయాలు అందిస్తున్నాయి

జిల్లా గ్రంథాలయ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు



నవతెలంగాణ-మహబూబాబాద్

కవులు కనుమరుగైపోయిన వారి కవిత్వాలను గ్రంథాలయాలు అందిస్తున్నాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో విద్యా దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తెలంగాణ తల్లి, సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు కవులు, కళాకారులు కాల గమనంలో కనుమరుగైన వారి వచన, రచన సౌరభాన్ని నిత్య నూతనంగా ప్రజలకు మంచి పెట్టడంలో పౌర గ్రంథాలయాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులందరూ తమ రచనల్లోని కవిత్వం, పద్యరత్నాలను గానం చేశారు. పాల్గొన్న కవులందరిని చైర్మన్ శాలువా ప్రశంసా పత్రాలతో సత్కరించారు. అనంతరం లైబ్రరీలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను కవులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకమండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ద సైదులు, లైబ్రేరియన్ జి.విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, జికె.కృష్ణ పాల్గొన్నారు.

కేసముద్రం మండల మేరు సంఘం కమిటీఎన్నిక

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రంలో జరిగిన మేరుకుల సంఘం సమావేశంలో కేసముద్రం మండల మేరు సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ఎన్నికల ఇంచార్జ్, జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ సోమ కోటేశ్వరరావు, కో-కన్వీనర్ అడప మల్లికార్జున్, కో-ఇంచార్జ్ కీర్తి నాగయ్య మంగళవారం ఎన్నిక నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల ఇంచార్జ్ సోమ కోటేశ్వర రావు మాట్లాడుతూ మేరు కులస్తులు కుట్టు మిషన్‌ను తమ జీవనాధారంగా చేసుకొని కుటుంబాలను పోషించుకుంటున్నారని, రెడీమేడ్ దుస్తుల రాకతో దుర్భర జీవితాలను గడుపుతున్నారని, దుస్తులు కుట్టు తున్నప్పుడు కంటి జబ్బులకు గురవుతున్నారని, అందుకే 50 సంవత్సరాలు ఉన్న మేరు కులస్తులకు ప్రభుత్వం ఆసరా పింఛన్‌లు అందించాలని, ప్రతి మేరు కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్‌లు ఇవ్వాలని, అలాగే ప్రభుత్వ స్కూల్లో ఏకరూప దుస్తులు కుట్టే పనిని ఆయా మండలాలలోని మేరు సంఘాలకే ఇవ్వాలని, జిల్లాలోని ప్రతి మండలంలో మేరు కమ్యూనిటీ భవనం కట్టుకొనుటకుగాను ప్రభుత్వం 20 లక్షలు మంజూరు చేసి, ప్రభుత్వ భూమిని కేటాయించాలని, మేరు కులస్తులను బీసీ డి నుండి బీసీ ఏ లోనికి మార్చాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, టైలర్ షాపులకు ఉచిత కరెంట్‌తో పాటు, ప్రభుత్వం చేపట్టిన లక్ష రూపాయల సబ్సిడీ పథకాన్ని మేరు కులస్తులకు అందరికీ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేసముద్రం మండల మేరు సంఘం అధ్యక్షులు రాయబారపు హరికిషన్, ప్రధాన కార్యదర్శి అడప రాజు, కోశాధికారి వెన్నుబిక్షపతి, ఉపాధ్యక్షులు కీర్తి కుమారస్వామి, శీలం లింగమూర్తి, రామగిరి శ్రీకాంత్, గట్ల బిక్షపతి, అడప రమేష్, కార్యదర్శులుగా రాయబారపు సురేందర్, సోమ రాజేష్, కీర్తి రమేష్, సంగ రవి, కీర్తి వెంకటేశ్వర్లు, నిర్వాహక కార్యదర్శులుగా వెన్ను శ్రీరాములు, రామగిరి వెంకన్న, రామగిరి శ్రీనివాస్, కీర్తి సమ్మయ్య, వెన్ను ఎల్లయ్యలను ఏక గ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది.

మండలంలో ఘనంగా విద్యా దినోత్సవం



నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ఘనంగా విద్యా దినోత్సవ నిర్వహించారు. జెడ్పీఎస్ బాలికల హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, జెడ్పిఎస్ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కాంతారావు, మాత్మ గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ శ్వేత, తీగలవేణి జెడ్పీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, అయోధ్యపురం జెడ్పీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, ముచ్చర్ల జెడ్పీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సోనాన్ బి, ట్రైబల్ వెల్ఫేర్ సీతానాగారం, మట్టెవాడ, గూడూర్ బాలికల, బాలుర, ప్రధానోపాధ్యాయులు గాంగు, శ్యామల, సాయిబాబా,రాములు, బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మమత, దామరవంచ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ముత్తయ్యలు, వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జెడ్పీఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, పాఠశాల యూనిఫాంలను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. వేరువేరుగా జరిగిన జెడ్పిటిఎస్ బాలుర డిజిటల్ తరగతులను జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి కాసిం, జడ్పిటిసి సుచిత్ర, ఎంపీటీసీ కత్తి స్వామి, గూడూరు సర్పంచ్ రమేష్, ఎంపీడీవో రోజా రాణి, ఎంపీటీసీ సభ్యులు నూకల రాధిక సురేందర్ ప్రారంభించారు.

డిజిటల్ తరగతులు ప్రారంభం...

దశాబ్ది ఉత్సవాల్లో విద్యా దినోత్సవ సందర్భంగా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో డిజిటల్ తరగతిలను జెడ్పిటిసి సుచిత్ర, ఎంపీడీవో రోజారాణి, గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత డిజిటల్ తరగతులను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులకు టెస్ట్‌బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, అందజేశారు. పదవ తరగతిలో మండల్ టాపర్ ధరావత్ చందనను సన్మానించారు. జెడ్పిటిసి సుచిత్ర మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించాలని లక్ష్యంతో చదివి మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

మర్రిమిట్టలో డాక్టర్ మురళీ నాయక్ ప్రచారం



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్ మంగళవారం పర్యటించి ప్రజలతో మమేకమయ్యారు. రానున్నది కాంగ్రెస్ పార్టీని అని కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల కష్టాలు తీరుతాయని ఎన్నికల మేనిఫెస్టో సంబంధించిన కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను దగా చేస్తుందని,గుణపాఠం చెప్పవలసిన బాధ్యత ప్రజలకు ఉందని సూచించారు. కెసిఆర్ ప్రభుత్వ విధానాల వల్ల ఎంతోమంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, పేద ప్రజలకు న్యాయం జరగాలంటే తప్పక రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అవకాశం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, మండల సీనియర్ నాయకులు పూజారి శంకర్, చీకటి శ్రీనివాస్,దామరవంచ ఎంపీటీసీ నూనవత్ స్వాతి-రవి, గడిల రమేష్, మాజీ సర్పంచ్ వాగ్యా గూడూరు మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడుహెచ్.శివ వివిధ గ్రామాల అధ్యక్షులు కిషన్‌రెడ్డి, ముత్యం లక్ష్మీ నారాయణ, వీరస్వామి, బోజు,రాజబాబు, ఈరు, ఎర్రయ్య, నాగయ్య రవి, సతీష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న వేంకటేశ్వర్లు



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ వారు ఈ నెల 19న రవీంద్రభారతి హైదరాబాద్‌లో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీ యొక్క బృహత్ పల్లె ప్రకృతి హరిత వనంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి, పర్యావరణ రక్షణ, పచ్చదనం పెంచినందుకు రామచంద్రాపురం గ్రామ పంచాయతీకి ఉత్తమ సర్పంచ్‌గా పోలెబోయిన వెంకటేశ్వర్లు, ఉత్తమ సెక్రటరీగా జె.రామస్వామిని, అటవీ శాఖ మంత్రి, హోం శాఖ మంత్రి చేతుల మీదుగా స్టేట్ అవార్డు తీసుకోవడం జరిగింది. జిల్లా మొత్తంలో మండలంలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీకి ఈ అవార్డు వచ్చినందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈఅవార్డు రావడానికి ఎంతో కృషి చేసి ఎప్పటికప్పుడు పనితీరు పరిశీలించి, వెనుదన్నుగా ఉంటూ, వారిని నడిపించిన వారి వెంట ఉండి ఈ అవార్డు రావటానికి ఎంతగానో కృషి చేసిన ఎంపీడీవోకు, మండల, జిల్లా అధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

పిల్లలకు రీడింగ్ అలవాటు చేయాలి : అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-బచ్చన్నపేట

పిల్లలకు రీడింగ్ అలవాటు చేయాలి అడిషనల్ కలెక్టర్ స్థానికసంస్థలు ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మంగళవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సర్పంచ్ అధ్వర్యంలో కొడవటూరు గ్రామంలో గౌరవ అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రఫుల్ దేశాయ్ పబ్లిక్ రీడింగ్ రూమ్ ప్రారంబించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పిల్లలని ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న వయసు నుండే పుస్తకాలు అలవాటు చేసుకోవాలని తను కూడా చిన్న వయసు నుండి పోటీ పత్రికలు, పుస్తకాలు చదవడం వల్ల యూపీఎస్సీ పరీక్షలకి సహాయ అయింది అని కలెక్టర్ తెలిపారు.కూడ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకి చదవాలని, స్కూల్ పిల్లలని వారంలో కొంత సమయం కేటాయించి లైబ్రరీకి తీసుకురావాలని టీచర్‌ని ఉద్దేశించి చెప్పారు. చైర్మన్ కష్టారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలములో పిల్లలు స్మార్ట్ ఫోన్స్‌కి టాబ్స్‌కి అంకితం కాకుండా పుస్తకాలు పైనా దృష్టి పెట్టాలని విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ కొడవటూరు గ్రామంలో రీడింగ్ రూమ్ ఏర్పాటు చేసిన గ్రంథాలయం వారికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామ పంచాయితీ తరపున ప్రతి రోజు వార్తాపత్రిక వచ్చేలా, మరిన్ని పోటీ పుస్తకాలు తెపించేలా కృషి చేస్తానని, కొడవటూరు అభివృద్ధికి సహకారం అందిస్తున్న అధికారులు కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యడవెల్లి కృష్టారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఎంపీడీవో రఘు రామకృష్ణ, ప్రాథమిక, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం, దశాబ్ది ఉత్సవాలు ప్రత్యేక అధికారి రాజేష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

కలిసి పని చేద్దాం - కాంగ్రెస్‌ను గెలిపిద్దాం

టికెట్ ఆశించి రాజకీయాల్లోకి రాలేదు - వైద్య సహాయానికి అందరికీ అండగా ఉంటా - కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కృష్ణ



నవతెలంగాణ-లింగాలఘనపురం

నియోజకవర్గ అభివృద్ధిని ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పట్టించుకోలేదని ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ ఆరోపించారు. మంగళవారం మండలంలోని కళ్లెం గ్రామాన్ని సందర్శించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి కార్యకర్తలతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఈసారి ఎన్నికల్లో అధికారంలోకి తీసుకొచ్చేందుకుగాను అందరం కలిసి పనిచేయాలని పిలుపు నిచ్చారు. తాను టికెట్ ఆశించి రాజకీయాల్లోకి రాలేదని, ఈ విషయమై తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమన్నారు. టికెట్ ఎవరికి ఇవ్వాలో అంతిమంగా ప్రజలేనిర్ణయించుకుంటారని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎన్నో సమస్యలు తిష్ట వేసుకొని ఉన్నాయని, వీటిని ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.గ్రామంలో 30 మంది నిరుపేద లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్నారని, అరకొర వసతులతో వారు అవస్థలు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిరుపేదలపై కక్షగట్టి ఆ ఇండ్లకు కరెంటు, నీళ్ల రాకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంటే పట్టించుకోకుండా దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. జనగామ నుండి కళ్లెం-జీడికల్ వెళ్లే రహదారి గుంతలు పడి అస్తవ్యస్తంగా ఉందని, ప్రజలు ప్రమాదాలకు గురై చనిపోతున్న విషయాన్ని దశాబ్దాలు గడిచినా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రోడ్డును వెడల్పు చేసి ప్రజలకు సౌకర్యవంతం చేయాలని డాక్టర్ కృష్ణ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటన్నిటిపై స్పందించి ప్రజల తరపున పోరాడటం నిర్మాణాత్మక ప్రతిపక్ష పార్టీ నేతగా తన కర్తవ్యం అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కొంచెం కష్టపడితే స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ దశ దిశ మారిపోతుందన్నారు. బీఆర్ఎస్ అసమర్థ నాయకుల పాలనలో నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందన్నారు. ప్రజలు ఇప్పటికైనా జరిగిన నష్టాన్ని గుర్తించి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, కళ్లెం గ్రామ శాఖ అధ్యక్షులు ముమ్మడి శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ ఏలే మూర్తి, మబ్బు రమేష్, మాజీ ఎంపిటిసి తాటిపాముల రమేష్, వార్డ్ మెంబర్ బాల్య శేఖర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లూరు మల్లయ్య, సీనియర్ నాయకులు ఆరె భాస్కర్, తాటిపాముల శంకరయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు తిప్పాల ప్రసాద్, మండల యూత్ నాయకులు సంపత్, పరమేష్, ప్రెసిడెంట్ నీలం వెంకటేష్, కార్యదర్శి సిరిగిరి వెంకటేష్, యువజన నాయకులు కాసోజ్ హరీష్, ఎండి అలీ తదితరులు పాల్గొన్నారు.

సకల వసతుల సర్కారు విద్య

కోట్లాది రూపాయలతో పాఠశాలలకు కొత్త రూపు - సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు



నవతెలంగాణ-నర్సింహులపేట

మండల కేంద్రంలోని జయపురం పాఠశాలలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలను సుందరంగా అలంకరించడం జరిగింది. అనంతరం గ్రామంలో విద్యార్థులందరితో ర్యాలీ నిర్వహిస్తూ ప్రధాన కూడలిలో నాటక ప్రదర్శన చేస్తూ ర్యాలీని కొనసాగించారు. ప్రధానోపాధ్యాయులు పతాకాన్ని ఆవిష్కరించి పాఠశాలలో గ్రామపెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రాగిణి మేడం మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కార్పొరేట్, ప్రైవేటుకు దీటుగా సకల వసతులతో ముస్తాబైంది. తెలంగాణ సర్కార్ బడుల్లో ఇంగ్లిష్ మీడియం విద్యాబోధనతో పాటు వసతుల కల్పిస్తూ పాఠశాలల దశ మార్చేందుకు శ్రీకారం చుట్టింది.విద్యార్థుల సౌకర్యం కోసం తరగతి గదుల పునరుద్ధరణ, డిజిటల్ పాఠాల బోధన సౌకర్యం, పెయింటింగ్స్, డైనింగ్ హాల్, మినరల్ వాటర్ సౌకర్యం, టాయిలెట్లను నిర్మించారు. మధ్యాహ్న భోజనం వండేందుకు కిచెన్‌ను ఏర్పాటు, పాఠశాలకు కలర్స్, పెయింటింగ్‌తో విద్యార్థుల్లో నూతనోత్సాన్ని నింపుతోంది. ప్రతి ఒక్క విద్యార్థికిప్రభుత్వ పాఠశాలకు రావాలని ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన, రుచికరమైన మధ్యాహ్న భోజనం, రెండు జతల స్కూల్ యూనిఫాం, ఉచిత పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన విద్య బోధన ఆదించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ఇప్పుడు మరింత అభివృద్ధి చెందుతున్నాయని, తల్లిదండ్రులపై ఫీజుల భారం లేకుండా ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందుల యాకన్న మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన భవనాలు.. ప్రహరీలు లేక ఆవరణలో సంచరించే పశువులు, పందులు.. భయంభయంగా చదువులు.. మూత్రశాలలు లేక బాలికల అవస్థలు.. వంట గది లేక మధ్యాహ్న భోజనం వండేందుకు ఇక్కట్లు.. తాగునీటి వసతి లేక తిప్పలు.. విద్యుత్ సౌకర్యం లేక తరగతి గదుల్లో చీకట్లు.. ఇలా నాడు పాలకుల నిర్లక్ష్యం, వసతుల లేమితో కుదేలైన విద్యారంగం,స్వరాష్ట్రంలో బలోపేతమైంది. సీఎం కేసీఆర్ కృషితో జీవం పోసుకున్నది. కోట్లాది రూపాయల నిధులతో సకల వసతులు సమకూర్చుకొని కార్పొరేట్‌కు దీటుగా తయారైంది. 'మన ఊరు- మన బడి'తో ఎవరూ ఊహించనంతగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నది. మరోవైపు ఈ తొమ్మిదేండ్ల కాలంలో పెద్ద ఎత్తున గురుకులాలు, కేజీబీవీలు, ఇంటర్, డిగ్రీ గురుకుల కాలేజీలు ఏర్పాటయ్యాయన్నారు. ఎస్ఎంసి చైర్మన్ రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మనఊరు- మనబడి' సర్కారు బడులను పూర్తిగా మార్చి వేస్తున్నది. పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం కింద జయపురం పాఠశాలలో వచ్చిన మార్పులే నిదర్శనం. 140 మంది విద్యార్థులు ఉన్న ఈ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సుమారు 6 లక్షల నిధులు కేటాయించింది. ఈ నిధులతో బడికి అవసరమైన విద్యుత్తు వైరింగ్ పునరుద్ధరణ, మూత్రశాలల్లో టైల్స్, కార్యాలయ గదితోపాటు పాఠశాలలో ఉన్న ఎనిమిది తరగతి గదులకు మల్టీ రంగులు, పాఠశాల భవనంపై వాటర్ ట్యాంక్, ఒకప్పటి పాఠశాలకు ఇప్పటికి తేడా కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. బడి స్వరూపమే మారిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, వార్డ్ మెంబర్స్, రిటైర్డ్ పిఈటి వీరారెడ్డి, రగోతంరెడ్డి, చెన్నారెడ్డి, అశోక్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం, కాకతీయ యూత్ సభ్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం విజయ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ ర్యాంకు విద్యార్థికి సన్మానం



నవతెలంగాణ-గార్ల

ఇటీవల విడుదలైన జేఈఈ ఫలితాలలో అలిండియా ఎస్టీకేటగిరీలో 142వ ర్యాంకు సాధించిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చదివిన విద్యార్థి బానోత్ ప్రకాశ్‌ను జూ నియర్ కళాశాలలో మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పక్క మండలం అయిన డోర్నకల్ మండలం రాజుతండాకు చెందిన గిరిజన పేద విద్యార్థి ఆకాశ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఆలిండియా కేటగిరీలో ర్యాంకు సాధించి ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు ఆదర్శవంతంగా నిలవడం అభినందనీయం అన్నారు. ఆకాశ్ మరింత పట్టుదలగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, యూత్ సభ్యులు జగదీష్, వాగ్యా, కళాశాల అధ్యాపకులు జోగ్యానాయక్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బీసీ కులాల దరఖాస్తు గడువును పొడగించాలి

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వం బిసిలకు అందజేస్తున్న లక్ష రూపాయల రుణాల దరఖాస్తు తేదీని పోడిగించాలని సిపిఐ మండల కార్యదర్శి జె.వెంకన్న డిమాండ్ చేశారు. బిసి కులాలకు రుణాల దరఖాస్తు తేదీని పొడిగించాలని సిపిఐ అధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపిడివో రవీందర్‌కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసి కులాలకు చెందిన దరఖాస్తుదారులు కులం, ఆదాయం ఇతర ధ్రువపత్రాలు పత్రాలు సర్వర్ సమస్యల కారణంగా ఆలస్యం అవుతుందని ఈ తరుణంలో అనేక మంది లబ్ధి దారులు దరఖాస్తు చేసుకోలేదని ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే దరఖాస్తు గడువుని పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాగం లోకేష్, పి.నాగయ్య, ఎస్. రమేష్, శివ, పురుషోత్తం, దాదేమియా, శంకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సామాజిక బాధ్యత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ సమాజాంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ గుర్తురు సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి, కొమ్మనపల్లి ప్రధానోపాధ్యాయులు రాయిపల్లి యాకయ్య గౌడ్‌లు అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో విద్యా దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ తీసి అనంతరం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను గ్రామస్తులు ఉద్దేశించి వారు మాట్లాడుతూ మన గ్రామలలోని పాఠశాలను పరిరక్షించుకోవడానికి ప్రతి తల్లిదండ్రులు కంకణ బద్ధులు కావాలని ప్రభుత్వ పాఠశాలలో అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వం అందించేటువంటి ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం, ఇంగ్లీష్ మీడియం, ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఉదయం రాగిజావ కూడా ప్రవేశపెడుతుందని ప్రభుత్వ పథకాలను ఎలా ఉపయోగించుకుంటున్నామో ప్రభుత్వ పాఠశాలలో కూడా తల్లిదండ్రులందరూ విద్యార్థులను చేర్పించి వాటిని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరి బాధ్యతగా సహకరించాలని కోరారు బడి మనదిబాధ్యత కూడామనందరిది అన్నారు. మనఊరి బడిని మనమే కాపాడుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తురు ఎంపీటీసీ మెరుగు మాధవి రమేష్ గౌడ్, ఉపాధ్యాయులు చాట్ల దామోదర్, అంగన్వాడి టీచర్ సునిత, ఆయా గమ్మి, కారోబార్ బికు, నెహ్రూ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా సర్వేలు పరిశీలించిన ఆర్డీవో



నవతెలంగాణ-గూడూరు

ఇంటింటా ఓటర్ సర్వేను మహబూబాబాద్ ఆర్డీవో కొమురయ్య పరిశీలించారు. మంగళవారం నాయకపల్లి బోల్లపల్లి గ్రామాలలో చేపడుతున్న ఓటర్ జాబితా సర్వేలు క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఓటర్ జాబితాలో రెండు చోట్ల నమోదైన పేర్లను ఒకటి తొలగించాలని ఆదేశించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్ కుమార్, ఏఎస్‌ఓ సుమలత రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బయ్యారం

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట శాఖ మా జీ అధ్యక్షులు, ఎంపి ఉత్తమ్ కుమర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు ఏంఎ జలిల్, బయ్యారం పార్టీ ప్రచార కార్యదర్శి (ఎంపిటిసి) మోహన్ జీ, నాయకులు బోమ్మకంటి రాంబాబు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు చాట్ల సంపత్, బలసీ, నాగ, శంకర్, కిషన్, ఎంకన్న, మంగు, తరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

తొంగి చూసిన తొలకరి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండలంలో కొన్ని గ్రామాల్లో తొలకరి జల్లులు కురిసాయి. ఒక్కసారిగా వాతావరణం చల్లడంతోసల్లటి గాలులుతో జనమంతా సంతోషంతో సేదిరుతున్నారు. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉండడంతో రైతుల్లో సంతోషం వెల్లి విరుస్తుంది. ఇటీవల కాలంలో రైతులు ఎండు దుక్కిలోనే ప్రతి విత్తనాలు వేయడంతో కురుస్తున్న వర్షాలకు విత్తనాలు మొలకెత్తుతాయని ఆనందపడు తున్నారు. మృగశిర కార్తె చివరి దశలోనైనా వర్షాలు పడడం వల్ల వానలు కాస్త వెనకైనను సాధారణంగానే కాలం అవుతున్నదని రైతులు చర్చించుకుంటున్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని చీటూరు గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మబ్బు కుమార్ తండ్రి మబ్బు ముత్తయ్య మరణించగా వారికుటుంబానికి క్వింటల్ బియ్యము గ్రామధ్యక్షులు అయిల రమేష్, మాజీ ఎంపీటీసీ ఉప్పల్ మధు, ఎంపీటీసీ ఎర్ర సోమలక్ష్మికుమార్ మంగళవారం అందచేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్ర యాదయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ నాకీర్త ఎల్లయ్య, మాజీ అధ్యక్షులు మల్యాపురం సోమయ్య, ఎర్ర ఎల్లయ్య, గొంగల్లశ్రీను, నోముల యాదగిరి, నోముల సోమయ్య, చెవ్వ యాకయ్య, ఎర్ర నాగయ్య, వాతల పరుశరాములు, జాన్ పాషా,మల్యాపురం రవి, శిల్బురం కుమారస్వామి, సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో విలువ పెరుగుతుంది : ప్రిన్సిపల్ కృష్ణవేణి

నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యతో విలువలు పెరుగుతాయని ప్రిన్సిపాల్ కృష్ణవేణి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు విద్యను అందుబాటులో తేవడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అలాగే విద్యా ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించారు. ఇంటర్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గొల్లపల్లి బాపురెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆన్లైన్ క్విజ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు

రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తిరుమల గార్డెన్లో తొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మూడు మండలాలకు సంబంధించిన యువతకు పార్టీ కార్యకర్తలకు రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ యువతకు ఉపయోగపడే పరికరాలను అందజేయడమే లక్ష్యంగా ఈ రాజీవ్ గాంధీ ఆన్లైన్ తీసిన ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షలో 16 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలలోపు యువతి,యువకులు పాల్గొన వచ్చునని, ఈ క్విజ్లో నియోజకవర్గానికి ఒక ఒక మహిళకు స్కూటీ బంపర్ ప్రైజ్‌గా అందజేయడం జరుగుతుందని, లాప్టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌ను ఒకటి, రెండు, మూడవ బహుమతులుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.పదిస్మార్ట్ వాచీలు, 10ఇయర్ ప్యాడ్లు, 10హార్డ్ డ్రైవ్ల,10పవర్ బ్యాంకులు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ బహుమతులు నియోజకవర్గ లెవెల్‌లో ఉంటాయని, ఈ పరీక్షలో టాప్ మహిళలకు సోనియా గాంధీ చేతుల మీదుగా స్కూటీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ తొర్రూరు అధ్యక్షులు హమ్య నాయక్, పెద్ద వంగర మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దసాని సురేష్, రాయపర్తి మండల అధ్యక్షులు, ప్రభాకర్, స్థానిక కౌన్సిలర్ భూసాని రాము, కిసాన్ సెల్ అధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సుంచు, సంతోష్, నాయకులు మేకల కుమార్, నల్లపు రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రీన్‌టాక్స్ పేరిట వాహనదారులపై భారం మోపటం సరికాదు : ముత్తినేని సోమేశ్వర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ప్రభుత్వం హరిత పన్నును పెంచి వాహనదారులపై భారం మోపడం సరికాదని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు తెలిపా రు. మంగళవారం డివిజన్ కేంద్రంలో సోమేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. గతంలో 15 ఏళ్ల జీవితకాలం దాటిన వాహనాలకు నామమాత్రంగా గ్రీన్‌ట్యాక్స్ ఉండేదని, 7 నుంచి 10 ఏళ్లు, 10 నుంచి 12 ఏళ్లు, 12 ఏళ్లు దాటినవి.. ఇలా 3 శ్లాబుల్లో 3 రకాల పన్నులను విధిస్తోందన్నారు. శ్లాబులవారీగా ఆ మొత్తం రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు విధించడం దారుణమన్నారు. ఇంతకాలం గ్రీన్ ట్యాక్స్ నామమాత్రంగా ఉండగా, ఇప్పుడది కూడా భారీగా పెరిగిందని, కానీ ఈ వివరాలను అధికారికంగా వెల్లడించకుండా రవాణాశాఖ గోప్యంగా ఉంచడం సిగ్గుచేటన్నారు. దీనికి సంబంధించిన ఉత్తర్వును కూడా ఆన్‌లైన్‌లో పొందుపరచకుండా జాగ్రత్త పడటం దొడ్డి దారిన డబ్బులు వసూలు చేసేందుకేనని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఖర్చు చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ తరహా దొడ్డిదారి పన్నులు వాహనదారుల నుంచి వసూలు చేస్తున్నారని తెలిపారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు సీఎం ప్రకటించిన పంట నష్ట పరిహారం ఏ ఒక్క రైతుకు అందలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు నేటికీ డబ్బులు జమ కాలేదని పేర్కొన్నారు. బూటకపు హామీలతో రైతులను సీఎం కేసీఆర్ మోసగిస్తున్నాడని తెలిపారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్, బిజెపికి బీ టీంగా మారిందని శరద్ పవార్ లాంటి జాతీయ నేతలు ఆరోపిస్తున్న విషయం వాస్తవమేనని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, కర్ణాటక ఫలితాలు తెలంగాణలోనూ పునరావతం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్, నలమాస సమ్మయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాలక మండలకి ఎమ్మెల్యే అభినందనలు

నవతెలంగాణ-మహబూబాబాద్

దశాబ్ది ఉత్సవాలలో రెండు అవార్డులు పొందిన మానుకోట మున్సిపల్ పాలకమండలి అధికారులను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అభినందించారు. మంగళవారం మున్సిపల్ పాలకమండలి అధికారులు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇదే వరవడిని భవిష్యత్తులో కొనసాగించాలని మున్సిపాలిటీ మరి ఇంకా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ ప్రసన్న రాణి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, వార్డు కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.



విద్యుత్‌శాఖ కార్యాలయంలో అప్పజెప్పాలి

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని మేడారం పరిధిలో బైక్ పై వెళుతుండగా రషీద్ నెంబర్ 56784 నుండి 56800 గల ఒరిజినల్, నకల్ రసీదులు, విద్యుత్ బిల్లు, శాశ్వత రసీదు పుస్తకం పోయిందని ఎవరికైనా ఆయా పుస్తకం దొరికితే విద్యుత్ శాఖ ఆఫీసులో అప్పజెప్పాలని ఎన్పీడీసీఎల్ ఏఈ వేణుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యుత్ బిల్లు పుస్తకం ఎవరికి పనిచేయదని, దీనిపై విద్యుత్‌శాఖ నుండి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసినట్లు తెలిపారు. ఈ విద్యుత్ రసీదు బుక్కు దొరికిన వ్యక్తులు దగ్గరలోని విద్యుత్ శాఖ అధికారులకు గాని, ఇబ్బంది గాని అప్ప చెప్పవలసిందిగా కోరారు. ఈ పుస్తకం దొంగిలించిన వారు చట్టరీత్యా శిక్షార్హులు అవుతారని తెలిపారు.

నేడు మహాదేవపూర్ మండలంలో జెడ్పీ చైర్మన్ల పర్యటన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవ పూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నేడు బుధవారం ఉదయం 9గంటలకు చండీ హెూమం నిర్వహిస్తామని, బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జెడ్పి చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినిరాకేష్ రేపు ఉదయం 10:30 గంటలకు పాల్గొంటున్నారని దేవస్థానం చైర్మన్ లింగం శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



నేడు కుసుమ జగదీష్ సంతాప సభ

సమావేశ సభా స్థలాన్ని బీఆర్ఎస్ ముఖ్య నాయకుల పరిశీలన

నవతెలగాణ - ములుగు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ దశదినకర్మ సందర్భంగా నేడు బుధవారం జరిగే సంతాప సభ సమావేశ స్థలాన్ని సభా ప్రాంగణాన్ని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మంగళవారం పరిశీలించారు. కార్యకర్తలకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుండి తరలివచ్చే నాయకులకు సౌకర్యాలు ఏర్పాటు చేస్తూనే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వచ్చే నాయకులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు, భోజన వసతి, తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ఏటూరునాగారం ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, ఎంపీటీసీల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, మల్లూరు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముకుందం, మంగపేట ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, జిల్లా నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య, మండల సెక్రెటరీ తిరుపతి, నూనె లింగయ్య, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి జీకేలో కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం సింగారం గ్రామం లోని దండేపల్లి జీకేలో మంగళవారం స్థానిక ఎస్సై సుధాకర్ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. మావోయిస్టులకు ఇచ్చట ప్రవేశం లేదని, ప్రస్తుతం ప్రజలకు ప్రభుత్వం నుండి అన్ని రకాల వసతులు లభిస్తున్నాయని తెలిపారు. మావోయిస్టులకు కాలం చెల్లిందని మావోయిస్టులకు ఎవరు సహకరించ వద్దని తెలిపారు. గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తిని సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా ఎండలు విపరీతంగా ఉన్నం దున వడదెబ్బ తగల కుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

వచ్చే నాలుగు నెలలు కష్టపడి పని చేస్తే చాలు.. భూపాలపల్లి లో అత్యధిక మెజారిటీతో గెలుపొందేది మనమేనని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి అర్బన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన పట్టణంలోని 30 వార్డులకు చెందిన ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ జిల్లా ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వచ్చే అన్ని ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని కైవసం చేసుకుంటుందని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనేనని, వచ్చే నాలుగు నెలలు కష్టపడితే భూపాలపల్లిలో అత్యధిక మెజారిటీతో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టించి పని చేసే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ఇచ్చిన హామీలను అమలుపరచడంలో విఫలం చెందిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏం ప్రగతి సాధించారని దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం భూపాలపల్లి అర్బన్ నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీని, పట్టణంలోని 30 వార్డుల కాంగ్రెస్ కమిటీని, వివిధ అనుబంధ సంఘాల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడిగా ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా -.పిప్పాల రాజేందర్, వైస్ ప్రెసిడెంట్లు గా .కన్నెబోయిన వేణుగోపాల్.పొనగంటి శ్రీనివాస్ ,అమరవేణి సంపత్ రావు,బేతిల్లి మధుకర్ రెడ్డి ,గజవెల్లి అర్జున్, ప్రధాన కార్యదర్శులు గా -బడితల స్వామి,.వెన్నపురెడ్డి మహేష్ రెడ్డి,యండి అబ్దుల్ ఖాసిం,గుమ్మస భూమయ్య,శనిగరపు శ్రీనివాస్,కాగితోజు రమణాచారి,బుర్ర అనిల్ గౌడ్,జోరు వెంకటేశ్వర్లు,కంచర్ల సదానందం,నూకలమర్రి గోపి,కావటి నరేష్‌కార్యదర్శిగా కేతిరి సుభాష్‌కోశాధికారిగా -వెంకీ యాదవ్ లతోపాటు వార్డుల నుండి మొత్తం 31మంది మెంబర్లుగా ఉన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంపటి భువన సుందర్, సీనియర్ ముఖ్య నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, పోరిక సమ్మయ్య నాయక్, ఐ ఎన్ టి యు సి నాయకులు జోగ బుచ్చయ్య, పసునూటి రాజేందర్, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.



పటిష్ట చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ ప్రతిపాదించిన ఇసుక రీచ్ లను వాజేడు మండలం 3, వెంకటాపురం మండలం 4, మంగపేట మండలం లో 4 ఇసుక రిచులను తెలంగాణ మైనింగ్ రూల్స్ ప్రకారం డిఎల్ఐసి ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేబిల్ సూచనల ప్రకారం సమయపాలన పాటించాలని, ఇసుక లారీ ఓవర్ లోడ్ అరికట్టుటకు, రాత్రివేళ వాహనాలు రోడ్డు పక్కన పార్కింగ్ వలన యాక్సిడెంట్ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి త్వరితగతిన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఇసుక పర్మిషన్ వివరాలను అటవీ శాఖ వారిని పంపి వారి నుండి క్లియరేన్సు సూచనలు తీసుకోవాలని అయన అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రామాచారి, టిఎస్ఎండిసి పిఒ శ్రీధర్, డివైఈఈ ఇరిగేషన్ భద్రాచలం జె తిరుపతి,కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ విశ్వప్రసాద్, తహసిల్దార్లు శ్రీనివాస్, సర్వర్, సలీం, నాగరాజు, పేస కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివద్ధి సాధ్యం : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-గోవిందరావు పేట



పాఠశాల స్థితిగతులలో కీలక మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతా వరణంలో విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమాన్ని రూపొందించిందని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ అధిత్య అన్నారు. మంగళవారం గోవింద రావుపేట మండలం దుంపిల్లగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో, గోవిందరావు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడిలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటిసి హరిబాబు తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రూ.89 లక్షలతో దుంపిల్లగూడెం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలోని ఆవరణలో ప్రాథమిక పాఠశాల ఇంగ్లీష్ మీడియం అదనపు తరగతి గది, విద్యార్థులు కలిసి భోజనం చేసేందుకు డైనింగ్ హాల్, విద్యాబోధనకై స్మార్ట్ టీవీ మన ఊరు మనబడి కింద అభివృద్ధి చేశామని అన్నారు. గోవిందరావు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డైనింగ్ హాల్, 3 డిజిటల్ తరగతి గదులను ప్రారంభించుకున్నామని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 23,500 విద్యార్థులకు యూనిఫామ్ లు ని అన్నారు. 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు ప్రింటెడ్ వర్క్ బుక్స్, 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు 100శాతం టెక్స్ బుక్స్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున వచ్చాయని అన్నారు. జిల్లాలో 370 పాఠశాలలకు ఫస్ట్ పేజ్‌లో 125 పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టి ప్రారంభించుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందుకు గాను 50 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని అన్నారు. త్రాగునీరు, ప్రహరీగోడ, విద్యుత్ లైట్లు, గ్రీన్ బోర్డులు, మేజర్, మైనర్ రిపేర్ పనులు, డిజిటల్ తరగతులు, ప్రతి తరగతి గదిలో ఫాన్స్ లైటింగ్, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆధునిక టాయిలెట్ల నిర్మాణం, పాఠశాలకు పెయింటింగ్, కిచెన్ షెడ్ నిర్మాణం, విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు మొదలగు పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో ఉన్నత తరగతుల్లో చదివి విద్యార్థులకు విషయ పరిజ్ఞానం సులువుగా అందాలనే ఉద్దేశంతో డిజిటల్ తరగతులను ప్రారంభిస్తున్నామని, హైదరాబాద్, వరంగల్ స్థాయిలో విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సర్వ%శీ%గా సుందరంగా తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులు, గ్రామస్తులపై ఉందని, ప్రభుత్వం సుందరంగా తీర్చిదిద్దిన పాఠశాలను పకడ్బందీగా నిర్వహించాలని, మన ఊరిలోనే పాఠశాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్ రూపొందించి శిక్షణ అందించడం వల్ల గత రెండు సంవత్సరాలు గా మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఈరోజు నుంచి ఉదయం రాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫార్మ్, నోట్, టెక్స్ బుక్స్ లను పంపిణీ చేశారు.ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తూ ప్రైవేటుకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. పిల్లలు చదువుకునే పాఠశాలలో వారి విద్యాభ్యాసం ఏ స్థాయిలో ఉందో పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలన్నారు. దేశంలోనే మిగిలిన రాష్ట్రాలకు వైద్య, సంక్షేమ, విద్యా రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జడ్పీటీసీ హరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను చదువుకునే విధంగా భవనాల ఏర్పాట్లు పూర్తిస్థాయిలో కట్టించడం జరిగిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను మన ఊరు మనబడి కింద అభివృద్ధి చేసుకుంటున్నామని, జిల్లా కలెక్టర్ ఏజెన్సీ ప్రాంతాలలో పాఠశాల భవనాల గుర్తించి, ప్రత్యేక శ్రద్ధ చూపించి త్వరితగతిన పనులు పూర్తి చేయించారని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ నాగ పద్మజ, డిఈఓ పానిని, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ హేమలత, వైస్ ఎంపీపీ స్వప్న లక్ష్మారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బాబర్, దుంపెల్లి గూడెం సర్పంచ్ వాణి రాజు,గోవిందరావుపేట సర్పంచ్ లక్ష్మి, తహసీల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో ప్రవీణ్, ప్రధానోపాధ్యయులు కాంతరావు, అనమెరి, తదితరులు పాల్గొన్నారు.



రమేష్‌కు ఉత్తమ పేరెంట్ అవార్డు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన రాగం రమేష్ కు జిల్లా ఉత్తమ పేరెంట్ అవార్డును భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ దివాకర, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మంగళవారం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవాల్లో భాగంగా ఉత్తమ పేరెంట్ అవార్డు ప్రదానం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా, మండలంలోని అన్ని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో పోషకుల సమావేశాల్లో భాగంగా ఎక్కువ సార్లు సమావేశాలకు హాజరై విద్యార్థులకు ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలని పలుమార్లు కోరడంతో జిల్లా స్థాయిలో ఉత్తమ పేరెంట్ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా తనను జిల్లా స్థాయి ఉత్తమ పేరెంట్ గా ఎంపిక చేసినందుకు జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా విష్ణుమూర్తి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా మండలంలోని మెట్టుపల్లి యుపిఎస్ పాఠశాలకు చెందిన వకుళం విష్ణుమూర్తి ఎంపికయ్యారు. మంగళవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని టేకుమట్ల మండలంలోని కేజీబీవీపీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, డిఈఓ రామ్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

అన్ని మండల కేంద్రాల్లో నిరసన, రాస్తారోకో నిర్వహించాలి : కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ- ములుగు

దశాబ్ది ఉత్సవాల పేరుతో పేరుతో ప్రజా ధనాన్ని దగా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర సర్కారుపై నిరసన తెలియజేస్తూ ములుగు జిల్లాలోని మండల కేంద్రాల్లో రాస్తారోకో నిర్వహించాలని మండల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మంగళవారం పిలుపునిచ్చారు. టీపీసీసీ ఆదేశాల మేరకు, ములుగు ఎమ్మెల్యే సీతక్క సూచనల మేరకు దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఈ నెల 22 న నిరసన తెలియజేస్తూ ములుగు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించాలని మండల అధ్యక్షులకు సూచించారు.

బీజేవైఎం బైక్ యాత్ర

నవతెలంగాణ - ములుగు

భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో కేంద్రంలో బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేండ్ల పాలన పూర్తి చేసుకున్న సంద ర్భంగా మహాజన్ సంపర్క అభియాన్ లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం బైక్ యాత్ర నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా రామరాజ్యంగా పరిపాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం అని అన్నారు. కరోనా పాండమిక్ సమయంలో ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో కుంగివుంటే భారతదేశం మాత్రం ప్రపంచంలో 100కు పైగా దేశాలకు కరోనా వ్యాక్సినేషన్ చేసి ఆ దేశ ప్రజల ను ఆదుకున్న ఘనత నరేంద్ర మోడీదేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి పాలన 9 సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రజలకు ఇచ్చే పథకాల పేర్లతో అవినీతి జరుగుతుందని అన్నారు. ఆదివాసి గిరిజనులకు సంక్షేమం చేసే ఆలోచన కేసీఆర్ కు లేదని అన్నారు. దళిత బంధు పేరుతో బీఆర్ఎస్ లీడర్లు కమిషనర్లకు పాల్పడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి, ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, బాణాల రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జినుకల కష్ణకర్ రావు, ములుగు మండల అధ్యక్షులు ఉమ్మడి రాకేష్ యాదవ్, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతు రెడ్డి రాకేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోయిల కవిరాజు, బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా కిషోర్ నాయక్, జిల్లా కార్యదర్శి గుమ్మడేల్లి లక్ష్మణ్ ,కల్లెపు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో సీతక్క....

తెలంగాణ రాష్ట్ర రెడ్ కో చైర్మన్ వై సతీష్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు



ములుగు ఎమ్మెల్యే దనసరి అనసూయ (సీతక్క) ఓటమి భయం పట్టుకుందని తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం ములుగు జడ్పీ కార్యాలయంలోని సమావేశం అందరంలో స్థానిక జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి తో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ బీఆర్ఎస్‌పై చేస్తున్న ఆరోపణలపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామం, కన్నాయిగూడెం లలో తమ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరలేదని వారిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని చెబుతూ మీడియా ముఖంగా వారిని చూపించారు. జిల్లా పరిషత్ చైర్మన్ అకాల మృతి వల్ల బీఆర్ఎస్ పార్టీ బాధలో ఉంటే దీన్ని ఆసరాగా చేసుకుని దనసరి అనసూయ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ములుగు ప్రజలు రానున్న అసెంబ్లీ స్థానం గురించి ఆలోచిస్తున్నారని ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రజలు గెలిపించనప్పటికీ ములుగు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాను ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించడం కోసం ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఏ పార్టీలోకి వెళ్లరని ఎమ్మెల్యే గా దనసరి అనసూయ గెలిచినప్పటికీ అనంతరం వచ్చిన పార్లమెంటు ఎన్నికల్లో 30 వేల మెజార్టీ ములుగు ప్రజలు ఇచ్చిన విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. సీఎంను విమర్శించే స్థాయి ధనసరి అనసూయకు లేదని హెచ్చరించారు. ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు అని విమర్శించే సీతక్క 14 సంవత్సరాలు కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సాధించాడు అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. 9 సంవత్సరాల అభివద్ధిలో భాగంగా తెలంగాణ రైస్ బౌల్ ఆఫ్ ఇండియా గా మారి దేశానికి ధాన్యాన్ని అందించే అన్నపూర్ణగా మారిందన్నారు. ఒకే సంవత్సరంలో కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో నిర్మాణం చేపట్టి 30 లక్షల ఎకరాలకు నిరందిస్తున్న ఘనత కెసిఆర్‌దని గుర్తుంచుకోవాలన్నారు. మిషన్ కాకతీయ పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ 45వేల చెరువులను పూడికలు తీయడం వలన మండువేసవిలో సైతం చెరువులలో జలకల సంతరించుకుందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు 167 ఉన్న గురుకులాలకు తోడు 844 నూతన గురుకులాల నిర్మాణం చేపట్టి వాటి సంఖ్యను 1001 చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని, ఇలా అన్నిరంగాల్లో కేసీఆర మార్క్ ఉందన్నారు. ఇకనైనా ధనసరి అనసూయ చిల్లర ప్రచారాలు చేయొద్దని రానున్న ఎన్నికలలో ములుగు అసెంబ్లీ స్థానాన్ని పార్టీ శ్రేణులు గెలిపించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ కు బహుమానంగా అందిస్తూ ,దివంగత నేత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ కి ఘన నివాళి అర్పిస్తారన్నారు. బీఆర్ఎస్ లో ఉన్నది రియల్ నాయకులని పార్టీ కోసం ప్రజల కోసం రియల్ గా పనిచేసే నాయకులని ఇక్కడ రీల్ నాయకులు ఎవరు ఉండరని చెబుతూ ఇకపై కేసీఆర్ పై చిల్లర మాటలు మానుకోవాలని దనసరి అనసూయకు విజ్ఞప్తి చేశారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరికా గోవింద్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు మల్క రమేష్,లింగాల రమణారెడ్డి,గై అశోక్,రామాచారి,దగ్గు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బచావో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కోల్ బెల్ట్



తెలంగాణ బచావో యాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతల రాజు భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్ మాట్లాడుతూతెలంగాణ ఉద్యమం ఫలితంగా స్వరాష్ట్రాన్ని సాధించుకున్న నేపద్యంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పాలకులు పోరాట చరిత్రను మరచి, ప్రజా సంక్షేమాన్ని తాకట్టుపెట్టి, కుటుంబ ప్రయోజనాల కోసం అక్రమార్జన కు పాల్పడుతున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న వ్యక్తులను, సంఘాలను, పార్టీలను తప్పుడు కేసులు పెట్టి అణిచి వేసే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అనంతరంతెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య మాట్లాడుతూ 150 మంది తెలంగాణ ఉద్యమకారుల పైన పెట్టిన కేసులను వెంటనే ఉపసరించుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో కుటుంబ పాలన అంతమొందించేవరకు అందరూ ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం చేపట్టిన తెలంగాణ బచావో యాత్రను విజయవంతం చేయాలని, సింగరేణిని కాపాడుకోవాలని కార్మికులకు, ప్రజలకు, మేధావులకు విద్యార్థులకు పిలుపునిచ్చారు. తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం అక్కంపేట నుండి మేడారం వరకు జూన్ 21,22 తేదీలలో నిర్వహించే తెలంగాణ బచావో యాత్రను విజయవంతం సాగుతుందని, యాత్రలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 22న ఉదయం 6 గంట లకు కేటీకే-5 ఇంక్లైన్ గనిని సందర్శించి కార్మిక హక్కుల కోసం, సింగరేణి మనుగడ కోసం ప్రొఫెసర్ కోదండరాం ప్రసంగిస్తారని వివరించారు. అనంతరం ఓసి టు చుట్టుపక్క గ్రామాలను సందర్శిస్తారని తదనంతరం భూపాలపల్లి నుండి ఈ యాత్ర ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో మేడారంలో యాత్ర ముగియనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నామాల శ్రీనివాస్, చంద్రగిరి శంకర్, యుగెంధర్, పోతుల నరసన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పుల్లయ్య ఆశయాలను కొనసాగించాలి..

ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గాదె పుల్లయ్య సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ యూనియన్ లో పనిచేసే కార్మికులకు చేసిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో కామ్రేడ్ గాదె పుల్లయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఏఐటీయూసీ కార్యాలయంలో ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా గాదె పుల్లయ్య చిత్రపటానికి పుల్లయ్య సతీమణి కళావతి, కుమారుడు విష్ణు, కోడలు సాయి సుధా, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, పూలమాలలు వేసి కార్మికులంతా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ పుల్లయ్య కార్మిక ఉద్యమంలో అనేక కార్మిక సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం గాదె పుల్లయ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతు అకాల మరణం చెందాడని రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో వర్ధంతి జరుపుకోవడం జరుగుతుందన్నారు. గాదె పుల్లయ్య చేసిన సేవలు నేటి కార్మిక లోకానికి ఆదర్శ నియమని ఆయన మన మధ్యలో లేకపోయినా ఆయన ఆశయాలను కొనసాగించడమే అతనికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, బ్రాంచ్ మెంబర్స్ జి శ్రీనివాస్, ఎం విజేందర్, ఆసిఫ్ పాషా, జీ తిరుపతి, ఎం శ్రీనివాస్, పి శ్రీనివాస్, తాళ్ల పోశం, సుమారు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో గ్రామాల అభివద్ధే సీఎం లక్ష్యం

నవతెలంగాణ-చిట్యాల

అన్ని రంగాల్లో గ్రామాలను అభివృద్ధి పరచడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని, విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థులకు ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జడలు పేట గ్రామంలో పౌర పఠన కేంద్రం ను ప్రారంభించారు. జడలపేట గ్రామంలో విద్యార్థుల కొరకు భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా నూతనంగా భవన నిర్మాణం చేసి ఏర్పాటు చేసిన పౌర పఠన కేంద్రంను కలెక్టర్ భవేష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ దివాకరతో కలిసి ప్రారంభించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేటి విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొనిమన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన అధనపు తరగతి గదులను, ఫర్నీచర్ డిజిటల్ క్లాస్ రూం ప్రారభించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు రాగి జావ పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఎంపీపీ దావు వినోదా వీర రెడ్డి జెడ్పిటిసి గొర్రె సాగర్ మండల అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య, సర్పంచ్ కామెడీ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు మన్యం శ్రీనివాస్, మడికొండ రవీందర్రావు నాయకులు తవటం నవీన్, చిట్యాల సర్పంచ్ పూర్ణచంద్రరావు పి రవీందర్ జి రవీందర్ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీ గురుకుల కళాశాలలో ఘనంగా తెలంగాణ విద్యా దినోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో తెలంగాణ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అల్పసంఖ్యాక వర్గాల అధికారిని బుర్ర సునీత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో కల్పించిన సౌకర్యాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు విద్యార్థులు ఎదగాలని అన్నారు. టేమ్రిస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త టి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలలో సత్తా చాటే విధంగా సన్నద్ధం కావాలని అన్నారు. టెమ్రీస్ వరంగల్ జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ రుహీన మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, కాస్మోటిక్ కిట్స్, ప్లేట్లు, గ్లాసులు, దుప్పట్లు మరియు షూస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.వెంకటేశ్వర్లు, టేమ్రిస్ కౌన్సిలర్ మహమ్మద్ అలీ, మజీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బిల్డర్స్‌కు ఆహ్వానం : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న పాత ములుగు పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో 8 షెటర్స్ తో కూడిన కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించుటకు ఆసక్తిగల కాంట్రాక్టర్స్ రావాల్సిందిగా జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మంగళవారం తెలిపారు. కాంప్లెక్స్ నిర్మించుటకు ఆసక్తిగల ములుగు కాంట్రాక్టర్స్ వెంటనే సిఐ మేకల రంజిత్ కుమార్‌ని సంప్రదించాలని కోరారు. సందేహాల నివృత్తికై ఫోన్ నంబర్స్ ములుగు సిఐ 8712670111, పిఆర్ఓ 8712670130లో సంప్రదించాలని కోరారు.

ఆశ వర్కర్ కుటుంబానికి జిల్లా వైద్యారోగ్య శాఖ చేయూత

నవతెలంగాణ - ములుగు



జిల్లాలోని ఏటూరునాగారం మండలం ప్రాదమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూర్‌కు చెందిన ఆశ వర్కర్ స్వప్న ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య పిలుపు మేరకు బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు జిల్లాలో పనిచేస్తున్న ఆరోగ్య శాఖ ఉద్యోగులు అందించిన మొత్తం విరాళాలు రూ. 1,11,416 మంగళవారం ఆశావర్కర్ కుటుంబానికి డాక్టర్ అప్పయ్య అందజేశారు. ఈసందర్భంగా అప్పయ్య మాటా ్లడుతూ ఆపద సమయంలో అందరు ఉద్యోగులు కలసి కట్టుగా ఆదుకోవాలన్నారు. విరాళాలు అందించిన ఉద్యోగులు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కాంట్రాక్ట్, తాత్కాలిక పద్ధతిలోపనిచేస్తున్న సిబ్బందికి వైద్య ఆరోగ్యశా ఖలో పనిచేస్తున్న ఆశ మొదలుకొని మెడికల్ ఆఫీసర్ వరకు చేయూతనివ్వడంలో ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

గుప్త నిధుల కేటుగాళ్లపై చర్యలు తీసుకునేనా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

గుప్త నిధుల కేటుగాళ్లపై చర్యలుండేనాని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల లో గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు, తవ్వకాలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. తవ్వకాలు చేపట్టిన ప్రదేశాల్లో క్షుద్ర పూజలు నిర్వహించడానికి చేపట్టిన కార్యక్రమాలతో ఆందోళనకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు నోరు విప్పగ పోగా ప్రజలకు అవగాహనా కల్పించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తవ్వకాల్లో భాగంగా కొందరు గుప్త నిధుల నిర్వాహకులకు నిధి నిక్షేపాలు దొరికినట్టు గ్రామంలోని ప్రదాన కూడలి లో ప్రజలు చర్చించుకుంటున్న పరిస్థితి. తమ భూముల్లో గుప్త నిధుల వేటగాల్లు భారిగా తవ్వకాలు చేస్తున్నారని కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పరిశీలించక పోవడం గమనార్హం.



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ విద్యా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రభుత్వ పాఠశాలలను బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కార్పొరేట్ విద్య సంస్థలకు దీటుగా మనఊరి మనబడి పథకంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి చేపట్టిందన్నారు. అదనపు గదుల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం 12 రకాలుగా అభివృద్ధి చేసే విధంగా చేపట్టిందన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరూ ప్రభాత ర్యాలీతో ప్రారంభించి గ్రామంలో వాడవాడల తెలంగాణ గొప్పతనాన్ని నినాదించే స్లోగాలతో ఊరేగింపు చేశారు. గ్రామ కూడలిలో కార్యక్రమాలను తెలంగాణ గొప్పతనాన్ని తెలిసే విధంగా నృత్య ప్రదర్శన చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలోనే సన్న బియ్యం రెండు జతల దుస్తులు అందిస్తుందని విద్యార్థులు అందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రెహమాన్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ కొమ్ము మల్లయ్య, ఎంపీడీవో శ్యాంసుందర్, ఎమ్మార్వో రామకృష్ణ హాజరై ప్రభుత్వ పాఠశాల యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లలిత, జయ్యారం ప్రధానోపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, ఉపాధ్యాయులు, విజయరాజ్, నాగేశ్వరరావు, సత్యం, సతీష్, ఉపేందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగుల ఎంపిక



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రోజు మహబూబాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విధులు నిర్వర్తించే వివిధ హోదాలల్లో ఉన్న ఉద్యోగులను మహబూబాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందజేశారు.ఈ ఉత్సవాల్లో భాగంగా కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన జూనియర్ అసిస్టెంట్ బి.నరేశ్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ తాజుద్దీన్‌లకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ చేతుల మీదుగా ఉత్తమ జూనియర్ అసిస్టెంట్‌గా బి.నరేష్ కుమార్, ఉత్తమ రికార్డ్ అసిస్టెంట్‌గా తాజుద్దీన్‌లు మెమోంటో,సర్టిఫికెట్‌లు అందుకొని,శాలువా తో సత్కరింపబడ్డారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొక్కుల సదానందం, నాయిని వీరేందర్, కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అజీజ్ బేగ్ ,లైబ్రేరియన్ సంఘ నాయకులు అశోక్, సూపరింటెండెంట్ క్రిష్ణ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మెటీరీయల్ పంపిణీ

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఏటిడివో భాస్కర్ రావు అన్నారు.రాష్ట్ర దశాబ్ద ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్ధానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులనులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన నోట్ పుస్తకాలు,ప్లేట్లు, దుప్పట్లు,యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా విద్యనభ్యసించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినులు పది ఫలితాలలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు వీరులాల్, బుచ్చా, ఎజిహెచ్‌యం డి.కోటేశ్వరి, వార్డెన్ రాము,ఉపాధ్యాయులు ఎల్లయ్య శ్రీనివాసరావు, పద్మ, సుశీల, యం.రుక్కి,లక్ష్మీ దేవి, తులసి దాస్, సైదులు, సుజాత, చంద్రసింగ్, వెంకట రాం ఉన్నారు.

ఇతర పాఠశాలలలో వేడుకలు

విద్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, మండలంలోని పినిరెడ్డిగూడెం, బాలాజీ తండా,గోపాలపురం తదితర గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.పుష్పాకుమారి, మోతీలాల్,జి.భద్రునాయక్, యం.రామచంద్రులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అయా పంచాయతీ కార్యదర్శులు,ఉ పాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గార్ల

ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే సిఎం కేసీఆర్ లక్ష్యం అని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియా అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా విద్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని మసీదు సెంటర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మన ఊరు-మన బడి పథకంలో భాగంగా పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తుల పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆంగ్లమీడియంలో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్ది, తెలంగాణ రాష్ట్రాన్ని అక్షరాస్యత రాష్ట్రంగా తీర్చి దిద్దాడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్పొరేట్ స్ధాయిలో విద్యను అందించే లక్ష్యానికి అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను చేర్పించడానికి ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు కృషి చేయాలని ఎమ్మెల్యే హరిప్రియా కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, మండల ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, సోసైటి వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్, బయ్యారం పిఎసిఎస్ వైఎస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, సర్పంచ్ డి.సక్రు,మండల అధికారులు ఎంఈఓ పూల్‌చంద్, ఎంపీడీవో రవీందర్, డిప్యూటీ తాసిల్దార్ వీరన్న, ఎంపిఓ రజిని, ఐటీడీఏ ఏఈ శ్రీనివాస్, గార్ల-బయ్యారం సిఐ బాలాజీ, ఎస్సై బానోత్ వెంకన్న, ప్రధానోపాధ్యాయులు, భోజ్యానాయక్, మాళోత్‌శివ, శీలంశెట్టి వెంకటేశ్వర్లు, వి.పుష్ప కుమారి, డి.కోటేశ్వరి, రేణుక, లోకేష్, యం.రామచంద్రు, బిఆర్ఎస్ నాయకులు మురళి, గణేష్, రావూజీ, షఫీ, లింగయ్య వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన సౌలభ్యం కోసమే గ్రామపంచాయతీలకు భవనాలు

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామాల్లో పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు తెలంగాణ ప్రభుత్వంలో నిర్మించి ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు మంగళవారం మండలంలోని కర్కాల గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభించారు అలాగే 8.7 కోట్ల రూపాయలతో పాలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనలను శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు తీసుకువచ్చి గ్రామాలను అభివద్ధి చేయడం జరుగుతుందని రైతుల సౌలభ్యం కోసం పాలేరు వాగు పై రైతుల కోరిక మేరకు బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళ పెల్లి శ్రీనివాస్, సర్పంచ్ సెగ్యం సురేఖ సురేందర్, పంచాయతీరాజ్ ఈఈ సురేష్, డీఈ ప్రసన్న కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు సీతారాములు, ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, ఎంపిడిఓ కుమార్ ఉప సర్పంచ్ పసులాది వెంకన్న, రాజలింగా రెడ్డి, సైదులు, ఐలయ్య , వెంకటేశ్వర్లు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లోనే పుస్తకాలు అందుబాటులో

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కష్ణారెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

గ్రంథాలయాల్లోనే యువతి యువకులకు పుస్తకాలు అందుబాటులో ఉంటాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన విద్య దినోత్సవంలో మండలంలోని గూడూరులో గ్రంథాలయాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద కొమురయ్య,మాజి సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, శ్రీ పోతన చైతన్య వేదిక అధ్యక్షులు అనుముల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి పరంకుశం, కార్యదర్శి యల్లంబట్ల నాగయ్య, రత్నాకర్, సదాశివుడు కృష్ణ, కమ్మగాని శ్రవణ్ కుమార్, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ నియోజక వర్గ ఇంచార్జీగా పుట్ట రజనీ కాంత్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీగా పుట్ట రజినీకాంత్ నియమిస్తున్నట్లు ఆపార్టీ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో పుట్ట రజనీకాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నియామకంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బండి పుల్లయ్య, గట్టు ప్రసాద్ బాబు, ముంజ వెంకటరమణ పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నరసింహులపేట

డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న అన్నిమండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల, గిరిజన సంక్షేమ హాస్టల్ల సమస్యలు పరిష్కారించకుంటే మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పర్యటనలను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ఎఫ్ఐ మండల అధక్షుడు వీరేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గందసిరి జ్యోతి బసు, మండల కార్యదర్శి మురళి, మండల నాయకులు వాసు, జశ్వంత్, మహేష్, నరేష్, అనిల తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే చదివి దేశానికి మేథావులయ్యారు : ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రభుత్వ బడుల్లోనే చదివి దేశానికి మేధావులయ్యారని, సకల వసతులతో కూడిన సర్కారు బడికి పంపించి తమపిల్లల ఉన్నతికి బాటలు వేయాలని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా విద్యాదినోత్సవం మంగళవారం మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాజయ్య పాల్గొని మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.8.25 లక్షలతో ఏర్పాటు డిజిటల్ తరగతులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన సీడీపీ నిధులు రూ. 5కోట్లలో సగం పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 1001 రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించి ఒక్కో విద్యార్థికి 1.20 లక్షల ఖర్చు చేస్తూ విద్యార్థులకు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉచిత ఆంగ్లవిద్య అందిస్తున్నారని తెలిపారు. సర్కార్ బడులు సమూలంగా మార్పు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం మనఊరు-మనబడి తెచ్చారన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్య

జెడ్పీటీసీ జ్యోతిర్మయి

నవతెలంగాణ-పెద్దవంగర

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నేడు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల ల్లో నాణ్యమైన విద్య అందుతుందని జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 'తెలంగాణ పాఠశాల విద్యా దినోత్సవాన్ని' ఘనంగా జరుపుకున్నారు. ఎంపీటీసీ ఏదునూరి శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ సుంకరి అంజయ్యతో కలిసి విద్యార్థులకు రాగిజావా పంపిణీ చేసి, డిజిటల్ తరగతులను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని సదుపాయాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ, పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజనంతో పాటుగా, రాగి జావాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పాఠ్యాంశాలను డిజిటల్ మాధ్యమాల ద్వారా నిర్వహించడం వల్ల విద్యార్థులకు సులభరీతిలో పాఠ్యాంశాలు అర్థం కావడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, మన ఊరు-మన పాఠశాలలను మనమే బలోపేతం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజలింగం, సదయ్య, టకీం పాషా, వెంకన్న, యాకయ్య, విజయ్ కుమార్, అంజయ్య, శ్రీనివాస్ హైమ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



సుందరీకరణకు ఎదురుచూస్తున్న రాజీవ్ చౌరస్తా



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

మండల కేంద్రమైన పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీలో గత మూడు సంవత్సరాల క్రితమే రోడ్ల వెడల్పు సుందరీకరణ కొరకు ప్రత్యేక ప్రణాళిక నిధుల నుండి 21.24 నిధులు మంజూరు కాగా రోడ్డు వెడల్పుతో పాటు బీటీ పనులు పూర్తి చేశారు. రాజీవ్ చౌరస్తాలో ఇరువైపులా 65 ఫీట్ల వెడల్పుతో చౌరస్తా విస్తరించి ఆధునిక అంగులతో తీర్చిదిద్దాలని ప్రణాళిక వేశారు. కానీ 50 ఫీట్ల వరకే పరిమితం చేశారు. ఇట్టి విషయమై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్నికల ప్రచారంలోను, 2022 మే ఒకటో తేదీన అఖిలపక్ష సమావేశంలోనూ మాట ఇచ్చారని ప్రజలు అంటున్నారు. రోడ్ల వెడల్పు విషయంలో కొత్తగా ఏమీ మార్పు రాలేదని గతంలో సర్పంచిగా 20 సంవత్సరాలు సిపిఎం పార్టీ నుండి పరిపాలించిన చిట్యాల రామచంద్రం కాలంలోనే 100 ఫీట్ల రోడ్డు విస్తరించారని, కొత్తగా ఏ మార్పు రాలేదని ప్రజలు అనుకుంటున్నారు. చౌరస్తాకు నాలుగు వైపులా ఫుట్ పాత్ ఆక్రమించి దుకాణాలు షాపులు విస్తరించడంతో రోడ్ల వెడల్పు చేసి ఆధునీకరికరించిన ప్రయోజనం లేకుండా పోతుందని జనం వాపోతున్నారు. కొందరు షాపు యజమానులు తమషాపుల ముందు పెట్టిన చిరు వ్యాపారుల నుండి రోజువారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపణలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఫుట్పాత్ ఆక్రమించిన దుకాణ సముదాయాలను తొలగించి, ముఖ్యంగా హనుమకొండ, జనగామ పోయే రూట్‌లలో బస్ షెల్టర్లు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. నిత్యం పదుల సంఖ్యలో బస్సులు నడిచే అనుమకొండ రూట్‌లలో ప్రయాణికులు వర్షం పడినప్పుడు గానీ ఎండలకు గాని చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అంటున్నారు. దిన దినము అభివృద్ధి చెందుతున్న పాలకుర్తి, సంత కొరకు, ప్రసిద్ధి పొందిన దేవస్థానం ఉండడంతో జనం రోజుకు వందల సంఖ్యలో పాలకుర్తికి వచ్చి పోతుంటారు. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి అయిన బస్సు షెల్టర్లతో పాటు రాజీవ్ చౌరస్తా సుందరీకరణ పూర్తి చేయాలని వివిధ గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రత్యేక ప్రణాళిక నిధులు రోడ్ల వెడల్పు సుందరీకరణకు అయిపోయినాయి : వి.జీవన్ కుమార్ ఆర్ అండ్ బి డిఈ

ప్రత్యేక ప్రణాళిక క్రింద మంజూరు అయిన నిధులు21.24 కోట్ల రూపాయలు రోడ్లు వెడల్పు, కల్వర్టుల నిర్మాణంకు అయిపోయినాయి. రాజీవ్ చౌరస్తా సుందరీకరణకు ప్రత్యేకంగా నిధులు మంజూరైతే పనులు పూర్తి చేస్తాం.

కొంతమంది షాపులు, ఇండ్లు మాత్రమే తొలగించారు : కారు పోతుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పాలకుర్తి



చౌరస్తాలో కొంతమంది ఇల్లు మాత్రమే తొలగించారు. వారికి అనుకూలమైన వారి ఇండ్ల జోలికి పోలేదు. వాస్తవంగా అనుకున్న మేరకు చౌరస్తాలో రోడ్డు వెడల్పు చేయలేదు. చౌరస్తాలో బస్ షెల్టర్లు నిర్మాణం చేయాలి. చివరికి చౌరస్తాలో ఉన్న రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామనడం పాలకుల నీతిమాలిన తనానికి నిదర్శనం.

మంత్రి ఇచ్చిన హామీ నిలబెట్టాలి : మామిండ్ల రమేష్ రాజా,సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి




మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గత సంవత్సరం మే ఒకటో తేదీన అఖిలపక్ష సమావేశంలో చౌరస్తాను అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతానని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రత్యేక హంగులతో తయారు చేస్తానని మాట ఇచ్చారు. చౌరస్తా వెడల్పు విషయంలో కూడా గ్రామపంచాయతీ తీర్మానాన్ని తుంగలో తొక్కి మునుపున్న రోడ్డు వెడల్పుతోనే సరిపుచ్చారు. గతంలో30 ఏళ్ల క్రితం కమ్యూనిస్టు పార్టీ సర్పంచిగా ఉన్న కాలములో తీసిన రోడే యధావిధిగా కొనసాగిస్తున్నారు. కొద్దిమంది వ్యక్తుల ప్రయోజనం కొరకే రోడ్డు వెడల్పును తగ్గించారు. ఇప్పటికైనా మంత్రి దయాకర్ రావు ఇచ్చిన మాట ప్రకారం చౌరస్తా ఆధునిక హంగులతో సుందరంగా తీర్చిదిద్దాలి.

నిధుల కొరకు మంజూరుకి పంపించాం : వీరమనేని యాకాంతరావు, సర్పంచ్, పాలకుర్తి



పాలకుర్తి రోడ్ల నిర్మాణం కొరకు మంజూరైన ప్రత్యేక నిధులు, రోడ్ల విస్తరణ, సుందరీకరణకు అయిపోయినాయి. చౌరస్తా ఆధునీకరణ కొరకు నిధుల మంజూరుకి పంపించాము. చౌరస్తాలోని షాపుల ముందు ఫుట్ పాత్ ఆక్రమించినషాపు యజమానులకు నోటీసులు ఇచ్చాము. ఫుట్పాత్ పై పెట్టిన చిరు వ్యాపారుల బల్లను కూడా తీసుకపోయి గ్రామపంచాయతీలో పెట్టినాము.అయినను ఏదో విధంగా కొద్దిమంది అదేవిధంగా కొనసాగిస్తున్నారు. వారిపై తగిన చర్య తీసుకుంటాం.

వెంటనే పనులు చేపట్టాలి : సోమసత్యం, సీపీఎం నాయకులు పాలకుర్తి



పాలకుర్తిలో సక్కగా రోడ్లు నిర్మాణం చేయడం చాలా సంతోషకరం. రాజీవ్ చౌరస్తాలో నాలుగు వైపులా బస్సు సెంటర్లు నిర్మాణం చేయాలి. చౌరస్తాలో ఆధునిక నూతన హంగులతో సుందరంగా తీర్చిదిద్దాలి.

పథకాల అమలు దేశానికే దిక్సూచి : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు దేశ నికే దిక్సుచూచి అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు.మంగళవారం మండలంలోని జీడికల్, రామచంద్రగూడెం, గుమ్మడవెల్లి, బండ్లగూడెం, లింగాలఘనపురం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని 21 రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జీడికల్ గ్రామాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి గ్రామంలోని వాడలలో పాదయాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీడికల్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆరోగ్యలక్ష్మి, కెసిఆర్ కిట్టు, రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు, కాళేశ్వరం ప్రాజెక్టు,ఇతర సాగునీటి ప్రాజెక్టులు, ఆరోగ్య మహిళ, కెసిఆర్ కంటి వెలుగు, పల్లెప్రగతి లాంటి కార్యక్రమాలు తదితర రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ప్రజలకు నివేదించడం జరిగినది.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామప్రగతి నివేదికను సమావేశంలో సమర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, సర్పంచ్‌లు వాణి, రాజు, శ్రీపాల్ రెడ్డి, విజయకుమార్ స్వామి, గణపతి, ఎంపిటిసిలు కిరణ్ కుమార్, ఎంపిడివో మల్లికార్జున్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, యూత్ మండల అధ్యక్షుడు శ్రీవారి, విష్ణు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఎప్పుడు నింపుతారు ప్రశ్నించిన గ్రామస్తులు...

మండల కేంద్రంలో చెరువు ఎప్పుడు నింపుతారో చెప్పాలని ఎమ్మెల్యే రాజయ్యను ప్రశ్నించిన సంఘటన మంగళవారం రాత్రి మండల కేంద్రంలో జరిగింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 21రోజులు ప్రగతి నివేదన యాత్ర పల్లె నిద్ర కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో చెరువు రైతులు స్వచ్ఛంద డబ్బులు పోగుచేసుకొని చెరువు నింపుకున్నామని మరి అన్ని భాగానే చెప్పారు.సార్ ఊరుపెద్ద చెరువు ఎప్పుడు నింపుతారో చెప్పాలని నిలదీశారు. పోలీసులు ప్రశ్నిస్తున్న గ్రామస్తులను అడ్డుకున్నారు.ఐదు లక్షల సిడిఎఫ్ నిధులతో రజక సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయమనోహర్ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపిటిసి భిక్షపతి, ఎంపిడివో మల్లికార్జున్, ఉపసర్పంచ్ కవితవెంకటేష్,రజక సంఘం మండల అధ్యక్షుడు రాజు వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడుశ్రీనివాస్, నాగేందర్, భాగ్యలక్ష్మి, శ్రీవారి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.





సర్పంచుకు బేషరతుగా మంత్రి, ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

దళిత ఎమ్మెల్యే అయి ఉండి దళిత ప్రజా ప్రతినిధిని ప్రతిసారి అవమానవరుస్తూ కించపరచడం సరికాదని అధికారిక సమావేశంలో అధికారిక పార్టీకి చెందిన సర్పంచ్ కాదని ప్రోటోకాల్ పాటించకుండామండలంలోని రంగరాయి గూడెం సర్పంచ్ దళిత మహిళ అనూషను అవమానపర్చడం సరికాదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం తీవ్రంగా ఖండిస్తు, బేషరతుగా మంత్రి దయాకర్ రావు, ఎమ్మెల్యే రాజయ్య క్షమాపణ చ లని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని వ్యవహరించడం సరైంది కాదన్నారు. మంత్రి ఎదుట ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా అధికార యంత్రాంగం ఇంతటి నిర్లక్ష్యానికి పాల్పడటంపై ధ్వజమెత్తారు. దళిత నియోజక వర్గంలో దళిత ఎమ్మెల్యే ఇంతగా మహిళా దళిత సర్పంచును అవమాన పరిచిన తీరుపై ప్రజలు గమనిస్తున్నారని,ఎమ్మెల్యేకు రాజయ్యకు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

రెండు ఇండ్లలో దొంగతనాలు

పది తులాల బంగారం, లక్ష నగదు చోరీ

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు బీరప్పనగర్‌లో మంగళవారం రెండు ఇండ్లలో దొంగలు పడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటికి తాళం వేసి పనుల నిమిత్తం బయటికి వెళ్ళగా దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లో చోరీకి పాల్పడ్డారని తెలిపారు. ఈ చోరీలో పది తులాల బంగారం, లక్ష రూపాయల నగదు వరకు చోరీ చేశారని తెలుస్తుంది. ఈ విషయమై స్థానిక ఎస్సైని వివరణ కోరగా ఇంకా మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని క్లూస్ టీం వివరాలు సేకరిస్తుందని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.



భూకబ్జా పై ఏసీపీ విచారణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

వరంగల్ సిపి రంగనాథ్ ఆదేశాల మేరకు జిల్లా జడ్పీ వైస్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి భర్త గిరబోయిన అంజయ్య ఎక్కడ ఎక్కడ భూకబ్జా చేశారని ఏసిపి కొత్త దేవేందర్ రెడ్డి నర్మెట్ట సిఐ నాగబాబుతో కలిసి మంగళవారం సాయంత్రం విచారణ చేశారు. మండలంలోని వివిధ ప్రదేశాలలో గల భూముల వివరాలను సేకరించి నివేదిక పంపిస్తామని తెలిపారు. వీరి వెంట సిబ్బంది ఉన్నారు.





మండల టాపర్‌ను సత్కరించిన పాఠశాల ప్రిన్సిపాల్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని బిషప్ తుమ్మ బాల పాఠశాల విద్యార్థిని పదవ తరగతిలో తేజస్విని 9.8 మండల్ టాపర్‌గా నిలవడంతో విద్యా దివస్ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులను పిలిచి విద్యార్థినితో పాటు తల్లిదండ్రులను కూడా ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జోసెఫ్ మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్సార్‌యూ ఫ్యాకల్టీకి అమెరికా ఐఎస్ఎంఎస్-23 నుంచి ఆహ్వానం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంకు చెందిన ఫ్యాకల్టీ డాక్టర్ కె.శ్రీశైలంకు ఐఎస్ఎంఎస్-2023 అమెరికా నుంచి ఆహ్వానం లభించినట్లు ఎస్సార్ విశ్వవిద్యాలయం చాన్సలర్ ఎన గందుల వరదారెడ్డి తెలిపారు. ప్రముఖ విద్యాసంస్థ ఎస్ఆర్ యూనివర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్ శ్రీశైలంకు ఇంటర్నేషనల్ సింపోసియం ఆన్ మాలిక్యులర్ స్పెక్ట్రోస్కోపీ (ఐఎస్ఎంఎస్)-2023, యుఎస్ఏ నుండి తన పరిశోధన ఫలితాలను ప్రదర్శించడానికి ఆహ్వానంఅందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీశైలం మాట్లాడుతూ 'మాల్యులర్ స్ట్రక్చర్, వైబ్రేషనల్ క్యారెక్టరైజ్, యాంటీ క్యాన్సర్ యాక్టివిటీ ఆఫ్ ఎటిరోసైక్లిక్ థియోసెమీ కార్బన్ జోన్స్' పై తన పరిశోధన ఫలితాలను ఐఎస్ఎంఎస్ వేదిక పై ప్రదర్శించబోతున్నట్లు తెలియజేశారు. ఇందుకుగాను శ్రీశైలం శనివారం నాడు అమెరికాకు బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ ఏ.వరదారెడ్డి,ప్రొఫెసర్ ఛాన్సలర్ ఏ.మధుకర్‌రెడ్డి, విసి ప్రొఫెసర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్అర్చనరెడ్డి, ఫ్యాకల్టీ అసోసియేషన్ డీన్ డాక్టర్ వి.మహేష్, తోటి అధ్యాపకులు, అలాగే కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు వెంకట్రామిరెడ్డి, రమణారావులు డాక్టర్ శ్రీశైలంకు శుభాకాంక్షలు తెలిపారు.

రాయపర్తికి రాష్ట్ర స్థాయి గుర్తింపుతో హర్షం



నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య చేపట్టిన అభివృద్ధి గ్రామానికి స్వాగత తోరణాలై నిలిచినవి.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మెగా పార్క్, పల్లె ప్రకృతి వనం, అవెన్యూ ప్లాంటేషన్‌లో 40 వేల పైచిలుకు మొక్కలు నాటి వాటిని పూర్తిస్థాయిలో పరిరక్షిస్తున్నందున తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హరిత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రాయపర్తి గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేసింది. గత సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో సర్పంచ్ గారె నర్సయ్యను, గ్రామ కార్యదర్శి గుగులోత్ అశోక్ నాయక్ ను అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ ఒంటెరు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థల చైర్మన్ సాయి చందు, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ సందీప్ కుమార్ సుల్తానియా, హనుమంతరావు శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రాలు, అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారం మరువలేనిది అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇస్తున్న తోడ్పాటు ఎనలేనిది అని తెలిపారు. గ్రామానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం సంతోషకరంగా ఉంది అన్నారు. గ్రామ సేవ చేయడం పునర్జన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. గ్రామంలో ఇకపై కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతానని వివరించారు.

ఆకట్టుకున్న టీఎస్ఆర్ఎస్ బాలికల ఫ్లాష్‌మాబ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణకు చేరుకొని విద్యా దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం హసన్‌పర్తి విద్యార్థినీలు ప్రదర్శించిన ఫ్లాష్‌మాబ్ ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థు



విద్యారంగానికి సీఎం కేసీఆర్ అధికప్రాధాన్యత : అరూరి

నవతెలంగాణ-వర్ధన్నపేట

మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక హంగులతో సమూల మార్పులకు ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట ప్రాథమిక పాఠశాలలో మనఊరు మన బడి కార్యక్రమం ద్వారా రూ.28లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ రాగి జావా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న దాదాపు 25లక్షల మంది విద్యార్థులకు రూ.140 కోట్లతో రెండు జతల యూనిఫామ్స్, రూ.190 కోట్లతో ఉచితంగా టెక్స్ట్ బుక్స్, సంవత్సరం పొడవునా రూ. 35 కోట్ల ఖర్చుతో రాగి జావా ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని తెలిపారు. 12.50 లక్షల మంది విద్యార్థులకు రూ.56 కోట్ల విలువ గల నోట్‌బుక్స్, 34.25 కోట్ల విలువచేసే ట్యాబ్స్ 19,800 మంది టీచర్స్‌కు అందించనున్నట్లు వెల్లడించారు. మనఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతగా 9123 పాఠశాలలో రూ. 3497.62 కోట్లతో పనులు చేపట్టి ఇవాళ దాదాపు 1000 పాఠశాలలు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. పెద్దఎత్తున విద్యా రంగానికి నిధులు కేటాయిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ కి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసి మార్గం బిక్షపతి, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి, ఏఎంసీచైర్మన్ స్వామి రాయుడు, సర్పంచ్ అర్జలమంగ, మండల ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



చదువు పట్ల శ్రద్ధ పెంపొందించుకోవాలి

హసన్‌పర్తి : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ ను పెంపొందించుకొని కార్పొరేటర్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధించాలని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని మండు ప్రభుత్వ పాఠశాలలో విద్యాదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ రీడింగ్ కార్నర్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. పుస్తక పఠనం వలన గుణాత్మక, సృజనాత్మకతతో కూడిన సమాచారాన్ని తెలుసుకొని విజ్ఞానవంతులుగా,నైతిక బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగ వచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామక్రిష్ణ, ఎస్ఎంసీ చైర్మన్ వల్లాల యాదగిరి, ప్రధానోపాధ్యాయులు కుమార్, రౌతు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని మడిపల్లిలో త్రైత సిద్ధాంత ఇందూ ధర్మ ప్రచారంలో భాగంగా త్రైత సిద్ధాంత ఆదికర్త, ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల ఆదేశాల మేరకు మంగళవారం రోజున హిందూ జ్ఞాన ధర్మ ప్రచార కార్యక్రమము నిర్వహించారు. సాంద్ర సింధు వేదం సారాంశ దాత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను పంపిణీ చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని, అదే త్రైత సిద్ధాంతం ముఖ్య ఉద్దేశమని ప్రచారంలో ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సదా నిరంజన్ సిద్ధాంతి, రాణి, వెంకట్, కల్పన, సుమన్, కళ్యాణి, శివ నారాయణ సింగ్, సాకేత్ సింగ్, కీర్తన్ సింగ్, రాకేష్, ప్రవంతి, క్షేత్రజ్ఞ, దిపూ, ఋషి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-ఐనవోలు

కొండపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో లో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్‌సన్, గ్రామ వార్డు సభ్యులు రజిత,కష్ణబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యా ఉత్సవాలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగామంగళవారం విద్యా దినోత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగాప్రభుత్వపాఠశాలలో ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పండగ వాతావరణం ప్రతిబింబించేలా ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాలలను ముస్తాబు చేసుకుని మామిడి తోరణాలతో ముగ్గుల హరివిల్లులతో అందంగా ముస్తాబు చేశారు. ఉదయం ఏడు గంటలకు విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకొని గ్రామాలలో ర్యాలీలు నిర్వహిస్తూ ప్రభుత్వపాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని నినాదాలు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థాటాలకుపోయి ఆర్థికంగా నష్టపోవద్దని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులు విద్యార్థులు స్లొగన్స్ వినిపించారు. అనంతరం 9 గంటల 30 నిమిషాలకు పాఠశాలలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో 10 సంవత్సరాల పాఠశాల అభివృద్ధి ఎజెండా విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు.ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం అడప సురేందర్ మాట్లాడుతూ అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యాబోధన పద్ధతులతో విద్యాబోధన జరుగుతుందన్నారు. అందుకు నిదర్శనంగా వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాల నుండి 9.2,9.0, 8.9 వివిధ జీపిఏ సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బాల్యా రమేష్, పీఎస్ ప్రధానోపాధ్యాయులు సాదు రమేష్, ఉపాధ్యాయులు మూర్తి, తాటిపాముల రమేష్, దేవయ్య, మదన్మోహన్, రాజు రాజేశ్వర్, శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నరసయ్య, భ్యూలాహెూ, తిరుమల, రాజకుమారి అనిత తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో ఎవర్ని ఎవరు తరిమికొడతారో చూసుకుందాం : కొండా




నవతెలంగాణ-మట్టెవాడ

తరిమికొట్టే పద్ధతి కొండ మురళికి నేర్పే ధైర్యం పరకాల ఎమ్మెల్యేకు లేదని పలకాలలో ఎక్కడికి రమ్మంటే అక్కడికి వచ్చి మాట్లాడే దమ్ము ధైర్యం తనకు ఉన్నదని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకుడు కొండ మురళి అన్నారు. పరకాల ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో కొండ మురళి కుటుంబం పైచేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా మంగళవారం వరంగల్ జిల్లా రత్న హెూటల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ముందుగా తూర్పు ఎమ్మెల్యే జర్నలిస్టులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించారు. నిజాన్ని నీకు తెల్పడానికి వెళ్లిన వీడియో జర్నలిస్టుపై దాడి చేయడం సిగ్గుచేటని ప్రశ్నించడానికి వెళ్లిన జర్నలిస్టును ఈ సందర్భంగా మెచ్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మభిమానం కలిగిన వ్యక్తి కొండమురళి అనే సంగతి ప్రతి ఒక్కరికి తెలుసని పదవుల కోసం కాళ్లు మొక్కేది చల్ల ధర్మారెడ్డి లాంటి వారని అన్నారు. ధర్మారెడ్డికి చెప్పేది ఒక్కటేకేసీఆర్ వచ్చిన ఇంకా ఎవరు వచ్చినా కొండ మురళి తిరగబడే పద్ధతిని మార్చుకోడనీ అన్నారు. కొండ మురళి సురేఖ సుస్మిత పటేల్‌ను విమర్శించిన ధర్మారెడ్డికి ఆరోగ్యం పరిస్థితి బాగోలేదని కొండ కుటుంబం గురించి మాట్లాడే ధైర్యం ఎక్కడి నుండి వచ్చిందని అన్నారు. 14కోట్ల కాంట్రాక్టు కోసం ప్రగతి సింగారంలో తనకాళ్లు మొక్కిబిడ్డి పనులు తీసుకున్న సంగతి మరిచిపోయినట్టు ఉన్నాడని ఎద్దేవా చేశారు.

పరకాలలో మీడియా సమావేశం పెట్టి పరకాల మీద తనకు ఆశకలిగేలా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేశాడని పరకాలలో ప్రజలతో తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అధిష్ఠానం ఆదేశిస్తే పరకాల నుండి పోటీ చేసి చల్ల ధర్మారెడ్డిని ఓడించడానికి సిద్ధంగా ఉన్నానని అన్నాడు. పరకాలలో ఎవరిని ఎవరు ఉరికిస్తారో పరకాల లోనే చూసుకుందామని మూఢనమ్మకాలను అన్ని మంత్రి పదవి కోసం 50 లక్షలు పోగొట్టుకున్న మూర్కు?దు చల్ల ధర్మ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. ఖబర్దార్ ధర్మారెడ్డి నిన్ను పరకాలలో ఓడించడం ఖాయం గుర్తుంచుకో అని శపథం చేశారు. పరకాల లో ప్రజల కోసం చలివాగు ప్రాజెక్టు తెచ్చింది, శాయంపేటలో మోడల్ కాలేజి తెచ్చింది, తనే అన్న సంగతి మర్చిపోయి మాట్లాడుతున్నాడన్నారు.అగ్రంపాడు జాతరకు మూడున్నర ఎకరాల భూమి ఇచ్చానని పరకాలకు తాను చేసింది ప్రజలకు తెలుసని రాబోయే ఎన్నికలలో ప్రజలు ఎవరిని తరిమి కొడతారో తేల్చుకుందామని అన్నారు. నవీన్ రాజ్ రాజకుమార్ లను లాక్కొని వారికి ఒక్క పదవి ఇవ్వలేక పోయావని గీసుకొండ మహిళ ఎంపీపిపై కేసులు పెట్టించిన నీచచరిత్ర నీదని అలాంటి నువ్వు కొండా మురళి కుటుంబం పై మాట్లాడతావా అని కన్నెర్రచేశారు. కొండ మురళి కి పెట్టడమే కానీ తీసుకోవడం తెలియదని అహంకారం తగ్గించుకోకపోతే తరిమికొట్టడం ఎలానోతనకు తెలుసునని పరకాల లో తూర్పులో రెండు చోట్ల ఉండి తేల్చుకుంటానని సవాల్ విసిరారు. ధర్మారెడ్డి తన అనుచరులతో భూదందాలు, కబ్జాలు, చేస్తున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారని అన్ని లెక్కలు తేలుస్తానని కొండ దంపతులు పార్టీలను మోస్తారు తప్ప పార్టీలు కొండ కుటుంబాన్ని మోయావని తెలుసుకొని మాట్లాడాలని ఆత్మాభిమానాన్ని చంపుకొని కొండ మురళి ఉండదని ముక్కుసూటిగా వెళ్లే వ్యక్తి తను అని పదవుల కోసం చల్లలా కాళ్లావేళ్లాపడనని చల్లా ధర్మారెడ్డికి చురకలు అంటించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు హాజరు కాకపోవడం గ్రూపుల తగాదాలు భాగమా అని అడిగిన విలేకరుల కు సమాధానంగా తన కుటుంబానికి కాంగ్రెస్ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలకు పిలుపు అందని కారణంగానే రావడంలేదని గ్రూపుతగాదాలు అనేవి కాంగ్రెస్లో లేవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి కష్ణ మీసాల ప్రకాష్, వసీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కొరకై ఊరూరా కదలాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

చివరి దశకు చేరుకున్న అంతిమ ఉద్యమంలో ఎస్సీలు రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి తడుగుల విజయ్ పిలుపునిచ్చారు. ఈనెల 23న జరిగే ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయాలని మండల కేంద్రంలోని పాత ముగ్దుంపురం గ్రామంలో మంగళవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ, త్వరలో హైదరాబాదుల కేంద్రంగా మాదిగల ప్రభంజనాన్ని చూపెడతామని అన్నారు. ఉద్యమం ప్రస్తుత కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో గ్రామాలను దండోర ఉద్యమ కేంద్రాలుగా తమ శక్తిని చాటుకోవాలని కోరారు మాదిగలు ఊరూరా కదిలేలా మరోపోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ బీజేపీ తక్షణ మే పార్లమెంట్లో బిల్లుపెట్టాలని డిమాండ్ చేశారు బిజెపి అన్యాయం చేస్తుంటే రాజకీయ పక్షాలు మౌనం వహిస్తున్నాయని మండిపడ్డారు. వర్గీకరణసాధనతో పాటు సొంత రాజకీయాల అస్తిత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగుతున్న పోరాటానికి అండగా నిలబడాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల సదానందం మాదిగ, జన్ను రవిమాదిగ, సుంకరి సాంబయ్య మాదిగ, సదిరం రాజు మాదిగ, గద్దల ప్రశాంత్ మాదిగ, జన్ను రమేష్ మాదిగ, మాదాసి సునీల్ మాదిగ, సుంకర శ్రీను మాదిగ, సుంకర్ రాజు, అలవాల సుధాకర్ మాదిగ పాల్గొన్నారు.